பெருங்கதை யென்னும் நூலிலும் இப் புள்ளுநிமித்தம் பல விடங்களில் கூறப்படுகிறது. உதயணன் வாசவதத்தையைப் பிடியேற்றி வந்த நாளில் அப்பிடியானது ஒருகாட்டை நணுகிய அளவில் நோயுற்று வீழ்ந்து இறந்தது. அப்பொழுது மாலைக்காலமாதலைக் கண்டு, மேலும் நடைகொள்ள விரும்பாதவனாய் இராப்பொழுதை யக்காட்டிடத்தே கழித்து இரவு புலர்ந்ததும் தனது காலைக் கடனை முடித்து விட்டுத் தனது தனிமையை நினைந்து வருந்துபவனாகிச் சேனையுடன் வயந்தகன் வருவதைப் பார்த்துக் கொண்டே நின்றான். அப்பொழுது வயவன் என்னும் புள்ளொன்று இலவ மரத்தினுச்சியில் தங்கிப் பலமுறை யொலித்தது. அதைக்கேட்ட வுதயணன் 'இனி விரைவில் பகைப்படை வரும் என்பதை இது தெரிவிக்கின்றதே' என்று அச்சங்கொண்டவனாகி நின்றான் இதனை.

'குடுமி நெற்றிக் கூருகிரன்ன
வல்வாய் வயவன் வாண்மரத் துச்சிப்
பல்காற் குரைத்தது பகற்படை தருமெனப்
பாட்டிற் கூறக் கேட்டனனாகி"

என்னும் பகுதி புலப்படுத்துகின்றது. பிறகு அக்காட்டில் வாழ்ந்த வேடர்கள் அவர்களது அடிச்சுவடுகளையுற்று நோக்கிக் கொண்டே வருவோர் "நேற்று

இருளில் இவ்வழியே சென்றவர்களுடைய அடிச்சுவடுகள் இவை; இனியவர்களை யாம் காணுதலரிது" என்று கூறிப் பரபரப்பு அடங்கி நின்றனர். அப்பொழுதங்கே யுண்டான புதுப்புள்ளின் குரலொன்றைக் கேட்ட நிமித்திகனுகியமுதிய வேடனெருவன் அவர்களை யிகழ்ந்து கூறி "இப்பொழுது நாம் செல்லுவோமாயின் பெரும்பொருளையுடைய வொரு தலைவனைக் காண்போம். முதலில் அவன் நம்மைத் துன்புறுத்திப் பின்பு நம் கையில் அகப்படுவான்" என்று கூறினுன். இதனை

வாய்ச்சிறு புதுப்புள் வீச்சுறு விழுக்குரல்
கேட்டுப் பொருட்டெரியுமோர்வேட்டுவமுது
மகன்
பெருமதனென்னல் பெறலருங் கலத்தோ
டொரு மகனுள வழி யெதிர்த்துமம்மகன்
நடுங்கு துயருறுத்துங் கடுங்கணுன்மையின்
ஆண்மை யழிய நாண் மீக்கூரி
மெய்ப் பொருணோர்ந்து கைப்படு நமக்கென
காட்டக மருங்கினல்லது மற்றவர்
நாட்டகம் புகுதல் நன்கிருள் கழியினும்
இல்லை யெழுகென"

என்னும் பகுதியறிவிக்கின்றது.

மிதிலையினின்றும் தசரதன் இராமன் முதலியோருடன் வர அயோத்தி நோக்கிச் செல்லும் இடை வழியில் மயில் முதலிய புட்களான் துன்னிமித்தங் கண்டு அஞ்சி நின்றுனை; அப்பொழுது நிமித்திகனெருவன் இப்பொழுதே தடையுளதாம்; அது முடிவில் நல்லதாகி விடும்" என்றுரைத்தபடியே பரசுராமன் அங்கு வந்து தோன்றி இராமனுல் பங்கமுற்றுப் போனுன் என்ற செய்தியைக் கம்பராமாயணம் கூறுகின்றது. இதனைப் பின் வரும் செய்யுட்கள் அறிவிக்கின்றன:

"எகுமளவையின் வந்தன வலமும் மயிலிடமுங்
காக முதலிய முந்திய தடை செப்புவன கண்டான்
நாகம மனனிடையிங்குள திடையூறென நடவான்
மாகம்மணியணிதோரொடுநின்றுனெறி வந்தான்
நின்றேநெறியுணர்வாளெருநிலை வாளனை யழையா
நன்றே பழுதுளதோ நடுவுரை நீ நயமென்னக்
குன்றேபுரிதோளானெதிர் புள்ளின் குறிகொள்வா
னின்றே வருமிடையூறது நன்றாய் விடுமென்றான்.

புள்ளினங்களேயன்றி ஓந்தி, பல்லி முதலியவற்றின் ஒலிகளையும் நிமித்தமாகக் கொள்ளுவதுண்டு. அவற்றையும் புள்ளுநிமித்தமென்றே கூறுவர்.

பாலை நிலத்தில் செல்ல நினைந்தோர் முதியவோந்தியானது நற்பக்கத்தே பொருந்தின் நன்னிமித்தமாகக் கருதிச் செல்லுவர் என்று குறுந்தொகை கூறுகின்றது.

வேதினவெரிநினோதி முதுபோத்து
ஆறு செல்மாக்கள் புட்கொளப் பொருந்துஞ்
சுரன் (குறுந்தொகை 140)

தலைமகன் வினைமுற்றி மீளும் பருவத்தின் வரவறிந்த தலைமகள் தனிமையாற்றுது மாலைப் பொழுதில் இல்லின் கண் ஓரிடத்தே நின்றுளாக, அப்பொழுது பல்லி நற்பக்கத்தே பாடெறி தலை நன்னிமித்தமாகக் கொண்டு, அஃது ஒலிக்குந்தோறும் அதனைப் போற்றுநின்றுளென்று அகநானூறு அறிவிக்கின்றது.

ஒங்கியநல்லில்ஒருசிறைநிலைஇப்
பாங்கர்ப் பல்லி படுதோறும் பரவிக்
கன்று புகுமாலை நின்றோள் (அகம் : 9)

பழங்கொல்லையாகிய மேட்டு நிலத்தில் தழைத்துக் கொழுத்த செந்தினையின் கதிரை பன்றி யுருந்த வரும் போழுது பிளந்த வாயினையுடைய பல்லி நற்பக்கத்தே செய்த ஒலியால் நிமித்தம் உணர்ந்து அஃது வரும் வகையை நோக்கிக் கானவன் பரண்மிசை விளக்கினைக் கொளுவி வைப்பன் என்னும் செய்தியை அகநானூறுரைக்கின்றது.

முதைச் சுவல் கலித்த மூரிச் செந்தினை
ஓங்குவணர்ப் பெருங் குரல் உணீஇய பாங்கர்ப்
பகுவாய்ப் பல்லி பாடோர்த்துக் குறுகும்
புருவைப் பன்றி வருதிறம் நோக்கிக்
கடுங்கைக் கானவன் கழுது மிசைக் கொளீஇய
நெடுஞ்சுடர் விளக்கம் (அகம் : 88)

இதையொப்பதோர் செய்தி நற்றிணையிலும் வந்துள்ளது. பன்றி தினையை யுண்ண வேண்டி இயந்திரமமைத்த புழையிற் புகும்போது பல்லி யடிப்பக் கேட்டு ஏதமுடைத் தென்று மீண்டு தன் அளையினுட் புகும்.

....—சிறுகட் பன்றி
யோங்குமலை வியன்புனம் படீஇயர் வீங்குபொறி
நூழை நுழையும் பொழுதில் தாழாது
பாங்கர்ப் பக்கத்துப் பல்லி பட்டென
மெல்ல மெல்லப் பிறக்கே பெயர்ந்துதன்
கல்லளைப் பள்ளி வதியும். (நற்றிணை : 18)

(அடுத்த இதழில் முடிவுறும்)

Department of Telugu:

మహాభారతము - స్త్రీపాత్రచిత్రణము

by

VIDWAN T. KODANDARAMAIAH, B.O.L. (HONS.),
Lecturer in Telugu.

రామాయణము, భారతము, భాగవతము-ఈ మూఁడును భారతీయులకుఁ బరమపవిత్రము లయిన పారాయణ గ్రంథములు. వీనిలోఁగూడ రామాయణమున కున్న ప్రసిద్ధి తక్కినగ్రంథములకు లేదు. సంస్కృతములో వాల్మీకి రామాయణము ప్రసిద్ధి చెంది యున్నది. హిందీభాషలో తులసీదాసు రామాయణమున కున్నంతప్రసిద్ధి తక్కిన యే గ్రంథములకును లేదు. అరవములోఁ గూడ కంబరామాయణమునకే ప్రసిద్ధి. ఈ విధముగాఁ దక్కినభాషలలో నెల్ల రామాయణమే ప్రసిద్ధి చెంది యుండఁగా నొక్క తెలుఁగుభాషలో మాత్రమే దానిస్థానమును మహాభారత మాక్రమించి యున్నది. రంగనాథరామాయణము, భాస్కరరామాయణము, ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణము మొదలగు రామాయణగ్రంథములు తెలుఁగులో నున్నప్పటికిని కవిత్రయమువారు రచించిన మహాభారతమునకే యాంధ్రసాహిత్యములో నగ్రస్థానము లభించుట కందలి కవిత్వమే ముఖ్యకారణము. దానినే ప్రామాణికగ్రంథముగా గ్రహించి తర్వాతికవు లందఱును దమతమ కవిత్వములను సాగించిరి. దానితోఁ బరిచయము లేక యాంధ్రసాహిత్యములోని విశిష్టతను గ్రహించుట సాధ్యము కానిపని.

పలకలయద్దములోఁ జూచినప్పు డొక్కవస్తువే యనేక విధములుగా మనకన్నులకుఁ గనిపించురీతిగా నొక్క మహాభారతగ్రంథమే వేఱువేఱు దృక్కోణములనుండి చూచువారికి వేఱువేఱువిధములుగా గోచరించి యెల్లవారును నాశ్రయింపఁదగినయత్యుత్తమగ్రంథముగా నలరారుచున్నది. మహాభారతములోని యితరవిషయములతోఁ బాటు అందలి పాత్ర చిత్రణవిధానము అత్యద్భుతము. అందులోను స్త్రీపాత్రలు చిత్రింపఁబడినవిధానమునుగూర్చి మన మిప్పుడు కొంత పరిశీలన చేయుదము.

మహాభారతములోని స్త్రీపాత్రలలో గాంధారి, కుంతి, ద్రౌపది, సుభద్ర, ఉత్తర యనువారు ముఖ్యముగాఁ బేర్కొనఁ దగి యున్నారు. హిడింబి మొదలయిన స్త్రీపాత్రలు మఱికొన్ని భారతములోఁ గొంత ప్రముఖపాత్రము నే వహించియున్నను నందలిప్రధానకథకు సంబంధించినంతవఱకుఁ బరిశీలింపఁగా నా యయిదుపాత్రములే ప్రముఖపాత్రము వహించుచున్నవి. వారిలో గాంధారి కౌరవుల తల్లి. ఈమె గాంధారరాజగు సుబలునికుమార్తె. పరమేశ్వరునిచే నూటొక్కసుతులఁ బొందునట్లుగా వరము గాంచినది. భీష్మునిచేత సంబంధముకొఱకై పంపఁబడిన ముదుసళ్ళతో గాంధారరాజు 'ధృతరాష్ట్రునికి గాంధారి నిచ్చితి' నని పలుకఁగా నప్పటినుండియు నామె యతఁడే తనకుఁ బతి యని భావించి తనపతి కనుగుణముగాఁ గన్నులకు గంత కట్టుకొని యుండినది. తరువాత వ్యాసభగవానుని వరప్రసాదమువలన నామె గర్భము దాల్చినది. అప్పుడే శతశృంగ మనుపర్వతముపైఁ దన భార్యలతోఁ గూడ నివసించుచుండినపాండురాజునకుఁ గుంతీదేవియం దొకకుమారుఁడు కలిగె నని విని - చూలు నిలిచి యొకసంవత్సర మైనను దనకు సంతానము కలుగలే దనుమనోవ్యథతో - కుంతిమీఁది యసూయతోఁ దన యుదరముపై బాదుకొనఁగా నామెకు గర్భపాత మైనది. అప్పుడు వ్యాసుడు వచ్చి యా పిండమును నూటొక్క ముక్కలుగాఁ జేసి వానిని సంరక్షించుచుండ వలసిన దని చెప్పి పోయెను. కొన్నిదినములకు గాంధారి నూటొక్క సంతానమును బొందినది. ఇట్లు స్త్రీలకు సర్వసాధారణమయిన మాత్సర్యము గాంధారిలో నున్నను నామె ధర్మమే యెన్నఁటికైనను జయించు ననునమ్మకము కలది. తనకుమారులు దుర్మార్గులనియు, వారు నిష్కారణముగాఁ బాండవుల నిడుమలపాలు సేయుచున్నా రనియు నామె లోలోపలనే యెంతో కుమిలి పోయెడిది. తనకుమారుల మీఁదిమోహముచేత ధృతరాష్ట్రుఁడు ధర్మము నెడఁ గొంత వెనుకంజ వేసినను నీ యిల్లాలు మాత్రము తొలుతటినుండియుఁ దనకుమారుల దుర్మార్గమును ఖండించుచునే యుండినది. దుర్యోధనుని యాజ్ఞమేరకు దుశ్శాసనుఁడు ద్రౌపదిని భంగపఱచుటకై యామెను సమీపింపఁగాఁ జేయునది లేక ద్రౌపది యక్కడనే యుండినగాంధారిని సమీపించి యామె వెనుకఁ జేరినది. ఆమె తప్పక తనకుమారునిమందలించు ననునమ్మకము ద్రౌపదికుండినది. కాని యా

దుర్మార్గుఁడు తల్లిచాటున నున్న దని కూడఁ దలఁపక యామెను జేరఁ బోయినాఁడు.

శ్రీకృష్ణుని రాయబారము విఫల మయినది. సంధి ప్రయత్నములు కొనసాగలేదు. అందుచేత రెండుపక్షముల వారును కురుక్షేత్రములో యుద్ధము చేయుటకు యుద్ధ సన్నాహములు చేయుచుండిరి. అప్పుడు దుర్యోధనుఁడు తల్లిదీవన పొంది యుద్ధభూమికిఁ బోవుటకై గాంధారి యొద్దకు రాఁగా నామె 'ధర్మం బేతల ననూన మగు నిద్ధ జయ మాతలకు నెట్లయిన సిద్ధ మగు' నని పలికినది. ధర్మమే పక్షమున నుండునో యాపక్షమునకే జయము లభించు నని యామె పలుకుటచే నామెకుఁ గలధర్మపక్షపాత మెట్టిదో వ్యక్త మగుచున్నది.

గాంధారి తనమనస్సు నణఁచిపట్టి యుంచఁగలశక్తి గలది. కురుక్షేత్రమునఁ గౌరవు లెల్లరును హతు లయినారు. తనకుమారుల దుర్మార్గము విని గాంధారి యెంతగానో విలపించినది. అప్పుడు ధర్మరాజు తనతమ్ములతో నామెకడ దీవనఁ బొందుటకై రాఁగా నామె యాతనిని దీవింపక శపింపఁ జూచినది. కాని యింతలో నామె హృదయము నూహించి వ్యాసభగవానుఁ డచ్చటికి వచ్చి శపింపవల దని యామెను వారించినాఁడు. తరువాత భీముఁడు దుర్యోధనుని దుండగములను వరుసగాఁ బేర్కొని 'నీవు సువిచారవు. బాగుగా నాలోచించి చూడుము' అని పలుకఁగాఁ దనకుమారుని దౌష్ట్యము నంగీకరించుచు నామె—

క. ఆచావు సావఁ దగు న
న్నీచునకున్ వానివలన నిక్కం బరయన్
నీ చెప్పినయన్నియుఁ గల
వా చేయ్దియుఁ దగవ నీకు నది యట్లుండెన్—

అని పలికినది. తాను దుఃఖాతిశయములో నున్నను దనవలెనే పుత్రశోకము ననుభవించుచున్న ద్రౌపదిని గాంచి గాంధారి యామెయెడ సానుభూతిఁ బ్రకటించినది.

క. నిను నే నిట్టూరార్చెద
నను నీ వూరార్ప వలదె నా నీ తెఱఁగుల్
విను మొక్కరూప మన కే
మనఁ గలదు విధాత క్రూరుఁడై పఱుపంగన్—

అని గాంధారి పలికినపలుకులలో నామె ద్రౌపది యెడఁ జూపిన సానుభూతి వెల్లడి యగుచున్నది. రణరంగములో గాంధారి తనదుఃఖమును మాత్రమే కాక కౌరవ పాండవ స్త్రీల హృదయగత దుఃఖభారమును గూడఁ దానే వెలిపుచ్చినది. తుద కింత వినాశము కలుగు నని తెలిసియుఁ, దనకుయుద్ధము నిలుప శక్తి యుండియు నిలుపుటకై యత్నింపలే దనుకారణముచే శ్రీకృష్ణుని శపించినది.

పిదప దుఃఖోపశమనము పొంది గాంధారి ధర్మరాజు పట్టాభిషిక్తుఁ డయినపిదప నతని యాదరమును, భక్తి గౌరవములను నందుకొనుచుఁ బుత్రశోకముచేఁ గుములుచున్న తనభర్తకు శుశ్రూష చేయుచుఁ దనకుమారుల కుత్తమలోకములు కలుగవలయు నని దానధర్మములు గావించుచుఁ బ్రశాంతమయజీవితమును గడపినది. ఆ సమయమున నప్పుడప్పుడు ధర్మరాజునకు వినరాకుండునట్లు భీమసేనుఁడు దుర్యోధనాదులను బేర్కొని వారి నెల్లఁ దాను జంపితి నని చెప్పుకొనుచుండఁగా వినియు లోనుండి పొంగి వచ్చుచుండిన దుఃఖము నెట్లో యడఁచుకొని యెంతో సంయమము ప్రదర్శించుచుండినది. పిదప నీమె తనభర్త యగు ధృతరాష్ట్రునితోఁ గొంతకాల మాశ్రమవాసము చేసి యక్కడఁ గుంతీదేవి చేసిన సపర్యలను బొందుచుఁ దుదకు మువ్వురుగా నాత్మాగ్నియం దాహుతియై శరీరములు వీడుదురు. ఇట్లు గాంధారిపాత్రము ధర్మపక్షపాతమును, సానుభూతియుఁ గలహృదయముతో భారతములోని స్త్రీపాత్రలలో గొప్ప వ్యక్తిత్వము గలిగి యున్నది.

మహాభారతములో గాంధారికిఁ దరువాతఁ బేర్కొనఁ దగిన స్త్రీవ్యక్తి కుంతి. భారతకథను జదివినప్పు డామె కష్టముల ననుభవించుటకే జన్మించినదా యని యనిపించును. గాంధారిపాత్రములోకన్న కుంతిపాత్రములో నొక విశేష మున్నది. గాంధారిది చాలవఱకుఁ దెలిసిన దుఃఖము. కుంతిది యట్టిది కాదు. తనకుమారులు పడు నిడుములకుఁ దెలిసి దుఃఖించుటతోఁబాటు ఆమె తన కుమారుఁడే యయినకర్ణుని దుస్థితిని దలఁచుకొని లోలోపలనే దుఃఖము ననుభవించినది. ఇట్టి పాత్రను జిత్రించుటలో భారతకవులు ప్రదర్శించిన ప్రతిభ చాల గొప్పది. మహాభారతములోని కుంతి జీవితమును గొన్ని ముఖ్యభాగములుగా విభాగింప వచ్చును. కన్యగా - ఇల్లాలుగా - వీరమాతగా - యోగినిగా నామె గడపినజీవితము నాలుగుభాగములక్రిందఁ బరిశీలించుటకు వీలుగా నున్నది.

కుంతిభోజునియింట నామె యుండినప్పు డక్కడికి నతిథిగా వచ్చిన దుర్వాసునికిఁ గుంతి శుశ్రూష చేసి యతని మెప్పును బొందినది. అతఁ డామె సేవలకు మెచ్చి మంత్రోపదేశము చేసినాఁడు. అంతటితోఁ దృప్తిపడక యామె తనకన్యాత్వమునకు సహజ మయినబాల్యచాపల్యముతో నామంత్రమహిమను బరీక్షింపఁ దలఁచినది. సూర్యభగవానుఁడు ప్రత్యక్షమై తన్నుఁ బోలిన యొక కుమారరత్నమును బ్రసాదించి పోయినాఁడు. 'తాను కన్య. తన కొకకుమారుఁడు. లోక మే మనుకొనును?'—

అని యామె కప్పుడు తోఁచినది. సంఘమునకు వెఱచి, లోకనిందకు భయపడి తనలోని మాతృత్వమును గూడ నెట్లో యడఁచుకొని విడువలేక విడువలేక యాబిడ్డని మందసములోఁ బెట్టి నదీజలములయందు విడిచినది. ఈ ఘట్టములోఁ గుంతి కన్యాహృదయము చక్కఁగాఁ జిత్రింపఁ బడినది.—

తరువాత కుంతి వివాహిత యయినది. పాండురాజుతో శతశృంగపర్వతముపై నివసించుచుండినది. ఇంతలోఁ బిడుగు పడ్డట్లుగాఁ బాండురాజునకు ఘోరశాపము కలిగినది. మృగరూపము ధరించి క్రీడించుచుండిన మునిదంపతుల యేకాంతము నాతఁడు చెఱచినందున భార్యాసంగమము చేసినచో మరణింతు వని యా మునీశ్వరుఁడు శపించినాఁడు. అప్పటినుండియుఁ దనసోదరి యయినమాద్రిని గూడఁ గట్టుబాటులో నుంచి యామె భర్తృసుఖమునకు దూరమై వైరాగ్యజీవితము గడపినది. పిదపఁ దనభర్తయు పుత్రకునికి గతులు లేవని విచార మందుచుండఁగా దుర్వాసుఁడు తనకనుగ్రహించినమంత్రమును జపించి పాండురాజు ననుమతితో సంతానము పడసినది. తనతోఁబాటు మాద్రికిని సంతానప్రాప్తి చేకూర్చినది. భర్తకు సంతానభాగ్యముతో సంతోషము చేకూర్చినది. కాని తా నెటకో పోయి యుండఁగాఁ బాండురాజు మ్మాద్రితోఁ గలసి ముని శాపము ప్రకారము మరణించినాఁడు. అప్పుడు భర్తతోఁ దానే సహగమనము చేయఁ దలఁచియు, నెంతకును మాద్రి విననందున-నిరువురును సహగమనము చేసినచోఁ బాండవుల నెత్తి పెంచుది క్కెవ్వరు నుండ రని తాను వారిపోషణకై జీవించి మాద్రీ సహగమనమున కంగీకరించినది. ఈ ఘట్టములో నామె గృహిణీధర్మము మనకుఁ జక్కఁగా వ్యక్త మగుచున్నది.

పిదప నామె తనకుమారులతో హస్తినాపురముఁ జేరుకొనినది. అక్కడఁ గురుకుమారుల యస్త్రవిద్యాప్రదర్శన సందర్భమునఁ దిరిగి కుంతియొక్క మాతృహృదయము మధురముగాఁ జిత్రింపఁబడినది.

ఆసందర్భమున నసమాన ధనుర్విద్యా పాండిత్యము చూపిన యర్జునుని జూచుకొని కుంతి లోలోపలనే పొంగిపోయినది. తరువాత రంగస్థలముపై నిలిచిన కర్ణార్జునులను జూచి - నాఁటికి నేఁడు తనకంటఁ బడినకర్ణునిఁ జూచి-యాతనిఁ దనకుమారునిగా గుర్తించి సంతోషించినది. కృపాచార్యుఁడు కర్ణుని సూతకులసంభూతుఁ డని యవహేళన చేసినప్పుడు కుంతియొక్క మాతృహృదయ మెంతగా క్షోభ చెందినదో! అప్పటి పరిస్థితియే వేఱు. కర్ణుఁడు తనకుమారుఁడు. అతఁడు నీచకులజుఁ డని గర్హింపఁబడుచున్నాఁడు. తనహృదయము క్షోభ చెందుచున్నది. 'కాదు. అతఁడు నాకుమారుఁడే' యని గొంతెత్తి చెప్పి ప్రకటించుటకు వీలు లేని సందర్భము. తనకన్యాత్వము దూషిత మగును. ఇట్టిభావము లీఘట్టములోఁ గుంతిపాత్రచిత్రణమునఁ జక్కఁగాఁ జిత్రింపఁబడి యామెమనస్తత్వమును మనోహరముగాఁ బ్రదర్శించుచున్నది.

జూదమున నేర్పఱచుకొన్న సమయము ప్రకారము పాండవు లడవులకుఁ బోవుచుండఁగా వారితోఁ గూడి యడవులకుఁ బోయి వారికష్టములలోఁ బాలు పంచుకొనఁ దలఁచియుఁ బాండవపుత్రులను బోషించుభారమును ధర్మజుఁడు కుంతిపై నుంచుటచేఁ గుంతి తనకుమారు లడవులలోఁ బడునిడుములను మనస్సులోనే యూహించుకొనుచు వారి కేమి యాపద కలిగెడునో యని క్షణక్షణమును దలపోయుచు దుఃఖమయ జీవితమును గడపినది.

శ్రీకృష్ణరాయబార ఘట్టమునఁ గుంతి మనకు వీరమాతగా సాక్షాత్కరించుచున్నది. ఆమె శ్రీకృష్ణుని సంధిప్రయత్నములను దూలనాడినది.

'కొడుకుఁ గాంచురాచకూఁతు రెద్దానికి
నట్టిపనికి నుచిత మైనసమర
మెదవెఁ దడయు టింక నొప్పదు జనములు
నట్లు గాని పురుషు లనరు మిమ్ము.
క. భుజబలమున జీవించుట
నిజధర్మము మెత్తఁబడుట నింద్యము మాద్రీ
ప్రజలకుఁ జెప్పుము ద్రుపదా
త్మజఁ గార్యము నడుగు మనుము తగ నందఱితోన్.'

అని సంధిప్రయత్నమునకు మును పే కృష్ణునితోఁ బలికినది. సంధి పొసగ దని శ్రీకృష్ణుఁడు చెప్పినప్పుడు కుంతి 'వీరిఁ గలయుట కష్టం, బావెరవు దప్పుటయ మే, లై వచ్చెం బొమ్ము విడువు మనుమానంబున్' అని సంధికి విముఖ మయినతనయభిప్రాయమును వ్యక్తము చేసినది. ఇందుఁ గుంతియొక్క వీరమాతృత్వము స్పష్టముగా వెల్లడి యగుచున్నది. కర్ణునికి నాతని జన్మరహస్యము దెలిపి పాండవపక్షమునఁ జేరు మని యాతనిని బ్రబోధించుటలోను, నతఁ డందుల కంగీకరింపక పోఁగా నర్జునుఁడు తక్కఁ దక్కినవా రెవరు తనచేఁ జిక్కినను వదలిపెట్టెద నని యతనిదగ్గఱ వరము పొందుటలోను, కర్ణుఁడు మరణించె నని విని దుఃఖ మందుటలోను నామె మాతృహృదయము చక్కఁగా వ్యక్త మగుచున్నది.

ధర్మరాజు కురుక్షేత్ర సంగ్రామానంతరము పట్టాభిషిక్తుఁడు కాఁగా కుంతి గాంధారీ ధృతరాష్ట్రుల కు శుశ్రూష చేయుచు యోగినీ జీవితమును గడపినది. ధృతరాష్ట్రుఁడు ధర్మరాజుకడ ననుమతి పొంది యాశ్రమవాసమునకుఁ బోవుచుండఁగా నీమెయు ధర్మరా జెంత

వేఁడినను వినక వారి ననుసరించి పోయినది. అక్కడ వారికి సేవలు సేయుచుఁ దుద కాత్మాగ్నియం దాహుతి యైనది. తొలుతటినుండియుఁ గష్టములు పడి పడి కాకలు దేరిన కుంతి తన జీవితావసానదశలో వైరాగ్య జీవితము గడపుట యీఘట్టమునందుఁ జాలఁ బ్రకృతిసహజముగాఁ జిత్రింపఁబడినది.

భారతములోని ప్రముఖపాత్రము ద్రౌపది. ఆమె 'షట్కర్మయుక్తా కులధర్మపత్నీ' అన్న న్యాయమునకు దృష్టాంత మయినయిల్లాలు. భార్య పురుషునికిఁ బ్రోత్సాహకశక్తి యనువిషయమును ద్రౌపదిపాత్రమున భారత కవులు చక్కఁగా నిరూపించినారు. మహాభారతకథలో ద్రౌపది ముఖ్యముగా మూఁడు ఘట్టములయందు మహోజ్జ్వలముగా వెలుఁగొందుచున్నది. మొదటి ఘట్టము సభాపర్వములో- ధృతరాష్ట్రుని సభాభవనములో - అక్కడఁ దన్ను సభలోనికిఁ గొనిపోవచ్చిన ప్రాతికామిని ద్రౌపది- ధర్మరాజు ముందు తన్నోడి నన్నోడెనా? లేక ముందు నన్నోడి తన్నోడెనా? తెలిసికొని రమ్మని పంపినది. సభలో ధర్మనిర్ణయము మీరు చేయుఁ డని యెల్లర నడుగుటలోను ద్రౌపదికిఁ గల ధైర్యము, సాహసము, ధర్మమునెడ నామెకుఁ గలశ్రద్ధ వెల్లడి యగుచున్నది. వికర్ణుఁ డామెమాటలు విని తనతండ్రినే యెదిరించినాఁడు.

తరువాత నీమె కీచకవధ ఘట్టమునఁ గానవచ్చుచున్నది. అక్కడఁ గూడ నామె ప్రోత్సాహకశక్తిగానే పని చేయుచున్నది. సైరంధ్రీవేషమున నున్న ద్రౌపది కీచకునివలనఁ బరిభవింపఁబడి వలలుఁడు నిదురించుచున్న చోటికిఁ బోయి యతనిని లేపి కీచకవధ కతనిఁ బ్రోత్సహించినది. ఆఘట్టములో ద్రౌపది పలికినపలుకులు భీమసేనునికి రోషకారణము లయినవి. కాని యక్కడ నామె యెంతో మనోనిగ్రహమును బ్రదర్శించినది. భీమసేనుఁడు కీచకునిఁ జంపెద నని యుద్రేకమును బ్రకటింపఁగా ద్రౌపది యజ్ఞాతవాస సమయభంగ మగు నని భయపడి యతనితో—

క. 'కావున వంచన బాహిర
పోవక యుండంగ మనరిపుం బరిమార్పం
గావచ్చునేని నట్టిద
నావల పటు గాక తక్కనను వలదు సుమీ'— అని

పలికి తన సమయజ్ఞతను, కర్తవ్యోపదేశ సామర్థ్యమును బ్రకటించినది.

ద్రౌపది వ్యక్తిత్వము బహిర్గత మైనఘట్టము శ్రీకృష్ణరాయబారఘట్టము. అక్కడ నామె తన విశ్వరూపము చూపినది. తనమగలు సిగ్గుమాలి యైదూళ్లడిగి సంధి చేసికొనుట యామె కిష్టము లేదు. కనుకనే యామె శ్రీకృష్ణునికిఁ దన వస్త్రాపహరణమునాఁటి విషయమును జ్ఞప్తికిఁ దెచ్చినది. అప్పటి యామె స్వరూపమును జూడుఁడు.

ఉ. ద్రోవది బంధురం బయినక్రొమ్ముడి
గ్రమ్మన విడ్చి వెండ్రుకల్
దా వలచేతఁ బూని యసితచ్ఛవిఁ
బొల్చుమహాభుజంగమో
నా విలసిల్లి బ్రేలఁగ మనంబునఁ
బొంగువిషాదరోషముల్
గావఁగ లేక బాష్పమును గ్రమ్మఁగ
డిగ్గన లేచి యార్తయై.

క. ఇవి దుస్ససేనువ్రేళ్ళం
దవిలి సగము ద్రెవ్వి పోయి తక్కినయవి కౌ
రవులకడఁ దీఱుమాటల
యవసరమునఁ దలఁప వలయు నచ్యుత! వీనిన్—

అనినది.

వీరావేశముతో నామె పలికిన పయిపలుకులు వ్యథితహృదయమునుండి వెలువడినవి.

అరణ్యవాసమున సత్యాదేవికిఁ బతివ్రతాధర్మములు చెప్పినసందర్భమునను, సైంధవుఁడు తన్ను బలాత్కరించినపుడును ద్రౌపదిశీలము మనకు వ్యక్తమగుచున్నది. అశ్వత్థామ యుపపాండవుల నందఱను సంహరించినపు డామె పడినపరితాప మామె మాతృహృదయమునకు నిదర్శనము.

సుభద్ర కూడ భారతనాయికలలోఁ బేర్కొనఁదగినది. మహాభారతయుద్ధములోఁ బ్రముఖపాత్ర వహించినయభిమన్యునిఁ గన్నవీరమాత యామె. పద్మవ్యూహములోఁ జిక్కుకొని యభిమన్యుఁడు వీరస్వర్గ మలంకరించినాఁ డని విని సుభద్ర నిలువునఁ గూలిపోయినది. ఆమెకు లోకమంతయును బాడిల్లువలె నుండిన దఁట! తనకుమారుని దుర్మరణమునకు విలపించుచు నామె పలికినపలుకులు మిక్కిలి తీక్ష్ణము లై యున్నవి.

ఉ. 'అనిలజు నుక్కు లావు గలఁ
డందురు సాత్యకి శౌర్యశాలి నాఁ
జను ద్రుపదుండు సంగర
విశారదభావము పూని యుండు మా
త్స్యునిఁ బటువిక్రమాఢ్యుఁ
డని చూతురు పాండవు లిందఱుండి యె
క్కనికిఁ గడంగ లేర నినుఁ
గావఁగ నేమన నేర్తుఁ బుత్రకా!'

అని సుభద్ర పుత్రశోకమునఁ బుట్టినింటివారిని, మెట్టినింటివారిని మెత్తఁగాఁ దిట్టినది. భీమాదులయొక్క యంతరంగములయందు దూసికొని పోయిన వాపలుకులు. ధైర్య మవలంబించి యుత్తర నోదార్ప వలసిన దని శ్రీకృష్ణుఁడు పలుకఁగా సుభద్ర—

గీ. 'అకట! యుత్తర యొప్పెడునది మనంబు
దీని కెంతయు మెత్తన యేను నిన్ను
వేఁడికొనియెద వచ్చి యివ్వేలఁది వంతఁ
దీపి దళుకొత్తుపలుకులఁ దేర్ప వన్న'—

అని శ్రీకృష్ణునే ప్రార్థించినది. ఈమాటలలో సుభద్రకుఁ దనకోడలియందుఁ గల యభిమానముతోఁబాటు ఉత్తర శీలమును వ్యక్త మగుచున్నది. ఉత్తర సుకుమారమూర్తి. పాపము! ఆమె వివాహజీవితమునకు నోఁచుకొన లేదు. తాను గర్భవతి. అభిమన్యుఁడు మహాసాహసి. ఆమె దురదృష్టము! అతఁడు పద్మవ్యూహమునఁ జిక్కువడినాఁడు. దుర్యోధనాదులచే హతుఁ డయినాఁడు. పరువమున నుండినయామె పడినవేదన కంతు లేదు.

ఇట్లు మహాభారతములోని స్త్రీపాత్రము లన్నియు సహజత్వమునకు మిక్కిలిసన్నిహితముగా నుండి సమష్టిగా-అన్నిగుణములునుగాఁ గలిసి-స్త్రీ స్వభావమును గన్నులకుఁ గట్టించుచున్నవి. భారతీయస్త్రీమూర్తిని జిత్రించుచున్నవి. భారతకవులు స్త్రీ హృదయము నీపాత్రముల మూలమునఁ జిత్రించినవిధాన మత్యద్భుతము-అపూర్వము అనుటలో సందేహము లేదు.

సీ. ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రం బని
యధ్యాత్మవిదులు వేదాంత మనియు
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రం బని
కవివృషభులు మహాకావ్య మనియు
లాక్షణికులు సర్వలక్ష్యసంగ్రహ మని
యైతిహాసికు లితిహాస మనియుఁ
బరమపౌరాణికుల్ బహుపురాణసముచ్చ
యం బని మహిఁ గొనియాడుచుండ

గీ. వివిధవేదతత్త్వవేది వేదవ్యాసుఁ
డాదిముని పరాశరాత్మజుండు
విష్ణుసన్నిభుండు విశ్వజనీన మై
పరఁగుచుండఁ జేసె భారతంబు.

—నన్నయ.

సత్యాదేవి

by

VIDWAN T. KODANDARAMAIAH, B.O.L. (HONS).,
Lecturer in Telugu.

ముక్కుతిమ్మన రచించిన పారిజాతాపహరణములోని పాత్రములలో సత్యభామ నాయకమణి. అసలుసత్యభామయే మనయెదుట వివిధభంగిమములతోఁ జాలనము చేయుచున్నట్లు మనకుఁ బారిజాతాపహరణమునఁ గానవచ్చును. మానవతియు, ననూయాపరురాలును నగు వనిత యేయేసందర్భములలో నెట్లు మాటలాడునో, యేమి చేష్టలు చేయునో కవి చక్కఁగా నూహించి వాని నెల్ల సత్యభామపాత్రమునందుఁ జిత్రించినాఁడు. అందుచేతనే యసూయాపరురా లయినసత్యభామను గూడఁ బాఠకులు కృష్ణునితో సమముగాఁ బ్రేమింతురే కాని ద్వేషింపరు. పారిజాతాపహరణమున - నందును శ్రీకృష్ణుఁడు సత్యభామ ననునయించుసందర్భమున - నామె శీల మెంత యుదాత్తముగఁ బోషింపఁబడెనో యించుక పరిశీలింతము.

సత్యభామ :

సత్యభామ సత్రాజిత్తు కుమార్తె. ఆమెకు సాత్రాజితి యని కూడ మఱొక పేరు కలదు. శ్రీకృష్ణుని యష్టపట్టమహిషులలో నీమె యొకతె. అతఁడు తనభార్యల నందఱను సమానముగానే చూచినప్పటికిని రుక్మిణి, సత్యభామలయెడ మాత్ర మాతఁ డెక్కువ ప్రేమ గలిగి యుండెను. కాని వారిరువురిలో నొకరిపై నొకరికి యసూయాద్వేషములు మెండు.

శ్రీకృష్ణునికిని సత్యభామయెడనే ప్రేమ యధికము. దానికిఁ గారణము సత్యాదేవి యతని సతులలో నెల్ల సౌందర్యవతియు, సౌభాగ్యవతియు నగుటయే. ఆమె యంతఃపురము సప్తకక్ష్యాంతరములు కలిగి రాజవైభవముతోఁ దుల దూఁగుచుండును. ఎల్లప్పుడును నది యలబలముతో నిండి యుండును. మఱియు సత్యభామకు విశేష పరిచారికాగణము కలదు. కొందఱు చెలులు బంగారు పంజరములలోని గోరువంకలకుఁ జక్కెర వెట్టి వానిచేఁ బలికించుచుండిరి. మఱికొందఱు కరతాళధ్వనులు సేయుచుఁ బెంపుడునెమళ్ళ నాడించుచుండిరి. వేఱొక కొందఱు చెలులు క్రొవ్వాఁడిగోళ్ళతోఁ దంత్రులు మీటి వీణాగానము సేయుచుండిరి. మఱికొంద ఱా యంతిపురిలోని రాయంచబోదలకుఁ జిక్కక తప్పించుకొని పోవుచు వానికి నడక నేర్పుచుండిరి. ఆమె యంతిపురమున నొక శృంగారవనము కలదు. అందలి కృతకపర్వతము కడఁ 'జక్కఁగా దిద్ది తీర్చిన పూఁదేనియ యేటికాలువ' యొకటి ప్రవహించుచుండెను. దానిప్రక్కఁ జెంగల్వపుప్పొళ్ళు నించిన చంద్రోపలవేదిపై సత్య తనచెలులతో సరసగోష్ఠి గావించును. ఆమెయింట నామెకుఁ గోపము వచ్చినప్పుడు విశ్రమించుటకుఁ బ్రత్యేకముగ నొక కోపగృహము కలదు. అది చీఁకటిల్లు. అం దొక కుక్కిమంచ ముండును. దానిపై సత్యభామ 'వాసెనకట్టు కట్టి నిడువాలిక కస్తురిబొట్టు పెట్టి - మాసినచీరఁ గట్టుకొని మానముతోడ నిరస్తభూషయై' యుండును. అప్పు డామెకడ కెవ్వరును రారు. అంతఃపురములోను నలబల ముండదు. చెలికత్తెలు శ్రీకృష్ణునితోఁ గూడ నప్పుడు మాటలాడుటకు వెఱతురు. అట్టి రాజ్ఞీసౌభాగ్యముతో సత్యభామ చాలదినములు వెలుఁగొందినది.

శ్రీకృష్ణునికి సత్యభామయెడఁ గలప్రేమ :

శ్రీకృష్ణుఁడు తనసతులలో నెల్ల సత్యనే మిక్కుటముగాఁ బ్రేమించును. ఆమె యెల్లరలోను సౌందర్యవతి, మానవతి, సౌభాగ్యవతి యగుటయే యందులకుఁ గారణము. అతఁడు కలలోనైనను, నవ్వులకైనను సత్యభామ మాట జవదాట వెఱచును. ఏ పదార్థమును గాని యామెయెదుటఁ బెట్టక ముం దెవ్వరికిని నొసఁగెడివాఁడు కాఁడు. చెలులేమేని నామెతోఁ జెప్పిపోవుదు రని వారికి లంచము లిచ్చును. తోడిచేడియ లామెతో వంతునకు వచ్చుట నాతఁడు సహించెడువాఁడు కాఁడు. వా రిరువురును నరమరలు లేని కూరిమి ననఁగి పెనఁగియు, కొదలు దీరనికోర్కెలతోఁ గూడి మాడియుఁ, గపట మెఱుఁగనిమమతలఁ గలసి మెలసియు శృంగారమయముగఁ దమజీవితములను గడపిరి. మఱియుఁ గృతకపర్వతముమీఁది గుహలలోఁ గ్రీడావినోదములు సలుపుచు వా రొకరి నొకరు కౌఁగిలించుకొనెడివారు. ఉద్యానవనమున మాధవీపున్నాగములకుఁ బెండ్లి చేసి ముచ్చటపడెడివారు. జూద మాడి యోడినప్పుడు పందెపు మొత్తమునకై వస్త్రాంచలములను లాగికొనెడువారు. సాయంకాలమైనదే చక్రవాకములజంట విరహబాధ ననుభవించుచుండఁగా నది చూచి విచారించెడివారు. వెన్నెలరాత్రులయందు గంతు లిడుచుఁ జంద్రకాంత శిలావేదికలపై విశ్రమించుచుఁ జిత్రపటములయందుఁ దమస్వరూపములను జిత్రించుకొని వానిని జూచి ముచ్చటపడుచు వా రిరువురును వినోదించుచుండిరి.

సత్రాజిత్తొసఁగిన శమంతకరత్నమును సత్యభామ మీఁది యభిమానముచే శ్రీకృష్ణుఁ డామెకే యీయఁగా నామె యెప్పుడును దాని నాదలయందే ధరించి యుండినది. రైవతకపర్వతముమీఁది శిఖరములకుఁ దనమగనితోఁ గూడఁ బోయి వినోదించుచుండినది. తన యంతఃపురములోని వసంతారామములోఁ గర్పూర కదళికాతరువులమధ్య నామె వసించుచుండెను. మణి సౌధజాలకమున నుండి శ్రీకృష్ణుఁ డామెతోఁ గూడి సముద్రసౌందర్యమును దిలకించుచుండెడివాఁడు. దీనిని బట్టి శ్రీకృష్ణునికి సత్యభామపై నెంత ప్రేమ గలదో వెల్లడి కాఁగలదు.

ఇది కాక నారదుఁడు తనకుఁ బారిజాతపుష్పము నిచ్చి నప్పుడు 'ఇది భోజాత్మజ కిచ్చినం గినుకతో నే మంచు నూహించునో మది సాత్రాజితి' యని శ్రీకృష్ణుఁడు సత్యభామ నాసందర్భమునఁ బేర్కొనుట కూడ నాతనికి సత్య యెడఁ గలప్రేమనే వెల్లడి సేయుచున్నది. సత్యచెలికత్తె రుక్మిణియింట జరగినవృత్తాంతమును సత్యాదేవికిఁ దెలుపుటకై పోవుటను జూచి శ్రీకృష్ణుఁడు 'ప్రద్యుమ్ని మానిదండ నిడి చింతాయత్తచిత్తంబునన్ అరదము నెక్కి' సత్య యంతఃపురమునకు నతివేగమున నేతెంచెను.

మానవతి :

సత్యభామలోఁ బేర్కొనఁ దగినగుణ మామెకుఁ గలయభిమానము. తన చెలికత్తె రుక్మిణియింటి నుండి వచ్చి శ్రీకృష్ణుఁడు పారిజాతకుసుమమును రుక్మిణి కిచ్చినవృత్తాంతమును, నాపై నచ్చట జరిగిన సంభాషణాదికమును దెలిపినంతనే సత్యాదేవి 'వ్రేటువడ్డ యురగాంగనయుం బలెను, నేయి వోయ భగ్గన దరికొన్న భీషణహుతాశనకీల యనంగను' లేచినది. ఆమెకు— రుక్మిణి పూవు గ్రహించినందునకును, నారదుఁడు తెచ్చి యిచ్చి నందునకును వారిపైఁ గోపము లేదు. కాని నారదుఁడు చేసినయధికప్రసంగమును శ్రీకృష్ణుఁడు సహించి వినుచుండె ననియే యామెకుఁ గోపము. ధన మిచ్చి పుచ్చుకొన్నను నామె యోర్చును గాని తనమగఁడు చన విచ్చి పుచ్చుకొన్నయెడల నిఁక బ్రతుక నక్కఱ లేదనియే యామె సిద్ధాంతము. అందుచేతనే యామె మాసినచీర గట్టుకొని కోపగృహమునఁ బీఠము వేసినది. ఇది యామెకుఁ గలయభిమానమును దెలుపును.

మఱియు శ్రీకృష్ణుఁ డామెకడకు వచ్చి యెన్నివిధములుగా బ్రతిమాలుకొనినను నామె ప్రసన్నురాలు కాలేదు. తుద కాతఁడు 'అర్మిలి మ్రొక్కినను' వామపాదమున నాతని శిరమును దొలఁగఁ ద్రోసినది. ఇది కూడ నామెకుఁ గలవిశేషాభిమానమునే తెలుపఁ గలదు.

పతిశీల :

సత్యభామ మానవతి యన్నంతమాత్రమున నామెకుఁ బతిభక్తి కొఱ యగు నని తలఁచుట భావ్యము కాదు. ఆమెదృష్టిలో—

క. పతి ప్రాణసదృశబంధువు
పతి దైవం బేడుగడయుఁ బతి సతులకు న
ప్పతియ కడు మేర దప్పిన
గతి కులకాంతలకు వేఱె కలదే చెపుమా.

రుక్మిణి యింటికిఁ బోయిన తన చెలికత్తె యెంతసేపటికిని రాకపోఁగా నామె తనకుఁ బొడసూపిన యపశకునములను గుఱించి తన ప్రాణనాథుఁడు 'ఒండొక చపలాక్షిఁ గూడి నను నొల్లనిచెయ్దము లేమి చేసెనో' యని విచార మందెను. ఈ విషయము కూడ నామె పతిశీల యని వేనోళ్లఁ జాటుచున్నది.

సౌభాగ్యవతి :

సత్యభామ భర్తృప్రేమ సౌభాగ్యము కలది. కోప గృహమున శయనించియుండిన తనకడకు శ్రీకృష్ణుఁడు వచ్చి 'కోపము మాను మరాళకుంతలా!' యని యెన్ని తెఱఁగుల బ్రతిమాలినను నామె యూఱట నెందలేదు. 'ఎఱుంగునే పసులకాపరి భావజమర్మకర్మము' లనియు– 'చాలు చాలు నడికింపకు నింపకు లేనికూరుముల్' అనియు నెన్నియోవిధముల శ్రీకృష్ణునిఁ దూలనాడినది. తుదకు గద్గదికచే మఱి మాటలాడ శక్యము కాకపోఁగా 'బాలపల్లవగ్రాసకషాయ కంఠకలకంఠవధూకల కాకలీ ధ్వనిన్' గాసిలి యేడ్చినది. తుదకు శ్రీకృష్ణుఁడే స్వయముగాఁ బారిజాతవృక్షమును బెకలించి తెచ్చి పెరటి చెట్టుగా నాటింతు నని మాట యిచ్చువఱకు నామె తన కోపము వీడలేదు. ఇట్లు తన యభిమానమునకు ఫలముగాఁ దన యీప్సితసిద్ధిఁ గాంచి సత్యభామ భర్తృసౌభాగ్యము కలది యైనది.

వామపాదతాడనము – సమర్థనము :

ఇట్టి సద్గుణగణములు గలసత్యాదేవి తనభర్త యగు శ్రీకృష్ణుఁడు తనకు నమస్కరింపఁగా 'జలజాతాసనవాసవాది సురపూజా భాజనం' బైన యాతని శిరమును వామ పాదమునఁ దాడించుట యొక కళంకముగా నున్న దని కొందఱు విమర్శకు లభిప్రాయపడుచున్నారు. కాని సత్యభామ శ్రీకృష్ణుని శిరమును దొలఁగఁ ద్రోసినదే కాని తాడింప లేదు. మఱియుఁ గవియే చెప్పినట్లుగా 'నాథుల్ నేరముల్ సేయఁ బేరలుకం జెందినయట్టికాంత లుచిత వ్యాపారముల్ నేర్తురే!' యనుటయే దీనికి సమాధానము.

ముగింపు :

ఇట్లు సత్యభామ పారిజాతాపహరణమున సౌందర్యవతిగను, మానవతిగను, సౌభాగ్యవతిగను జిత్రింపఁబడి పాఠకులహృదయముల నాకర్షించుచున్నది. ముక్కుతిమ్మన్నచేఁ జిత్రింపఁబడిన యీ సత్యాదేవి ద్వారకలోని సత్యాదేవి కాక యొక తెలుఁగు నెలఁత యయి మన కత్యంతము సన్నిహితురాలుగాఁ గానవచ్చుచున్నది. పారిజాతాపహరణములోనే కాక తెలుఁగు సాహిత్యములోని స్త్రీ పాత్రములలోనే సత్యాదేవి యొక నాయకమణి!

పద్యకావ్యము లయినపామరగాథలు

by

C. RADHAKRISHNA SARMA, M.A.,
Lecturer in Telugu.

ప్రాక్తనమానవుఁ డానందోత్సాహములతో నెఱపిన ఖేలనమే సారస్వతసృష్టికి శ్రీ రామ రక్ష యయ్యెను. అతఁ డపండితుఁ డై యుండవచ్చును. అనాగరకుఁ డై యుండవచ్చును. అతఁడు కొండగుహల యందుఁ దల దాచుకొని యుండవచ్చును. కాఱడవులలో నడయాడి యుండవచ్చును. కాని యే పండుగు వేళల యందో, యే వెన్నెలరాత్రులలోనో యతని హృదంతరాళములయందు నిద్రాణ మై యున్న నాట్యాసక్తియు, గానానురక్తియుఁ, గవితాశక్తియు బహిర్గతములు కాఁగాఁ దన్మయత్వమున నతఁ డడుగులు వేసినాఁడు; పాటలు పాడినాఁడు; మాటలు పలికినాఁడు. తరువాతి కాలమున నడుగు వేయుట, పాట పాడుట నృత్యసంగీతములు కాఁగా-మాట పలుకుట సాహిత్యముగాఁ బర్యవసించినది*. సిలప్పదిగారమను నొక ప్రాచీన తమిళ కావ్యమునందుఁ గురవ లనుపర్వతప్రాంతీయులును, యాదవులును దేసినాట్య విశేషము నొకటి జరపుచుండి రని పేర్కొనఁ బడెను. ఈ నాట్యవిశేషము గోకులములో శ్రీ కృష్ణుఁడు నెఱపిన రాసక్రీడను దలఁపించునట్టి దని విజ్ఞులు విశ్వసించుచున్నారు. నేఁటికిని జనపదములందు నివసించు పామరులు సంతోషసమయములలోఁ జిందులు త్రొక్కుచుఁ బాటలు పాడుట మనము చూచుచున్న విషయమే. నిత్యనూతనత మొగ్గ దొడుగుచున్న యీ నాళ్లలోఁ గూడఁ బ్రాచీనాచార వ్యవహారములను బరిరక్షించుచున్నవా రీ జానపదులే!

సాధారణముగాఁ గథావాఙ్మయ మనఁగా జానపదులకు మక్కువ యెక్కువ. అందును జిత్రకథలు వారి యమాయకహృదయముల ననాయాసముగ నాకర్షించును. మొన మొన్నటివఱకు మనదేశములోఁ బౌరాణిక గాథలే బహుళప్రచారములో నుండెను. ఈ కథా సముచ్చయమునం దద్భుతవిషయములు కోకొల్లలుగఁ గలవు. ఎన్నియో శతాబ్దములుగా వ్యవహారప్రయుక్తము లై యున్న యీ పురాణగాథలకు జానపదులు తమ కల్పనాధీశక్తిని బురస్కరించికొని వన్నెచిన్నెలు కై సేసినారు. ఆదికావ్య మయిన శ్రీ మద్రామాయణము దేశభాషలలోఁ గొన్ని కొన్ని మార్పులతో సంతరింపఁబడెను అవాల్మీకములును, హృదయాకర్షకములు నగుకథలు మన రామాయణములందు స్థానము సంపాదించుకొనినవి. సులోచనా వృత్తాంతము, మైరావణుని కథ, లక్ష్మణదేవర నవ్వు మున్నగునవి వాల్మీకి కృతిలోఁ గనబడవు. ఈ కథ లన్నియుఁ గవికల్పితము లని పేర్కొనుట సమంజసముగ నుండదు. కవికూడ సంఘజీవి. అగుటచే సంఘము వాకొను చవి గలకథలను గూడ నతఁడు గ్రంథస్థ మొనర్చుట జరగును. ఇది యత్యూహ యనిపించుకొనదు.

జానపదగాథలందు రెండురకము లున్నవి. తమకోసము జానపదులే వ్రాసికొన్నవి కొన్ని; జానపదుల నుద్దేశించి వారికిఁ బ్రీతిపాత్రము లయినకథల నితరులు సంతరించినవి మఱికొన్ని. జంగంకథలు మొదలగునవి జానపదులు తమ యుపయోగార్థము రచియించుకొన్నవిగా నుదాహరింపఁదగును. ఇవి కాక కావ్యగౌరవము నార్జించిన జానపదగాథలు గూడఁ గొన్ని లేక పోలేదు. శైవ వాఙ్మయమునకు మూలస్తంభములుగా గణింపఁబడుచున్న బసవపురాణ పండితారాధ్య చరిత్ర కావ్యములలో బసవని గాథను, పండితుని వృత్తాంతమును బరిహరించినఁ గడమకథ లన్నియు జానపదులవే యని పేర్కొన నగును.

నిమ్నజాతులవా రగు మడివాలు మాచయ్య, కాటకోటఁడు మొదలగు శివభక్తులు గావించిన యద్భుతము లనేకము లాకావ్యములం దభివర్ణితము లయినవి. మఱికొన్ని జానపదగాథలు ప్రత్యేకకావ్యములుగా వెలసి సహృదయుల ప్రశంసను జూఱగొనినవి. ఆ కోవకుఁ జెందినవానిలో విక్రమార్కచరిత్ర, భోజరాజీయము, మైరావణచరిత్ర, పలనాటిచరిత్ర, కాటమరాజు కథ, గయోపాఖ్యానము, హంసవింశతి, శుకసప్తతి, శతకంఠ రామాయణము మున్నగునవి పేర్కొనఁదగినవి.

జానపదులకుఁ బరమప్రీతిపాత్రము లయినకథలలో భట్టి విక్రమార్కులకథలు ముఖ్యముగాఁ జెప్పఁదగినవి. పుక్కిటిపురాణములుగా గణింపఁదగిన యంశము లెన్నియో వీనియం దున్నవి. అయినను నీకథలఁ జదువు

* మాల్టన్ సిద్ధాంతము.

అప్పుడు సాహసోపేతుఁ డగువిక్రమార్కుఁడు, నపర చాణుక్యుఁ డనఁదగిన భట్టిమంత్రియు మనకన్నుల మసలు చుందురు.

'సాహసక్రియాకలిత వదాన్యతాది గుణగౌరవరేఖల' నెక్కుడై నెగడిన విక్రమార్కమహీపతి సచ్చరిత్రము నెనిమిది యాశ్వాసముల ప్రబంధముగా జక్కనమహాకవి వ్రాసినాఁడు. ఇతఁడే కాక పదునైదవశతాబ్దివాఁ డగు కొఱవిగోపరాజు కూడ సింహాసనద్వాత్రింశికలో విక్రమార్కుని సాహసౌదార్యములను బహుధా ప్రశంసించినాఁడు. పువ్వులలో దారమును గ్రుచ్చినట్లుగాఁ గథలోఁ గథను జొప్పించి జిగియు బిగియుఁ గుంటువడకుండునట్లు కథాకథనము గావించి గోపరాజు తనకావ్యము నొక కమనీయకథా సంపుటముగా సంతరించినాఁడు. పురుష ప్రయత్నము లేక యే కార్యము నెఱవేర దనియు, ధైర్య విహీనుఁ డగునరునకు దైవసాహాయ్య మైనను లభ్యము కాదనియుఁ దెలియఁజేయుటకై గోళికుని కథను బేర్కొనెను. ఇది మూఁడవబొమ్మ చెప్పినకథ.

బృహత్సేనుని ముద్దులకొమరిత యగు నానందిని లావణ్యలతిక. ఆమెను వివాహ మాడవలయు ననుతలంపుతో గోళికుఁ డనుధీరవిటుఁడు కీలుగుఱ్ఱమంతుని సమకూర్చుకొని కృష్ణవేషముఁ దాల్చి గరుడారూఢుఁడై యామెను సమీపించెను. గోళికుఁడు నిజముగా శ్రీకృష్ణుఁడే యని విశ్వసించి పితృనానతిఁ బడసి యానందిని యతనిని బరిణయ మాడెను. భగవంతుఁడే తనకు జామాత యగుటచే బృహత్సేనుఁడు తదాదిగాఁ గన్ను మిన్ను గానక సంచరింపఁ దొడఁగెను. ఇట్లుండఁగా నొక యుద్ధము సంభవించెను. అప్పుడు బృహత్సేనుఁడు తన యల్లుని సాయమును వాంఛించినాఁడు. గత్యంతరము లేక గోళికుఁడు సమరాంగణమునకు బయల్వెడలెను. అప్పుడు శ్రీ మహావిష్ణువు—

'గోళికుఁ డీల్గెనేనియు జగంబు
జనార్దనుఁ డీల్గె నంచు న
న్నాలము సేయుచుండుఁ, దన
యల్లుఁడ నే నని నమ్మి యున్నభూ
పాలుఁడు చిక్కు భక్తికిఁ దమ
ప్రాణము లొప్పన సేయ నున్నమ
న్నీలతలంపులుం బొలియు, నే
నటు పోవక యుండఁ బాడియే.'

అని తలఁచి యతఁడు గోళికునకు సహాయము సలిపెను.

ఇట్టి కట్టుకథ లనేకము లున్నను సింహాసనద్వాత్రింశికలో వస్త్వైక్యమునకు భంగము వాటిల్లలేదు. ఈయొక్క విషయమే చాలును కావ్యగౌరవమును నిర్ణయించుటకు. కల్పితగాథలు కృత్రిమరత్నము లనుకింవదంతి యున్నను, కావ్యగౌరవ ముండుటచే నీ గాథలు నాఁడును, నేఁడును మనఁ గలిగినవి.

విక్రమార్కునివలె భోజరాజు కూడ లోకోత్తరపురుషుఁడు. ఈతని చరిత్ర పురాణప్రసిద్ధ మైనది కాదు. ఈ విషయమును భోజరాజీయకృతికర్త యగు అనంతామాత్యుఁడే 'నూతనం బయ్యుఁ బురాతనకృతు లట్ల సంతత శ్రవ్య మై జరగు' నని స్పష్టము చేసినాఁడు. ఈ కావ్య వస్తువు భోజరాజు వృత్తాంతమే యైనను అనంతామాత్యుఁడు కొన్ని జానపదగాథలను, మఱికొన్ని పురాణ కథానుసారము లైనగాథలను గూడ స్వీకరించినాఁడు. ఈ కథ లన్నియు ధర్మప్రతిపాదకము లై యుండుటచే భోజరాజీయమున కొక ప్రత్యేకత సిద్ధించినది. అది యెట్టిదో పరిశీలింతము.

ఒక బ్రాహ్మణునకు ముగ్గురు కుమారు లుండిరి. వారిది సమష్టికుటుంబము. వారిలోఁ గడపటివాఁడు నిరతాన్నదాత. అతని ప్రియవాదితనమును జూచి కన్నులు కుట్టిన యతని వదినెలు వేఱింటి కాపురమును వాంఛించిరి. అందులకు వారి పురుషులు కూడ సమ్మతించిరి. కాని కడగొట్టువాఁడు యథాప్రకారముగా నన్నదానము చేయుచునే యుండెను. అతఁడు నతని భార్యయు సౌఖ్యముగాఁ గాలము గడపుచుండిరి. అతని సోదరులు మాత్రము నిర్ధను లై యన్నవస్త్రములకు నలమటింపఁ జొచ్చిరి.

ఈకథను జదువుచున్నంతసేపు

'వేరుపడితే మేలురా—నాథా
కూడ ఉంటే పోరురా—'

అను జానపదగీతము మనచెవులలో మాఱుమ్రోఁగుచుండును. కలిగినంతలో నన్నదాన మొనర్చుట వాంఛనీయ మనియు, నది శుభోదర్కమనియు నీ కథవలన స్పష్ట మగుచున్నది. ఇదేవిధముగా ననంతామాత్యుఁడు ప్రతికథయందు నేదో యొక ధర్మమును బ్రతిపాదించినాఁడు.

ఇఁక మైరావణచరిత్ర నవలోకింతము. ఇది మూఁడాశ్వాసముల పద్యప్రబంధము. దీనిని మాడయ్య యను కవి సంతరించినాఁడు. నానారాజసందర్శన మొనర్చి యనేకసమ్మానములు పొందినప్రముఖుఁ డీతఁడు. నవరసభరితముగాను, నవార్థసుశబ్దసంయుతముగాను, రసికు లందఱు మెచ్చుకొనునట్లును గవిత జెప్పఁగలదిట్ట యఁట మాడయ్యకవి!

రామరావణ యుద్ధావసరమున జరిగినకథయే మైరావణ చరిత్రలోని యితివృత్తము. ఇది యవాల్మీక మని నిస్సంశయముగా నుడువఁదగును. మైరావణుఁడు రావణుని సహోదరుఁ డని లోకవ్యవహారము. మహిరావణుఁ డనునామాంతరము గూడ నితనికిఁ గలదు. మాడయ్యకవి మైరావణుఁడు దశకంఠుని మిత్త్రుఁ డని పేర్కొనెను. శ్రీ

రామచంద్రుని ధాటికిఁ దట్టుకొనలేక రాత్రించరవీరులు చాలమంది నిహతులు కాఁగాఁ జింతాక్రాంతుఁడైన రావణుఁడు మైరావణుని సహాయము నభిలషించినాఁడఁట! మిత్రునిమాటను జవదాటలేక మైరావణుఁడు విభీషణవేషము ధరించి సుఖశయ్యాగతులైన రామలక్ష్మణుల నొక మందసమున బంధించివైచి యాపెట్టెతోఁ గూడ నతఁడు పాతాళలోకమునకుఁ బోయెను. రామలక్ష్మణులను గాళికాదేవికి బలిగా సమర్పింప నతఁడు సన్నద్ధుఁడై యుండెను. ఈ విషయాదికమును గ్రహించి హనుమంతుఁడు సూక్ష్మరూపముతోఁ బాతాళలోకమును బ్రవేశించి మైరావణుని సంహరించి రామలక్ష్మణులను సంరక్షించెను.

ఈ కావ్యమునందు హనుమంతునకు విశిష్టస్థాన మొసఁగఁ బడినది. అతని గుణగణములు—స్వామిభక్తి, సాహసము, పరాక్రమము, ప్రజ్ఞావిశేషము—లెస్సగా నిందు నిరూపితము లగుట గమనార్హము!

భారతరామాయణములవలె జానపదుల హృదయముల నాకర్షించినగాథలందుఁ బలనాటి వీరులగాథ పేర్కొనఁదగినది. ఈ వీరచరిత్రలోని మహనీయు లెల్లరు తెనుఁగుగడ్డమీఁదఁ బుట్టి పెరిఁగినవారే. కావున నీకథపై జానపదుల కవిరళభక్తి విశ్వాసములు కుదిరినవి. తత్ఫలితముగా పల్నాటివీరచరిత్ర పల్నాటి భారత మని పేరుపెంపులు గడించినది. తత్కావ్యగతపాత్ర లారాధ్యదైవతములై పూజాపురస్కారము లందుకొనుచున్నవి. మహాపండితుఁడును, మహాకవియు నగు శ్రీనాథుఁ డంతటివాఁడే యీ గాథను విని ముగ్ధుఁడై కాఁబోలు దీనికిఁ గావ్యగౌరవమును గల్పించినాఁడు. పల్నాటిచరిత్ర పంద్రెండవశతాబ్దికి సంబంధించినదే యైనను నిందలి పాత్రములకుఁ బౌరాణికవ్యక్తులతోఁ బోలికలు స్థాపింపఁబడినవి. ప్రజానీకము నింతగా వశంవదము చేసికొనిన గావ్య మగుటచే పల్నాటి భారతమునకు శ్రీనాథుని రచనము లందే కాక తెలుఁగు సారస్వతమునందే విశిష్టస్థానము లభించెను.

శ్రీనాథుఁడు పండితకవియే కాక ప్రజాకవి కూడ. నానాదేశపర్యటనము గావించినహేతువుచే నయఃపిండములవంటి గ్రంథములను దెనుఁగు చేసినయాతఁ డమృతకలశములవంటి మధురజానపద గాథలను గూడఁ గావ్యములుగా నొనర్చి పుణ్యము మూటఁ గట్టుకొనినాఁడు. పల్నాటి భారతమువలె యాదవభారత మని సడి సన్న కాటమరాజుకథను గూడఁ గమనీయకావ్యముగా సంతరించి శ్రీనాథుడు వీరచరిత్ర వాఙ్మయమును సుసంపన్నము గావించినాఁడు. ఈ రచన తరువాతివారికి పథప్రదర్శకమయ్యెను. గంగుల పినయెల్లయ యనునతఁడు మంజరీద్విపదలోను, మఱియొక కవి పద్యకావ్యముగాను కాటమరాజుకథను వ్రాసినారు.

తెలుఁగులో వెలసినవిచిత్రరామాయణములలో శతకంఠరామాయణ మొకటి. ఈ కావ్యమునకు సీతావిజయము, శతముఖ రామాయణము, శతకంఠరామాయణము నను నామాంతరము లున్నవి. మర్దన యనుకవి యీ కావ్యకర్తగాఁ జెప్పఁబడినను నిది యేకకవికృతి మాత్రము కాదని చెప్పఁదగును. ఈ కావ్యమునకుఁ బ్రత్యంతరములు మూఁడు లభించినను నెందును గృత్యాదిపద్యములు లేవు.

శతకంఠరామాయణములోని విషయము చాల విచిత్రమయినది. ఇది యవాల్మీక మని వేఱుగా నుడువ నవసరము లేదు. దశకంఠుని సోదరుఁడే శతకంఠుఁడు. పులస్త్యుని సహోదరుఁ డగునశ్రిమునికుమారుఁడు శతకంఠుఁడు. రావణుని మరణానంతరము రామచంద్రునిపైఁ బగఁ బూని యతనితో శతకంఠుఁడు సమరసన్నద్ధుఁడైనాఁడు. రాముఁ డంతటివాఁడే యతనిని మార్కొనలేక కటకటం బడినాఁడఁట! అప్పుడు సీతాదేవి 'విలయానిలకీలయపోలె రోషమానసయై' దనుజేంద్రు శిరంబులు గూలుఁ గావుతః' అనుచు నొక విష్ణుబాణమును శతకంఠునిపైఁ బ్రయోగించెనఁట. అది యారక్కసుని శిరస్సులను, హస్తములను ఖండించివైచెను. కాని వెంటనే యతనికి మస్తకహస్తములు మొలచినవి. అటుపిమ్మట సీత—

'అవనిపై నేఁ బతివ్రత నైతి నేని
యరయ రాముండు ధర్మాత్ముఁ డయ్యె నేని
వేదములు సత్య మగునేని వీఁడు నిమ్మ
హాస్త్రమున దగ్ధుఁ డగుఁ గాక యనుచు—'

బ్రహ్మాస్త్రమును నిగుడించెను. అది చిచ్చు లీనుచుఁ జని శతకంఠుని హత మార్చెను. కనుకనే యీ కావ్యమునకు సీతావిజయ మని కవి పేరిడినట్లు తోఁచుచున్నది. శక్తిస్వరూపిణి యై యామె యుద్ధ మొనర్చుట యనుకల్పనలోని యౌచితిని బరిశీలించుటకంటె నీ విషయము నూతన మని సంతోషించుట సమంజస మేమో.

ఇంకను అయ్యలరాజు నారాయణామాత్యుని హంసవింశతి, కదిరీపతి శుకసప్తతి, నాదెండ్ల గోపమంత్రి వెలిచేరు వేంకటరాయ ప్రధాని కస్తూరి రంగకవి ప్రభృతులు వ్రాసిన కృష్ణార్జునసంవాద మనుగయోపాఖ్యానము, దిట్టకవి నారాయణామాత్యుని రంగారాయచరిత్ర మొదలగు కావ్యములలోని కథలు కూడ జానపదులవే.

కేవలకల్పనాకథలు కృత్రిమరత్నము లని కొందఱు పెదవులు విఱిచినను, నసత్కథలు వ్రాయుటకంటె జానకీజానికథలు వ్రాయుటయే వాంఛనీయ మని కొందఱు పేర్కొనినను గమనీయకావ్యములుగా సంతరింపఁబడిన యీ మధురజానపదగాథలు నేఁటికిని ప్రచురప్రచారమునం దున్నవి. అంతే కాక యీ కావ్యములు తెలుఁగు సాహిత్యము కేవలము గీర్వాణసాహిత్యప్రతిబింబ మనునపప్రథకు నపవాదము కల్పించినవి!

తేనెసోనల తెనుఁగుభాష

by

C. RADHAKRISHNA SARMA, M.A.,
Lecturer in Telugu.

అభిప్రాయప్రకాశమునకుఁ బ్రబలసాధనముగా మానవుఁడు భాష నుపయోగించుచున్నాఁడు. అర్థవంతములగు వాక్సముచ్చయమునకు నామాంతరమే భాష. వాగర్థసంకలిత మగునీభాష మనీషాంచితుఁ డయిన యొక్క మానవునకు మాత్రమే హస్తగత మయినది. ఈ విశేషాంశము పిపీలికాది బ్రహ్మపర్యంతము గల యీశ్వర సంతానమునం దతనికి మహోన్నతస్థానమును సమకూర్చినది.

అవయవనిర్మాణములో సర్వమానవులయందును సారూప్యసాన్నిహిత్యములున్నట్లు ప్రస్ఫుట మయినను సాంఘికాచారవ్యవహారములు, మతవిషయక సంప్రదాయములు మున్నగునవి మానవజాతిని గొన్ని వర్గములుగా విభజించినవి. అటులనే వ్యవహారోద్దిష్టము లయిన విభిన్నభాషలు మానవాళిలో వివిధవర్గముల స్థాపనమునకు దోహద మొసఁగినవి. కాఁగా నొక్కొకజాతికి నొక్కొకభాష యేర్పడినది. ఆంగ్లమును వ్యవహరించువా రాంగ్లేయు లయిరి. తమిళమును మాటాడువారు తమిళు లనఁబడుచున్నారు. తెలుఁగు నుపయోగించువారు తెలుఁగులుగా వ్యవహృతు లగుచున్నారు. కనుక భాషలఁ బట్టి యా యా జాతులకు వ్యవహారనామము లేర్పడుచుండుటచే మానవసమాజములో భాషకుఁ బ్రచురప్రాధాన్య మున్నదని ప్రవ్యక్త మగుచున్నది.

ఉదాత్తసాహితీవైభవము గలనాగరకభాషలలోఁ దెనుఁ గొకటి. ఇది ప్రపంచభాషలలోఁ బందొమ్మిదవస్థానమును, భారతదేశ భాషలలో మూఁడవస్థానమును సంపాదింపఁ గలిగినది. ఆంధ్రము, త్రిలింగము, తెలుఁగు మున్నగు నామాంతరము లీభాషకుఁ గలవు. తెనుఁగు చాల ప్రాచీన మయినభాష. మధుర మయినభాష. సజీవభాష. ఈ విషయాదికము ననుశీలించుటకుఁ బూర్వ మాంధ్రభాషాప్రశంస నెఱపినసహృదయుల సరసోక్తులను జవి చూచెదము.

సుధాకరుఁ డను నొక సంస్కృతకవి తెలుఁగు భాషా మాధుర్యము నిట్లు ప్రస్తుతించినాఁడు.

'యో వేత్త్యాంధ్రమయీం వాణీం
శిరీషకుసుమ పేశలామ్
కిం తస్య సుధయా కార్యం
మాధుర్య రస నిర్ణయే—'

తెనుఁగు శిరీషకుసుమపేశల మఁట !

శ్రీనాథునికృతిగాఁ జెప్పఁబడుక్రీడాభిరామమునందు-

'జనని సంస్కృతంబు సకలభాషలకును
దేశభాషలందుఁ దెనుఁగు లెస్స
జగతిఁ దల్లికంటె సౌభాగ్యసంపద
మెచ్చు టాఁడుబిడ్డ మేలు గాదె.'

అను నొకపద్య మున్నది. ఇందు సంస్కృతాంధ్రభాషలకు జన్యజనక సంబంధము స్థాపింపఁబడినది. అయినను దేశభాషలందుఁ దెనుఁగు లెస్స యని కవి లెస్సగా నిరూపించినాఁడు. సౌభాగ్యసంపత్సమేత యగునాఁడుబిడ్డను జూచి మురిసిపోవుట మాతృధర్మము. ఎంత సహజ మైన వర్ణనము ! ఇంతకు 'పుత్రా దిచ్ఛేత్ పరాజయమ్' అని కదా యార్యోక్తి.

దేశభాషలందుఁ దెలుఁగు లెస్స యని సంస్కృతాంధ్రద్రవిడ కర్ణాట భాషాభిజ్ఞుఁ డగు నొక కవిరాజు వ్యక్త మొనర్చి యుండుట గమనార్హము. అతఁడే విజయనగరాధీశ్వరుఁడు శ్రీ కృష్ణదేవరాయలు !

'తెలుఁ గదేల యన్న దేశంబు తెలుఁ గేను
దెలుఁగు వల్లభుండఁ దెలుఁ గొకండ
యెల్లనృపులుఁ గొలువ నెఱుఁగవే బాసాడి
దేశభాషలందుఁ దెలుఁగు లెస్స.'

(ఆముక్తమాల్యదా ప్రబంధము)

తేనెసోనల తెనుఁగుభాష యొక్క తెనుఁగువారి నే కాదు వైదేశికులను గూడ ముగ్ధులనుగాఁ జేసెను. మనదేశమునకు వ్యాపారార్థమై వచ్చి పిమ్మట రాజ్యము చేసిన పరదేశీయులు శ్రమల కోర్చి మన దేశభాషల నభ్యసించుటయే కాక యా యా భాషలలో వారు పర్యాప్త మైనపరిశీలనము గూడ సాఁగించినారు. శ్రవణసుభగత్వము గల

తెనుఁగుభాషను విని ముగ్ధులై కాఁబోలు తెనుఁగును 'ప్రాచ్యఖండపు ఇటలీభాష' అని కొనియాడినారు.

ద్రావిడభాషలలో—ముఖ్యముగా తమిళమునందు—అపారపరిశ్రమ సలిపిన బిషప్ కాల్డువెల్ దొరగారు తమ యమూల్యాభిప్రాయము నిటుల వ్యక్త మొనర్చిరి. 'భాషా ప్రాచీనతలోఁ దమిళభాష యగ్రస్థానము వహించినను భాషామధురిమములో మాత్రము తెనుఁగుభాషకే ప్రథమ తాంబూలము నొసఁగఁదగును' అని.

కన్నడభాషయందు రుచికర మైననానుడి యొకటి యున్నది. అదికూడఁ దెలుఁగుభాషామాధుర్యమును సువ్యక్తము చేయుచున్నది. 'కన్నడ కస్తురి, తెలుఁగు తేటె...' అనునదే యా లోకోక్తి. కన్నడ మేమో కస్తూరి యఁట. తెలుఁగు తేటగా నుండు నఁట!

ఇఁక, తమిళనాడులో జాతీయకవిగాఁ బ్రథితయశస్కుఁ డయిన సుబ్రహ్మణ్యభారతి యాంధ్రభాషా ప్రాశస్త్యమును గొండాడినవిధమును బరిశీలింతము.

'సిందునదియిన్ మిశై నిలవినిలే
చేర నన్నాట్టిళం పెణ్గళుడనే
సుందర త్తెలుంగినిల్ పాట్టిశైత్తు
త్తోణిగళోట్టి విళైయాడివరువోం.'

(భారతదేశ మనుగేయమునుండి)

తెనుఁగు సుందర మగుభాష యనియు, గానానుకూల మగుభాష యనియుఁ బేర్కొనినాఁడు.

'విరియగాచిన వెన్నెలరాత్రిలో
చేరదేశపు కన్నెలు వెంటరా
సుందరాంధ్రపదంబును పాడుచున్
సింధునది పడవ నడుపుచు నాడుదాం—

ఇటుల సహృదయులు తెనుఁగు భాషామాధుర్యమును బ్రస్తుతించి యుండుట గమనింపఁదగునంశము!

శ్రీనాథధూర్జటులు

కథాసామ్యములు—కవితారీతులు

by

VIDWAN B. BHAVANARAYANA, B.O.L.,
Lecturer in Telugu.

వ్యాసమహాభారతము నాంధ్రీకరించిన కవిత్రయము వారి కవితాప్రభావము నన్నయ్య మొదలు నేఁటివఱకు నాంధ్రలోకమందలి కవిప్రకాండుల కవితారీతుల గోచరించక మానదు. ప్రత్యక్షముగనో పరోక్షముగనో యా త్రిమూర్తుల కవనపుంబోలిక లెడనెడ దొరలుటం జేసియే యాంధ్రకవితా లోకమునకుఁ గీర్తియుఁ బ్రతిష్ఠయు సిద్ధించినవి.

కవిత్రయమువారు గీర్వాణము నాంధ్రీకరింప, నాయాంధ్రీకరణమును గాలక్రమముగాఁ గవు లనుకరించిరి. కథావస్తువు కల్పిత మైనను నైతిహ్య మైనను రచనావిధానములో ననుకరణము మాత్రము ప్రాణధాతు వై కావ్యజీవనమున కమరత్వ మొసగినది.

కథావస్తువు ననుకరించుటలో, రచనాసరళి ననుకరించుటలో, గావ్యము నే యథాతథముగా ననుకరించుటలోఁ బ్రాచీనాంధ్ర సాహిత్యము మొదలు నేఁటిదనుక లెక్కకు మించినసాదృశ్యములు గలవు.

కవిత్రయములోఁ దిక్కనార్యుని కవితాప్రభావ మద్వితీయము, ననన్వయము. ఆతని రచనారీతు లాంధ్రుల నిత్యజీవితమునకుఁ బ్రతిబింబములు. తిక్కన భారత మాంధ్రుల సాంఘికాచారములకు, సంస్కృతీవైభవమునకు, జాతీయతకుఁ బ్రబలోదాహరణ మని నుడివిన నతిశయోక్తి కానేరదు. ఆతని విరాటోద్యోగపర్వములు మహోజ్జ్వలములు. ఆంధ్రుల బలపరాక్రమములు, సాంఘికాచారములు నిందు బహుళముగాఁ బ్రతిబింబించు చుండును.

విరాటపర్వమున, ద్వితీయాశ్వాసములో భీముఁడు కీచకునిఁ జంపుటలోఁ దిక్కన వారిరువురకుఁ జీఁకటిలో మల్లయుద్ధమును గూర్చెను. అందు వా రొనర్చిన మల్లయుద్ధము కేవల మాంధ్రుల బలప్రదర్శనమే. భీమకీచకుల మల్లయుద్ధమును శ్రీనాథుఁడు తన హరవిలాసములో సప్తమాశ్వాసమున శివార్జునులకుఁ గల్పించి తిక్కనార్యుని రేఖామాత్రముగా ననుకరించెను. తిక్కనార్యుఁడా మల్లయుద్ధవిశేషమును ఆఱు పద్యములలో నిమిడ్చెను. శ్రీనాథుఁడు తన హరవిలాసములోఁ గిరాతార్జునుల మల్లయుద్ధము నేడు పద్యములలో ముగించెను. శ్రీనాథుని వర్ణన ననుసరించి ధూర్జటి తన కాళహస్తి మాహాత్మ్యమునఁ జతుర్థాశ్వాసములోఁ గిరాతార్జునులచే మల్లయుద్ధముఁ జేయించి యద్దానిని మూఁడు పద్యములలో నిమిడ్చెను. శ్రీనాథ ధూర్జటుల రచనలలోని సామ్యము అతి సామీప్యములు.

... ...

కథానిర్మాణములో శ్రీనాథుఁడు తన హరవిలాసములోని కిరాతార్జునుల ఘట్టమును సుమారు నూఱుపద్యములలో విపుల మొనర్చెను. ధూర్జటి తన కాళహస్తి మాహాత్మ్యములోని కిరాతార్జునీయ ఘట్టమును సుమారిరువదియొక్క పద్యములతోఁ బూర్తి గావించెను. శ్రీనాథుని రచనలోని వర్ణనలు విపుల మై విడంబించియుండ ధూర్జటి కథారచన యంతయు ముక్తసరి యై మౌక్తికహారమువలెఁ బ్రకాశించెను.

తిక్కనార్యుని విరాటపర్వములోని భీమకీచకుల మల్లయుద్ధరచనా నైపుణ్యమును దెలుపు నీక్రింది రెండు పద్యముల భావగాంభీర్యమే శ్రీనాథుని రచనలో స్ఫురించుచున్నది.

విరాటపర్వములో భీముఁడును గీచకుఁడును బోరుచు-

'తన యగపాటోరు లెఱుఁగుదు
రని నూతుఁడు సమయభంగ మగుటకు భీముం
డును గొంకుచుఁ జప్పుడు సే
యనిగూఢ విమర్దనప్రహారములఁ దగన్'—

అని ఒకరినొకరు మర్దించుకొనుట కారంభించి, మల్లయుద్ధనైపుణ్యంబు మెఱయం గడంగి—

'తిగిచిన నడుగులు దెమలక యుండొరుఁ
గ్రమ్మఱఁ దిగుచుచుఁ గడిమి మెఱయఁ
బొడిచిన వెస బీఱువోవక యుండొరు
నందంద పొడుచుచు నవనిఁ బెట్టి

యొత్తిన బెగ్గలం బొందక యొండొరు
బలువిడి నొత్తుచు నలవు మిగిలి
యడఁగంగఁ బొదివిన నడిచిపా టించుక
యును లేక వీఁక నొండొరుల నదరి
యడఁగ బొదువుచు నలుక యంతంత కగ్గ
లించి యాయముల్ నొంచి దోర్గ్రీల నెఱపి
యుల్లసిల్లిన స్రుక్క కొండొరుల రౌద్ర
వృత్తి నొంచు చొండొరులకు వెక్కసముగ.'—

'కదియుచుఁ బాయుచుఁ బట్టుచు
నదలుచుచుం బడుచు లేచు చడఁగుచు వడిగొం
చొద వెడుకినుకం గడు బె
ట్టిదముగఁ బెనఁగిరి చలంబు డింపక కడిమిన్.'

తిక్కనార్యుఁడు సీసపద్య కందపద్యములలో నిమిడ్చిన యీ భావమునే శ్రీనాథ కవీంద్రుఁ డీ క్రిందివిధముగా వర్ణించి యొక పద్యములోని శబ్దప్రయోగ మత్యంత సన్నిహితసంబంధముగాఁ గూర్చెను.

'... ... ...
... ...
సురతనూభవునిం బట్టె శూలపాణి
మల్లసంగ్రామకేళి సంభావనముల'

'కపికేతు వృషభకేతను
లుపజాతనియుద్ధకౌతుకోత్సాహమునన్
నిపుణతఁ బెనఁగఁగఁ దొడఁగిరి
యుపతాయిన్ గతివిశేష ముపలాస్యమునన్.'

'తోరహత్తమునందుఁ బార్థుండు గడిమి
సలిపి యూరులు పీడించె సరభసమున
హరుఁడు పీసాన హత్తించి యర్జునునకు
బరువు గావించె నిశ్వాసపవనమునకు.'

'ముక్కంటి కంఠమూలము
డొక్కరమున నిఱికెఁ బార్థుఁడు ప్రబంధుం డై
చక్కని ప్రకోష్ఠపీడన
మిక్కిలి కను వెలికి నుఱికి మినుకు మినుకనన్.'

'తాచుచుఁ బొడుచుచుఁ బడుచును
నేచుచు నుడుకుచును బిట్టు నెగయుచుఁ గూలం
ద్రోచుచుఁ దూలుచుఁ బెనఁగిరి
ప్రాచీపతిసుతుఁడు హరుఁడు బాహాబాహిన్.'

'నిష్టంకించి శశాంకశేఖరుఁడు గాండీవాయుధుండు
... ...
... ...
ముష్టాముష్టి రణంబు చేసిరి...............'

తిక్కనార్యుని శబ్దప్రయోగ మతినిగూఢమై యుండఁ గవిసార్వభౌముఁ డా భావమునే యలఁతి యలఁతి పదములఁ గూర్చి మల్లసంగ్రామమందలి ముష్టిఘాతముల స్ఫురింపఁ జేసెను. తిక్కనార్యుని మల్లయుద్ధ మత్యంత రహస్యమైనది. భీముని చివరి ముష్టిఘాత మొక్కటే కీచకుని తుదముట్టించుటతోఁబాటు చదువరుల గుండెలు సయితము దడదడఁ గొట్టుకొనక మానవు—.

'నెగయు నెడ నగ్గమైనను
బిగియూరుచుఁ బిఱుఁదు సనినఁ బిడికిట గొఱసం
ది గడు బెడిదముగఁ బొడిచెం
బగతుఁడుగను మిడిసి నేలఁ బడి తన్నుకొనన్.'

భీముని పిడికిటిపోటుతో నా కీచకుఁడు గ్రుడ్లు మిణకరించి యసువులఁ బాసెను. శ్రీనాథుని యర్జునుఁడు మల్లసంగ్రామములోఁ దన చివరి పిడికిటిపోటుతో నాపరమేశ్వరుని బొమ్మ కదల్చి యీ దెబ్బతో నిజరూపమే చూపించి నేర్పుగా నాయుద్ధమును ముగించెను.

'తాటించెఁ బేరణము నా
స్ఫోటించెఁ గిరీటి వక్షము వృషాంకుఁ డతం
డాటోప మఱక పిడికిటి
పోటున ధూర్జటి యురంబుఁ బొడిచెం గడిమిన్.'

ఇఁక మల్లయుద్ధములోని శ్రీనాథ ధూర్జటుల రచనాసామ్య మత్యంతసన్నిహితమును సక్రమమునై యున్నయది—. ధూర్జటి శ్రీనాథుని శబ్దసాదృశ్యము నతిరమణీయముగాఁ బోషించి సార్వభౌమునకు సామంతరాజై యొప్పెను. ధూర్జటి తన కిరాతార్జునీయములో మల్లయుద్ధపుం ఘట్టము నిట్లు చిత్రించెను.

'... ... ...
... ...
... ...
......మల్లసంగరము సేయంజొచ్చి రుద్రార్జునుల్.'—

'మల్ల చఱచి కొనుచు మహి పాదఘట్టనఁ
దల్లడిలఁగఁ జేసి తనువు లించు
కించుకంత వంచి యిరువురుఁ దొడ లప్ప
ళించి వెదకి తెఱపి లేమిఁ జేసి.'

ఇందలి వర్ణన మల్లయుద్ధమునకు మొదటిమెట్టును క్రమవిధానమునై మల్లఁ జఱచికొనుటలోఁ జదువరులగుండె ఝల్లు మనక మానదు. వెంటనే వీరాతిశయమునకు దోహదముగాఁ దొడ లప్పళించుటయు జరిగెను. అటుపిమ్మట వరుసగా నిరువురునుఁ బట్టినపట్లు.—

'చెయ్యిచ్చి యొక కొంతసేపు నేర్పున బల్మి
యినుమడింపఁగఁ జొరనీక మలసి

యొక తెఱంగునఁ జొచ్చి యొండొండఁ గాసెలు
దొడిగి పట్టుక కొంతతడవు పోరి
యని మాని కొంత ప్రొద్దవని నూఁదినకాళ్లు
పెకలించి బడవైవఁ బెనఁగి పెనఁగి
మఱికొంతవడి మెడ విఱియ భుజమ్ములఁ
జిక్కించి యక్కున నొక్కి నొక్కి
నడుముల నొడిసి కబళించి పుడమిమీఁద
సమముగా వ్రాలి బలపరాక్రమము లెసఁగ
హెచ్చుఁ గుం దేమియును లేక యీశ్వరుండు
హరిహయసుతుండు మల్లసంగర మొనర్ప.'

ధూర్జటి యర్జునుఁడు పరుసక్రమముఁ దప్పక ఫాలాక్షునితోఁ బోరుచు నాతనితో సమముగా నిలిచెను. ఎంతటికిని వెనుకకుఁ దిరుగు సూచన లెవ్వియు గోచరింపక పోయెను. అంతటితో లయకాలతాండవకరుం డుప్పొంగె నట! ఆలసించిన ప్రమాద మని కాఁబోలు పరమేశ్వరుఁ డాతనియెదుట వెంటనే సాక్షాత్కరించెను.

ఇందుఁ గవిపుంగవుం డగుధూర్జటి తన నామాచిత్యమునకు భంగముఁ గలుగనీయఁ దలంచక కాఁబోలు మల్లసంగరములోని ధూర్జటిని పార్థునితో సమముగాఁ బోరించి యుద్ధమును సమాప్తమొందించెను. లేకున్న శ్రీనాథుని యర్జునునివలెఁ దుది నొక్కి పిడికిటిపోటుచే నా పరమేశ్వరునిరొమ్ము కదలింపఁ జాలఁడా! శ్రీనాథుఁడు వైష్ణవమాయఁ బ్రదర్శించి నరనారాయణ రూపసామ్యముచే నర్జునునిదే పైచేయిగాఁ జేసెను.

పరమేశ్వరుని కిరాతవేషములో శ్రీనాథ ధూర్జటుల శిల్పనైపుణ్య మతి మనోహరమును నత్యంతాహ్లాదకరమునై కుడియెడమలవలె నుండెను.

శ్రీనాథుని కిరాతుఁడు—

இனி எடுத்துக்கொண்ட பொருளுக்கு வருவோம். நாடகங்களின் நிலை 30 ஆண்டுகளுக்கு முன்பிருந்த நிலையுடன் இப்போதிருக்கும் நிலையை ஒப்பிட்டுப் பார்த்தால் நாம் மிகவும் முன்னேறியிருக்கிறோம் நாடகத் துறையில் என்பது நன்கு விளங்கும். ஏறக்குறைய இப்போது அண்ணாமலை மன்றம் இருக்கும் அதே இடத்தில் 20 ஆண்டுகளுக்கு முன்பு ஒரு நாடகக் கொட்டகை இருந்ததாம். சாதாரண ஆட்கள் தரையில் உட்காருவதற்கான கட்டணத்தைச் செலுத்தியும், செல்வர்கள் காலரியில் உட்காருவதற்கான கட்டணத்தைச் செலுத்தியும் அமர்ந்திருப்பாராம். கதாநாயகன் கதாநாயகியைச் சந்திக்கும் கட்டத்தில் ஒரு பாட்டைப் பாடுவான். நாடகத்தைக் காணவந்தவர்களும் அதைப் பொறுமையுடன் கேட்டுக்கொண்டிருப்பர். இந்தக் காட்சியை அடுத்து நாரதர் வரும் காட்சியை ரசிகர் கூட்டம் ஆவலுடன் எதிர்பார்க்கும். நாரதர்மீது அவ்வளவு பற்று வைத்திருந்ததின் காரணம் யாதோ? யானறியேன் ஆனால் ஒன்றுமட்டும் நிச்சயம். நாரதர் வேஷத்திற்கு நாடக ரசிகர் கூட்டம் மதிப்பளிக்கவில்லை. நாரதரது பாட்டுக்கே முக்கியத்துவம் அளித்தார்கள் அக்கால ரசிகர்கள். கதாநாயகன் தன் நாயகியைப் புகழ்ந்து பாடிய அதே பாட்டை நாரதர் பாடவேண்டும். மறுத்தால் நாடகம் தொடர்ந்து நடைபெறாது. நாரதருக்கு உத்தரவிடும் மகானுபவர்கள் யாராக இருக்கமுடியும். காலரியில் உட்கார்ந்திருக்கும் செல்வர் கூட்டம்தான். கதாநாயகன் பாடிய அதே பாட்டை நாரதர் பாடக் கொஞ்சம் தயங்குவார். மறுபடியும் காலரியிலிருந்து உத்தரவு வரும்: "நாங்கள் பாட்டுக்கு உத்தரவு போடுகிறோம். இன்னும் பாட ஆரம்பிக்காமல் இருக்கிறாயே. உம், பாட ஆரம்பி" என்ற உடனே நாரதரும் பாடத் தொடங்கிவிடுவார். பின்னணி வாசிப்பவனும் நாரதரும் போட்டி போட்டுக்கொண்டு தொண்டைகிழியக் கதறி உயர்ந்த (!) ரசிகர்களின் பாராட்டுதலைப் பெறுவர். இந்த இழிநிலை 20 ஆண்டுகளுக்கு முன்பு.

10 அல்லது 12 ஆண்டுகளுக்கு முன்பு நாடகங்களின் நிலையினைச் சற்று நோக்குவோம். "அரிச்சந்திரன் மயான காண்டம்" என்பது நாடகத்தின் தலைப்பு. பவுடர் முகச் சந்திரமதி, மலை ஜாதி இனத்தவனைப் போன்ற அரிச்சந்திரன், பஞ்சை உள்ளே அடைத்து மேலேதுணி போட்டுத் தைத்த பொம்மை, இரு சாதாரண ஆட்கள் இவர்கள்தாம் நாடகத்தின் கதாபாத்திரங்கள். காட்டுமிராண்டியைப்போலக் காட்சியளிக்கும் அரிச்சந்திரன் பலகைகளால் செய்யப்பட்ட ஒரு சிறு மேடைமீது ஏறுவான். எப்படிப்பட்ட அலங்காரம்! மாவிலையைத் தவிர வேறெந்த அலங்காரத்தையும் நம்மால் காண இயலாது. சந்திரமதியின் மகன் பாம்பு கடித்து மடிந்த செய்தி சந்திர

மதிக்கு விளக்கப்படும் முறையே அலாதி. முதலில் நான் குறிப்பிட்டேனே இரு சாதாரண ஆட்கள்; அவர்கள்தாம் இந்தக் கட்டத்தில் தோன்றுவார்கள். முதலில் பேச்சை ஆரம்பிப்பவன் மற்றவனைக் காண்பிப்பான், விஷயத்தை யெல்லாம் விளக்கிச் சொல் என்று. ஆனால் மற்றவன் இதற்கெல்லாம் மசியமாட்டான். "நீ தான் எடுத்துச்சொல்லேன்" என்று மற்றவன் மறுமொழி கூறுவான். இம்மாதிரி உளறிக்கொட்டி மட்டரக நாடகத்தைக் காண வந்தவர்களது நேரத்தைப் பாழாக்கிவிடுவார்கள்.

மேற்கூறிய இந்த உரையாடலைச் சந்திரமதிகவனிப்பாள். "என்ன பேசிக்கொள்ளுகிறீர்கள்? என் மகனுக்கு என்ன தீங்கு நேரிட்டது?' என்றுகேட்டு மேக்கப் பவுடர் கலையாத அளவுக்கு முதலைக் கண்ணீர் வடிப்பாள். அவளுடைய மகனது சோக முடிவினை இந்த சாதாரண ஆட்கள் எடுத்துக் கூறியதும் சந்திரமதி துணியால் செய்த பொம்மையை மடியில் எடுத்துக்கொண்டு அழுதுகொண்டு புலம்பி நடிப்பாள், கண்களில் கண்ணீரை வரவழைக்காமல். துணியால் செய்த பொம்மைதான் அவள் பெற்றெடுத்த செல்வமாம். அந்த சாதாரண ஆட்களுக்கு வயது இருபத்தைந்துக்குக் குறையாமல் இருக்கும்—இவர்கள்தான் அந்தப்பொம்மையுடன் விளையாடிக்கொண்டிருந்தார்களாம். அந்தத் துணிப்பொம்மை பாம்பு கடிக்க மடிந்துவிட்டதாம். இதுதான் மயான காண்டத்தின் ஒரு பகுதி.

நாடகம் முடிந்தவுடன் ஒரே குழப்ப நிலை. ஒரு வேளை மட்டரக ரசிகர் கூட்டம் படையெடுத்துவிட்டதோ, நாடக மேடைமீது நடிகர்களைத்தாக்க என்று தவறாகக் கருதிவிடாதீர்கள்! நாடகத்தின் தரம் எக்கேடாக இருந்தாலும் அக்கால ரசிகர்களுக்குக் கவலை இல்லை. பின் எதற்கு நாடகம் முடிந்த பிறகு குழப்பநிலை. சுண்டல் விநியோகத்தில் காணப்படும் ஊழல்களைக் கண்டிக்கத்தான் நேரடி நடவடிக்கையில் ஈடுபட்டார்கள், தாங்களும் சுண்டல் விநியோகத்தில் சமத்துவம் பெறுவதற்கு-இது 10 அல்லது 12 ஆண்டுகளுக்கு முன்பிருந்த நிலை.

ஏழாண்டுகளுக்கு முன்பிருந்த நாடகத்தின் நிலையினைச் சற்று ஆராய்வோம். நாடகத்தின் தலைப்பு "திரௌபதி வஸ்திராபரணம்" இம்மாதிரியான மட்டரக நாடகங்களை நடத்துவதைக் காணச் சகிக்க முடியாத காரணத்தாலோ என்னவோ வருணபகவான் கருணையின்றி அடைமழையைப் பொழிவித்துக்கொண்டிருந்தான். நாடகத்தைக்காண வந்த பாமர மக்கள் பொறுமையே உருவானவர்கள் ஓசியில் நாடகம் பார்ப்பதால் அளவு கடந்த பொறுமையுடனிருந்தார்கள். நாடகம் நடத்துவதற்கு மேடைகூடக் கிடையாது. திரௌபதிக்கு மழைபெய்தாலும் உணர்வின்றி நடமாடுதற்கே அந்த ஐந்து பின்னணி கொடுத்திருந்தாலும் சற்று இனிமையாக இருந்திருக்கும். துரியோதனன் நடித்த கட்டம் மாறித் திரௌபதி நடிக்கும் கட்டம் வரும்போது துரியோதனன் தேநீரைச் சுவைத்துக் கொண்டிருப்பான். நாடகத்தை ஏற்பாடு செய்த பிரமுகரைப் பார்க்கக் கையில் தேநீர் கோப்பையுடன் நாடகம் நடத்தப்படும் இடத்தைவிட்டு வெளியேறிவிடுவான்.

(தொடரும்)

கலையும் வாழ்வும்.

by

எம். மைனர் மோசஸ் மூன்றும் வகுப்பு.

வாழ்க்கைப் பொன்னேட்டின் வைர எழுத்தே கலை. வாழ்க்கையும் கலையும் பிரிக்க முடியாது பின்னிப் படர்ந்து காலக் கழுத்தை எத்தனையோ மாறுதல்களால் மின்னவைத்து வந்திருக்கின்றன. "உயிரும் உடலும்" இந்த உயர்ந்த தத்துவத்துக்குக் கலையும் வாழ்வும் விளக்கம் தருகிறது, எண்ணங்களை முழக்கும் கருவியாகிறது.

நிலை குலைந்து கிடக்கும் வாழ்வை வளம் கொழிக்கும் சோலையாக மாற்றி வைப்பது கலை. வானத்து முழு நிலாவின் வண்ணப் பவனியை உலகத்து நிகழ்ச்சிகளிலே ஒன்றிக்காட்டுவது கலை. தோகை விரித்தாடும் மயிலை, தோழியரோடு சிரித்துப்பாடும் தலைவியை தரணியின் கால் தடங்களிலே கட்டிப் போடுவது கலை. நவரத்தினக்குவியலின் ஒளிப் பிரவாகத்தையும் ஒடித்து வீழ்த்தும் சக்தி பெற்றது கலை. இத்தகைய கலையின் இணைப்பால் வாழ்க்கை இன்பக் காவியமாக, ஈடில்லா ஓவியமாக வையகத்து வீதிகளை அலங்கரித்து வந்திருக்கிறது.

வாழ்க்கை எப்போது தோன்றியது-வரையறுக்க முடியாத கேள்விக்கோடு. கலை எப்படி உருவாகியது-வரலாற்று ஏடுகள் தோற்றிவிட்ட சந்தேகம். என்று வாழ்க்கை தோன்றியதோ அன்றே கலையும் பூக்கத் துவங்கியது. வாழ்க்கையும் கலையும் முல்லைக்காடும் அதன் கொள்ளை மணமும் போல.

"காலம்" ஒரு விசித்திரமான சக்தி. வேடிக்கைச் சங்கதிகள் அதன் ஓட்டத்திலே வாடிக்கையாக அரும்பி வந்திருக்கின்றன. அதே போல வேதனை நெருப்பும் காலத்தால் உற்பத்தி செய்யப்பட்டு வாட்டத்தைப் புகுத்தி வருத்தத்தை உண்டாக்கியிருக்கிறது. காலத்தின் விநோதச் சுழற்சியிலே கலை எழில் ரோஜாவாகக் கொஞ்சியுமிருக்கிறது; எருக்கம் பூவாக நெஞ்சைக்குடைந்துமிருக்கிறது. "கலை வாழ்ந்தால் நாட்டின் நிலை வளரும்" என்பது சரித்திரப் பேராசிரியர்களின் பேனா முனைகளிலே தெறித்து வீழ்ந்த அனுபவ உண்மை.

பச்சை மாமிசத்தைப் புசித்து, பளபளக்கும் கற்களை மோதவிட்டு நெருப்புப் பொறி கிளப்பி, பழுத்த இலைகளை ஆடையாக்கி இடுப்பைச் சுற்றி, மனிதன் வாழ்ந்தான் காட்டுமிராண்டிக் காலத்திலே. அந்த அலங்கோலத்திலும் அவனோடு வாழ்ந்து வந்திருக்கிறது கலை. மனிதனின் நினைவுக்கோடுகளை நீளமாக இழுத்து விட்டு அவனை அன்றைக்கும் இன்றைக்குமாகப் பிணைத்துக் காட்டிய தன் முழுப் பொறுப்பும் கலைக்கே உண்டு. விலங்குகளைப்போல வனங்களிலே அலைந்து திரிந்த மனித உள்ளத்தின் பரபரப்பும் பையப்பைய அவனை நாகரீகத்தின் பரந்த விளிம்புக்கு இழுத்து வந்ததென்றால் அப்போது கலை வாகனமாகப் பயன்பட்டிருக்கிறது. மனிதன் வாழ நினைத்தான், வளைத்து நிற்கும் கொடுமைகளிலிருந்து மீள எண்ணினான். அப்போது அவனோடு கூடப்பிறந்த கலை எட்டிப்பார்த்து ஒளி நீட்டியது; வழி காட்டியது. அதன் அடிச்சுவடுகளிலே தோன்றிய நாகரீகம் இன்று உலகை ஆளுகிறது. கலை தன்னுடைய மெல்லிய பார்வையை நீட்டியும் மடக்கியும் உலகை நோக்கிச் சிரிக்கிறது, உள்ளத்து வெளியிலே உணர்ச்சியை விரிக்கிறது.

கலைத்தன்மை மட்டும் மனிதனின் கருத்து ஊற்றிலே கொப்பளிக்காமலிருந்தால் இன்றைய உலகம் இப்படி யிருந்திருக்கவே முடியாது. கலை, உலகத்தை வாழவைத்ததோடு தன்னையும் வாழ வைத்துக்கொண்டது.

அன்றைய மனிதனின் ஒவ்வொரு அசைவும் கலையையே இசைத்தது. பொங்கிப்

பூரிக்கும் கடலலையை நோக்கினன் மனிதன். பொன்னிறம் காட்டி எட்டிப்பார்க்கும் வட்ட நிலாவைக் கண்டான். பொலிவால் பூமியை மணக்கவைக்கும் பூக்காடுகளைப் பார்த்தான். பண்ணெழுப்பும் பறவைகளின் விடுதலை கீதம் வானமுகட்டிலே மோதிக் கவிழ்ந்தது கேட்டது. சிரிக்கும் சிவந்தியும், சினம் கக்கும் அரவமும் தெரிந்தன. அத்தனையிலும் கலை மிளிர்வதைக் கண்டான். கலைக்கேணியிலே கற்பனை ஊற்றைக் காலக் கடப்பாரையின் உதவியால் தோண்டினன். வாழ்க்கைக் கலயத்திலே அந்நீரை ஊற்றி வைத்து அதன் தராதரங்களை ஆராயத் துவங்கினன்.

கலை வளர்ந்தது. கண்டவர் இதயங்களிலே களிப்பு மலர்ந்தது. வாழ்க்கைமண்ணிலே வேரூன்றிய கலை மரத்திலிருந்து எத்தனையோ கிளைகள்....அத்தனையிலும் தேன் ஊற்று, தென்றல் காற்று....!

'கலை' கடந்த காலத்தை நிகழ்காலக் கண்ணுடியிலே பதித்துக் காட்டியது. நாட்டைப் பற்றி நினைக்க வைத்தது. நாட்டிலே பரந்து நிற்கும் இனம்பற்றிய இனிய வரலாற்றைச்சொன்னது. சொல்லில் வெல்லம் பாய்ச்சிய மொழியின் பெருமையைக் கூறியது. கலையின்சேவையால்தான் நம் நாட்டின் சென்ற காலம் செழிப்பின் கோலமாக மிளிர்ந்ததென்பதைத் தெரிந்துகொள்ள முடிகிறது.

தமிழகத்து நெற்றியிலே தயவுக்கரங்கள் கொண்டு தங்கப்பொட்டிட்ட குறள்-சிலம்போசையின் அசைவிலே கற்பின் இசை பற்றிக் காவியம் பாடிய சிலப்பதிகாரம்-குடலைக் கிழிக்கும் வாள் வீச்சால் குவலயத்தையே நடுங்க வைத்த வரலாற்று வீரர்களின் வீரச்சிரிப்பொலியை விளக்கும் புறநானூறு-பிறை நிலாவை நெற்றியிலொட்டிய நங்கையரின் கரம் பிடித்துக் காதல் மகாகவிதை இயற்றிய அன்பு இதயங்களைப் படம் போடும். அகநானூறு - அத்தனையும் தமிழ் நாட்டுச் சரித்திரச் சுவடுகளிலே சரிகையாக ஜொலிக்கின்றனவென்றால் அது கலை உள்ளம் கொண்டோரின் கருத்துக்கள் கொட்டிக்குவித்த வாடாத பூக்கள் தானே....! 'கலை' எழுத்தாகிப் பழுத்த கருத்துக்களைத் தமிழகத்தின் கழுத்துக்கு மாலையாக்கியது. அந்த மணத்தை உறிஞ்சி, வாழ்க்கை ஒளி சிந்தியது.

'கலை' ஓவியமாகி ஒயில் நிரம்பியகாட்சிகளுக்கு உருவகம் கொடுத்தது. வாழ்க்கையின் இரு கோடிகளான இன்பமும் இன்னலும் கலைஞனின் இதயத்தில் நிகழ்ச்சிகளைக் கோவையாக்கின. நிமிர்ந்து நோக்கும் கழுத்தை வலிக்க வைக்கும் மாளிகை-நெஞ்சொடிந்து நிற்கவும் முடியாது குடலைக் காலியாக்கி வைத்துள்ள பஞ்சையின் குடிசை-இரண்டின் வேற்றுமைகளையும் ஓவியமாக்கி உலகத்துக்குத் தந்தது கலைஞனின் தூரிகை. பயந்து நடுங்கும் கோழிக்குஞ்சையும் பாய்ந்து தாக்கத் துடிக்கும் பருந்தையும் தீட்டினன்-அதன் பக்கத்திலே, பருவத்தைச் சந்தனமாக்கி உடலிலே அப்பிய பாவையையும், பசியெடுத்த உள்ளத்தைப் பிரதிபலித்துப் பழத்தைக் கசக்கி ருசிக்கத் துடிக்கும் வாலிபனையும் பொருத்தி நிறுத்தினன்-இங்கே கலையையும் வாழ்க்கையையும் ஒட்ட வைத்தான் கலையார்வம் கொண்ட மனிதன்.

'கலை' பாட்டாக மாறியது; நாட்டியமாகத் தேறியது. இசை அலைகள் இதயத்தைப் பிடித்திழுத்து இன்பத்தைப் பாய்ச்சின. அந்த அலைக்கரங்களின் வருடலிலே வாழ்க்கை தாலாட்டுச் சுகம் பெற்றது. சொல்லிலே சுகத்தைச் சேர்த்து மனித உள்ளத்திலே பூக்கொண்டு தடவியது இசை. இந்த இசைக் கலை மனிதனை எந்தக் காலத்திலும் சிக்க வைக்கும் போதைக்கூடமாகி விட்டது.

மிரளும் மான் ஓடியது, மிருது மங்கையும் ஓடினள்-அங்கே நாட்டியத்தின் சாயல். பாம்பு படமெடுத்து ஆடியது-பாவையும் அது போல ஆடினள்-நடனம் அப்போது சிரித்தது. பூங்கொடிவளைந்து வளைந்து வானத்தை நாடியது-புன்னகையால் நெஞ்சத்தில் புயல் கிளப்பும் பூவையும் வளைந்து தன் நடனக்கலையால் வாழ்க்கையின் தத்துவத்தை நாடினள். வாழ்க்கையெனும் உடலிலே இன்ப நரம்புகளைக்கொண்டு வந்து கோத்தது நாட்டியக்கலை.

'கலை' கூத்தாக அரும்பிக் காட்டு மிராண்டிக் காலத்திய வாழ்க்கையை எதிரொலித்து விளங்குகிறது. வருடக்கரங்கள் காலத்தின் உடலை வருட வருட நாகரீகம் எப்படியெல்லாமோ வளர்ந்தது. நாடகம், நாட்டின் நிலையைப் படம்பிடித்துக்காட்டியது. நாடு நல்ல பாதையில் செல்ல வேண்டிய அவசியம் பற்றிய அறிவுக் கருத்துக்களைத் தெளித்தது. பண்பாடு, பகுத்தறிவு பற்றிப் பாங்குடன் சித்திரிக்கும் கருவியாகியது. நாடகக்கலை நாள்தோறும் சிறப்பை நோக்கிச் சென்று கொண்டிருக்கிறது.

'கலை' மனிதனின் அன்றாட வாழ்க்கை அத்தனையிலும் பிரதிபலித்துக்கொண்டிருக்கிறது. உலகத்தில் அன்று முதல் இன்றுவரை வாழ்ந்துகொண்டிருக்கிறது. எதிர்காலத்தையும் அலங்கரிக்கும் வண்ணம் எழில் நிரம்ப உருப்பெறுகிறது.

வாழ்க்கை நாரிலே சேர்க்கப்பட்ட பூ கலை. நிகழ்ச்சிகளை மாலையாக்கி உலகத்தின் கழுத்தை அணிவிப்பது கலை. வாழ்க்கை உடலின் உயிரணு கலை வாழ்வும் கலையும் பிரிக்க முடியாது பின்னிப் படர்ந்து ஐக்கியமாகி மனித இனத்தை என்றுமே வாழவைக்கட்டும்.

உழைப்பு

by

C. N. அருணாசலம் II Class II Group

கூலிக்கேற்றவேலை என்பது வணிக முறையின் அடிப்படையான உண்மைகளில் ஒன்று. அவ்வுண்மையை மக்கள் வாழ்க்கையோடு புணர்த்தி பொதுவாகத் தாம் ஏற்றுக்கொள்ளும் உணவுக்கேற்ற உடலுழைப்பை மேற்கொள்கிறார்களா என்று நோக்கினால் இல்லையென்றே புலப்படும் அவர்கள் ஏற்றுக்கொள்ளும் உணவு ஒரு பங்காயின் மேற்கொள்ளும் உழைப்போ அரைப் பங்குதானும் இல்லையென்றே கூறிவிடலாம் வருந்தத்தக்க இக்குறைபாடு நம் நாட்டிலே தான் குடிகொண்டுக் கிடப்பதாக மேனாட்டார் கூறுகின்றனர் மேனாட்டிலோ பதினைந்து பதினாறு வயதுக்கு மேற்பட்ட சிறுவர், சிறுமியர்களில் தன்னுழைப்பின்றி அகப்பட்டதையுண்டு காலங்கழிக்க விரும்புவர்களைக் காண்பதரிதாகுமென்று அவர்கள் பெருமிதத்துடன் கூறுகின்றனர் இந்நிலை நம் நாட்டுச் சிறார்கள் உள்ளத்திற் கொண்டு பின்பற்றற்குரிய தொன்றாகும். கடல் தாண்டக் கப்பலேறிச் செல்லுகையில் ஆங்குள்ள கப்பலூழியரின் தன்மையைக் கண்டு வியவாதார் எவருமிலர் அக கப்பலுக்கு யாதொரு இடையூறும் நேராதிருக்க அவர்கள் தங்களை மறுத்துத் தங்களுயிருக்குத் துணிந்து சோம்பலென்பது சிறிதுமின்றி அந்தந்த நேரத்தில் கருத்தோடு வேலை செய்வர். காலஞ்சென்ற ஐந்தாம் ஜார்ஜ் மன்னர் ஒரு சிறந்த கப்பல் வேலைக்காரரா யிருந்தார் என்பது யாவரும் அறிந்த உண்மையே இத்தகைய உழைப்பின் பயனாகப் பொருளீட்டி உண்பதே உணவெனப்படும் எனவே பிறர் உழைப்பினால் வந்த பொருளைக்கொண்டு ஒருவன் உண்டு காலங்கழித்தல் உணவாகமாட்டாது என்பது தெளிவு. பாட்டன் தந்தை முதலியோர் தேடிவைத்த பொருளைக்கொண்டு செய்யும் பாடற்ற உயிர் வாழ்க்கையால் ஒருவன் உண்ணல் பயன் அடையான் என்பது திண்ணம். தந்தையொருவர் பெருந்தொகையை வைத்துவிட்டு இறந்தாரென வைத்துக் கொள்வோம் அவர் மகன் அதனைக் கொண்டு கண்டதே காட்சி கொண்டதே கோலமென்று ஆடம்பரவாழ்வு நடத்தி வீண் செலவு செய்து விடுதல் கூடாது தன்னுழைப்பினால் வந்த ஊதியத்தைக் கொண்டே உயிர் வாழ்தல் வேண்டும் உத்தியோக முறையில் தொழில் செய்பவர்களிற் சிலர் கண்காணிப்பவர்களை வஞ்சித்து வேலை செய்வதுபோல நடித்துக் காட்டித் திங்கள் முதலிற் சம்பளம் பெற்றுப் பொய் மகிழ்ச்சியடைந்து வாழ்கின்றனர் சிலர் பிறரை ஏமாற்றியும், கைக்கூலிகொண்டு, சூதாடியும், அளவுகடந்த வட்டிப்பணம் பெற்றும் மனைவியின் உழைப்பின் பயனைப் பங்கிட்டுக் கொண்டும் கடவுட்பற்றுடையோன் போன்று உடையணிகளால் உருமாற்றிக்கொண்டு பிச்சையெடுத்தும் இச்சை பேசியும் இன்னும் இவைபோன்ற பற்பல அற்பவழிகளை மேற்கொண்டும் உடலோம்புகின்றனர் இவையெல்லாம் தானுழந் துண்டலின்பாற் படாவாம். உழைப்பாளியொருவன் நாளை நமக்கு உணவு எங்ஙனம் கிடைக்கும் என்ற ஏக்கங் கொள்ளான் இவ்விடத்தை விட்டால் மற்றெவ்விடம் போய்ப் பிழைப்பது என்று மனச் சோர்வடையான் நெற்றி வியர்வை நிலத்திலொழுக ஒரு வேலையைத் துவக்கி மனஊக்கத்துடன் அதனைத் திருந்தச் செய்து முடிப்பான் முடித்துக் கிடைத்த ஊதியத்தினால் உணவுப் பொருள்கள் பெற்றுண்டு இரவில் மெய் மறந்து நற்றுயில் கொண்டு வருந்தி உழைத்ததனாலாகிய மகிழ்ச்சியை

யடைந்து எவனுக்கும் எல்விதத்திலும் கடனாளியாகாமல் ஏறுபோற் பீடு நடையுடையவனாவான்.

உழைப்புக்கு அஞ்சா உளப்பான்மையுள்ளான் ஒருவனிடம் உணவு வழிதேடிச் சென்றடையும் உழைப்பின் அளவே உண்மையின்பம் உழைப்பின்மையே வறுமை; மடியே குடியைக் குன்றச் செய்யும்; உழைப்பினால் வந்ததை உண்டு எஞ்சியதை அஃதிலாதார்க்கு ஈவதே ஈகையாகும்; மெய்வருந்தின கூலிக்கு ஊழ் வேண்டா-என்றவை போன்ற படிப்பினைகளை உழைப்பாளி பொன்போற் போற்றுவான். நிற்க உணவிற் சிறந்த உணவு யாது என்னுங் கடாவிற்கு விடை நால்வகைத்தாய அறுசுவை யுண்டியோ, முக்கனியோ அன்றித் தேவர் அமிழ்து தானோ இவற்றுள் ஒன்றோ எல்லாமுமோ எனின் ஒன்றுமன்று எல்லாமுமன்று. இக்கடாவிற்கு ஏற்ற நேர்விடை நெல்லிக் கனியுண்டு நெடுநாள் வாழ்ந்த மெல்லியலாராகிய நல்லிசைப் புலமை நரை மூதாட்டியார் வரையறுத்துக் கூறியதேயாகும் அவ்வாறு அவர் தமிழுலகத்திற்குத் தந்து மக்கள் உள்ளுணர்ச்சியில் ஊன்றுமாறு ஊட்டி வைத்த பொன்மொழி **"போனகமென்பது தானுழந்துண்டல்"** என்பதாம்.

தமிழர் விழா

by

D. ராதாகிருஷ்ணன் IV U.C. IV-a

ஒவ்வோர் ஆண்டின் தைமாத முதல்தேதியன்று தமிழர்கள் பொங்கல் விழாவைக்கொண்டாடுதல் வழக்கம். உலகில் எந்த நாட்டில் வாழும் தமிழனும் பொங்கலை கொண்டாடுவது உண்டு. தமிழன் ஆங்கிலேயன் ஆதிக்கத்திலிருந்தாலும், நீக்ரோக்களுடன் வாழ்ந்தாலும், அமெரிக்க ஐஸ்வரியத்தில் புரண்டாலும், ஆப்ரிக்கக் காடுகளில் வாழ்ந்தாலும் நீலகிரிக் குன்றுகளில் இருந்தாலும் பொங்கல் விழாவைத் தவறாது கொண்டாடுவான். இப்பொங்கல் விழாவை தென்னாட்டின் அண்ணாமலை அரசர் முதல் வண்டி இழுக்கும் வரதன் வரை கொண்டாடுவார்கள. ஒவ்வொரு ஆண்டிலும் தவறாது வரும். பொங்கல் நாட்டுக்கு நன்மையைத் தருகிறதா ? வீட்டுக்கு நல்வாழ்வை அளிக்கிறதா ? இந்தக் கேள்விகளை நாம் கேட்டுப்பார்ப்போம்.

ஆம். பொங்கல் விழா நாட்டுக்கும் வீட்டுக்கும் நன்மையை நல்குகிறது. எப்படி? தமிழர்கள் ஆண்டுதோறும் அநேக விழாக்களைக் கொண்டாடுவது உண்டு. ஒவ்வொரு விழாவும் ஒரு குறிப்பிட்ட சடங்குக்காக ஏற்பட்டது. உதாரணமாக, நரகாசுரனைக் கொன்ற தினத்திற்காகத் தீபாவளியும், கிருஷ்ணன் பிறந்ததற்காக கிருஷ்ண ஜெயந்தியும், விநாயகர் உதித்ததற்காக விநாயக சதுர்த்தியும் ஏற்பட்டது. இதனால் என்ன லாபம்? ஆனால் விழா என், எப்போது, எதற்காக ஏற்பட்டது என்பதை நோக்குங்கால் நம் மனமெல்லாம் மகிழ்கிறது தாமரை சூரியன் வரவைக் கண்டு மகிழ்வது போல். ஆண்டுதோறும் உழவன் தன் வயலைத் திருத்தி உழுது பயிர்செய்து அதன் பலனை தை மாதம் பிறக்கும் முன்னே அறுவடை செய்கிறான் இந்த மாதம் பிறச்குமுன்பே கரும்பு, வாழை தெங்கு, மஞ்சள், நவதானியம் ஆகியனவெல்லாம் பெருத்த அளவில் விளைந்துவிடுகிறது. இது மட்டுமா? வண்டி இழுக்கவும், ஏர் உழவும், பால் கொடுக்கவும் பயன்படும் மாடுகள் எல்லாம் இந்தப் பருவத்தில்தான் கொழு கொழுவென்று வளர்ந்து எஜமானனைப் பார்த்து' "நாங்கள் செய்யும் உதவிக்கு எங்களை அலங்காரம் செய்து, வேண்டுவன ஈந்து ஆர்ப்பாட்டத்துடன் வீதி வழியே அழைத்துச் செல்வீரோ ?" என்று கேட்காது கேட்கும்.

இப்படிப்பட்ட பொங்கலைக் கொண்டாடுவது கடமையல்லவா என்று ஒரு நாள் கந்தன் நினைத்தான். சென்ற ஆண்டில் கந்தன் நன்றாக உழைத்ததின் காரணமாக இந்த ஆண்டில் அவனது நிலம் நன்கு செழித்து வளர்ந்தது நெற்குவியலை ஈந்தது. கந்தன் நெல்லை அரிசியாக்கி வள்ளியிடம் கொடுத்தான். அத்துடன் புதுப்புது ஆடைகளையும், செலவுக்குப் பணத்தையும் கொடுத்து அவளைப்பார்த்து "வள்ளி, இன்று பொங்கல் விழாவல்லவா! இதனை கொண்டாடும் பொருட்டு நம் வீட்டைச் சுத்தமாக்கி சுண்ணாம்பு பூசி அழகுசெய்து விட்டேன் வேண்டியன செய்து. குறித்த நேரத்தில் பிரகாசமாகி உலகின் உயிரினங்களுக்கெல்லாம் உவகையூட்டும் சூரியனுக்குப் படைப்பாய் என் கண்ணே" என்றான் குறித்த நேரத்தில் எல்லாம் செய்யப்பட்டு படைக்கத்தயாரா யிருந்தன. கந்தன் கண்ட வள்ளி காதலரே! மேல் நாட்டினரும் இந்த அறுவடை விழாவை "Harvest Festival" என்ற பெயரில் கொண்டாடுகின்றனர் அன்றோ என்றாள். "ஆம்" என்றான். ஆனால் நான் செய்திருக்கும் பலகாரங்களும் பட்சணங்களும் அவர்கள் செய்வரோ? என்றாள். என்னென்ன செய்தாய் சொல்லாய் கிளியே என்றான். கிளி பேசத் தொடங்கியது. "சீரகச்சம்பாவைப்பொங்கலாக்கி நெய்யை இட்டு, சீனியையும் போட்டு அதோ வைத்துள்ளேன். பகலவனையே பார்த்து நிற்கும் கரும்பின் பக்கத்தில் மஞ்சளை வைத்து, வடை, தேங்காய், பழம் ஆகியவைகளை வைத்தேன். இன்னும் பூக்களை மாலையாக்கி படத்தின்மேல் தொங்கவிட்டேன். இதோ தேங்காய்; அதோர் பால்! இங்கெ வாழைக்கன்று! அங்கே புத்தாடை! இன்னும் எங்கே எதை நிரப்பவிலலை நான் ? என்றாள். அவன் சொன்னான், "கண்ணே! மேல் நாட்டார் எப்படி கொண்டாடுகின்றனரோ யானறியேன். நீ என்ன செய்யாது விட்டாயோ தெரி

யாது'' ப்படியாகக் கணவ ஜப் டலேவிடப் டப் பாஷணை செய்து பொங்கல் விழாவைத் தமிழர் டாடுவர்.

பொங்கலுக்கு முன் 'போகி' என்றொரு பகுத்தறிவுப் பண்டிகையன்று வீட்டில் உதவாது கிடக்கும் பொருள்களை யெடுத்து கொளுத்துவார்கள். மூன்றும் நாள் மாடுகளைக் குளிப்பாட்டி அதன் பாதங்களுக்கும் கொம்புகளுக்கும் வர்ணம் தீட்டி அதன் மேல் பட்டாடை போர்த்தி வீதி வழியே ஊர்வலமாகக்கொணர்வர். நான்காம் நாளன்று மக்கள் எல்லாம் புத்தாடை பூண்டு தம் தம் மனையை விட்டு வெளிச்சென்று மற்றவர்களைக் கண்டு, "தங்கள் வீட்டில் பால் பொங்கல் பொங்கிற்றோ'' என்று கேட்டு மகிழ்ந்து வாழ்த்துக்கூறுவர். இதற்குக் காணும்பொங்கல் என்று பெயர். இப்படிப் பல கருத்துக்களையும் ஒரே சமயத்தில் பரவச்செய்து பலருக்கும் வேலை கொடுத்து மூடக் கொள்கைகளை விரட்டியடித்து, மக்கள் "எல்லோரும் ஓர் குலம்'' ; எல்லோரும் ஓரினம்'' என்ற கருத்தைப் போதிப்பதுதான் **பொங்கல் விழா.** இக்காலத்தில் பொங்கல் விழாவை "**நன்றி விழா**'' என்று அழைக்கின்றனர் என்? தொழிலாளிகள் தங்களின் தொழிலின் மூலம் தம் தம் பொருள்களை கொடுத்திருக்கிறார்கள் பொங்கலைகொண்டாட-அவைகளை அனுபவிப்பவர் நன்றி தெரிவிக்கிறார்கள் அல்லவா ? பெயர் பொருத்தம் சரி தானே !

வையாவிக்கோப் பெரும்பேகன்

by

ஆல்பர்ட் தேவதாஸ் III-ம் வகுப்பு I-B பிரிவு

"தமிழ்வரம்பறுத்த தண்புனல் நன்னாட்டின்" பொற்காலம் சங்ககாலம் எனப்படும். அக்காலத்தில் அறத்தின் ஆட்சியும் அன்பின் அமைச்சும் ஒன்றாக இயைந்து பைந்தமிழ் நாட்டைப் "பாருக்குள்ளே நல்ல நாடு" என்று வேற்று நாட்டினர் போற்றும் வண்ணம் செய்தன. "வான்பொய்ப்பினும் தான் பொய்யாக் காவிரியும் வையை என்னும் பொய்யாக் குலக்கொடியும்" தண்டமிழ் நாட்டைப் பைந்தமிழ் நாடாக்கின முத்தமிழும் தழைத்தோங்கிய அக்காலத் தமிழகம் இங்ஙனம் ஊருண் கேணியாய்' நிழலில் நீளிடைத் தனி மரம்போல் உயர்ந்து பல் புகழுடன் விளங்கியது. பாநலம் மிக்க பாவலரும், பாடல் வல்ல பாணரும், கான மயிலை ஆட்டத்தில் விஞ்சிய விறலியரும் கவின்பெற ஆடிய இக்காலத்தில்தான் மலைக்கண் எழுந்த மாமதியம் போல்—இன்னார் இனியர் என்று கருதாது ஒப்ப ஒழுகும் மாரியைப்போல்—குறியெதிர்ப்பைநோக்காக் குணதிசைச் செல்வனை போன்றும் ஆங்காங்கே சில வள்ளல்கள் தோன்றி இரப்பவர் எவ்வம் நோக்கி அறம்பல செய்தனர். அவர்களுள் பைந்தமிழ் நாட்டின் சரிதையிலே பொன்னேட்டைத் தனதாக்கிக் கொண்ட வையம் புகழ் வையாவிக் கோப்பெரும் பேகனும் ஒருவனாவன்.

இவன் இயற்கை விளையாடும் நல்லூர் என்ற இன்ப ஊருக்குத் தலைவன். கொடைமடம் படுதலல்லாது படை மடத்தைக் கனவிலும் கருதாத—கண்டிராத காவலன். கண்ணகி என்னும் அரும் பெயர்ப் பாவைக்குக் கணவன்; பாணரையும் புலவரையும் மிகவிரும்பி அவர்தம் நட்பைப் பெற்றவன். வறுமை தங்கள் வீட்டில் அழிநடம் செய்த புலவர் பெருமக்கள் இவனின் வரம்பிலா கொடையினால் செல்வச் சீமான்களாயினர். இயற்கை அன்னையின் மடியிலே நாளும் தவழ்ந்த அவன் நாட்டையும் அரண்களையும் ஆடுமகள் குறுகினல்லது பீடுகெழு மன்னரால் குறுகவே முடியாது. தன் சீர்கெழு நாட்டை பாடிவரும் படித்துத்துறை போகிய பாவலர்க்கு இல்லையென்னாது ஈந்த காரணத்தால் கீழ்த் திசைச்செல்வனையும் தன் விழுமிய ஒளியால் விஞ்சி இருந்தான். இங்ஙனம் பழுமரம் தேடிச்செல்லும் பறவை போல் நாளும் புலவரும் பாணரும் அவன் நாளோலக்கம் நண்ணிக் கொடை இரந்து தம் சுற்றம் பேணி அம்மேலோன் புகழை, சோலையின் கண்ணே உள்ள மலர் மணத்தைச் சீரிளந்தென்றல் அள்ளிச்சென்று பரப்புமாறு போல் தமிழகமெங்கணும் சென்று பரப்பினர். இங்ஙனம் மக்களின் நல் அரவணைப்பிலே திளைத்த பேகனின் அருள் உள்ளம் எல்லையற்றுப் பரந்திருந்தது. அவனுடைய ஈர உள்ளம் தன்னையொத்த மாந்தர்தம் மாட்டு மட்டுமன்றி பறவை பாலும் சென்றது என்பதனை உலகோர் அனைவரும் உணரும் வண்ணம் அரிய செயல் ஒன்று நடந்தது.

கார்க்காலத்தில் ஒருநாள் மேகம் ஒன்று தன் பொறையைத் தாங்கமாட்டாது மழையைப் பெய்து மாநிலம் வளஞ்சுரக்கும் வண்ணம் அருளியது. அவனிடைய மலையகமெங்ஙனும் முரசுபோல் அருவி முழங்கியது. கானமெங்கும் முல்லைக்கொடிகள் முகையவிழ்ந்து மணம் வீசின. கானத்தின் கவின் நிறைந்த காட்சியையும், காற்றில் மிதந்து வந்த மலர் மணத்தையும் நுகர்ந்தவண்ணமே பேகன் சென்றுகொண்டிருந்தான். அப்போது கொண்டலைக் கண்ட தோகைமயில் ஒன்று தன் மாயிரும் தோகையிலுள்ள மழைத் துளிகள் சிதறும் வண்ணம் தோகை விரித்து நின்றது. அது கண்டான் பேகன்: அவன் கருணை உள்ளம் மணிநிற மஞ்ஞையின் செயலை மாறுபடக் கருதியது. மாரிக்காலத்து மழையைத் தாங்காது தான் அது நடுங்குகிறது என்று நினைத்தான். உடனே, அதன் துன்பம் துடைப்பான் வேண்டி தன் தோள்மீது போர்த்திருந்த பொன்னாடையை எடுத்து அதன் மீது போர்த்தான். பின் கானமயிலின் கடுங்குளிரைப் போக்கியதாக களிப்பு மிக அடைந்து தன் கோயில் புகுந்தான். இச்சீரிய செயலால் அடுபோர் பேகனின் இசை இந்நிலவுலகின் கண் எங்ஙனம் பரந்தது.

வளர்பிறை போல் வள்ளல் பேகனின் நல்லிசை நாளும் வளர்ந்ததோடன்றி முழுமதியின்

இடையே தோன்றும் களங்கம் போன்று அவன் வாழ்விலும் மாசேற்பட்டது. தன்மனைக்கிழத்தாகிய கண்ணகியைத் துறந்து காதற்கிழத்தி ஒருத்தியுடன் தான் பரிசில் நல்கும் கொடை மன்றத்தை மறந்திருந்தான். கணவனைப் பிரிந்த கண்ணகி இளங்கோவடிகள் தீட்டிய "நெஞ்சை அள்ளும்" சிலப்பதிகாரத்தின் கண்ணகியைப் போன்று புனையா ஓவியம் போல் பொலிவற்றிருந்தாள். பொற்பின் செல்வியாகிய சிலம்புக் கண்ணகிக்குக் கிட்டாத ஓர் அரிய வாய்ப்பு நல்லுளக் கண்ணகிக்குக் கிட்டியது. காதற் கொழுநனைப் பிரிந்த கண்ணகியின் துயரை நீக்கக் கோவலனிடம் யாரும் சென்று அறிவுரை கூறினார்கள் இல்லை. ஆனால் பேகனின் செயல் சீரியதன்று என்பதை அவனுக்கு நயமாக எடுத்துக்கூறி அவனை நன்னெறிப் படுத்த நாநலம் வாய்ந்த பாவலர் பலர் முன் வந்தனர். அன்னவருள் பரணர், கபிலர், அரிசில் கிழார், பெருங்குன்றூர் கிழார் போன்ற அன்பின் குன்றுகள் பேகனின் ஒழுகலாற்றை நெறிப்படுத்த அறவுரை கூறினர். இன்னவரின் வேண்டுகோள் என்னவாயிற்று என்பதை அறிய பாடல் ஒன்று தற்கால கிடைத்திலது எனினும் மடத்தகை மயில் குளிரால் நடுங்குமென்று அருள் செய்த அவன் தன்னுடைய இல்லாள் வருத்தங் கண்டும் அதனைக் களையாமலிருந்திருக்கமாட்டான் என்று துணிந்துக்கூறலாம். அருளுடைய அவன் நெஞ்சம் நாவலர் மொழிப்படி நடந்து உலகின்பம் துய்க்கவே ஒருப்பட்டிருக்கும். பிரிவுத் துயரால் வாடிய கண்ணகியின் மெலிந்த தோள்கள் பேகனின் கூட்டுறவால் மீண்டும் பூரித்திருக்கும்; துன்பக்கண்ணீர் சிந்திய அவள் மையுண்ட மதர்க் கண்கள் இன்பக்கண்ணீரால் ஒளிமிகுந்து விளங்கி இருக்கும். நெய்யும் பூவும் மறந்த கூந்தலிலே அகிற்புகையும் கலவையும் புதுமலரும் மணம் பரப்பி இருக்கும். இவ்வனைத்திற்கும் மேலாக அறம் வென்று தீமை தோல்வியடைந்திருக்கும். இவ்வரிய செயலைச் செய்து முடித்த அரும்புலவரே அறச்செம்மல்களாவர். வாழ்க அன்னவரின் ஈடு இணையிலாப் பெருவாழ்வு!

సెలవులు

by

M. RAGHUNATHA, II CLASS.

[గత సంవత్సరము కళాశాల లలితకళాసమితి యాధ్వర్యమున జరిగిన తెలుఁగు ఏకాంకనాటికల పోటీలోఁ ప్రథమ బహుమతి నందిన నాటిక.]

'సెలవులు' అను నాటకము విశ్వకవి శ్రీ రవీంద్రనాథ టాగూరుగారు రచించిన కథలలోని 'జన్మస్థానమునకు తిరిగిపోవుట' (Home coming) అను నొకకథను ఆధారంగా తీసికొని వ్రాయబడినది. కలకత్తాకు సమీపములో ఒక గ్రామము ఉంటుంది. ఆ గ్రామములో ఒక వితంతు తన యిద్దరితనయులతో కాలక్షేపం చేస్తూ ఉంటుంది. పెద్దకొడుకుపటీకునిఅల్లర్లను సహింపజాలక చాల ఇబ్బందులు పడుతూఉంటుంది. ఆసమయములో ఆమె సోదరుడక్కడికి వచ్చి తాను పటీకుని కలకత్తా తీసికెళ్ళి చదివిస్తానంటాడు. పటీకుడు కలకత్తావంటి మహానగరంలోచదువుకొంటానికి చాల సంతోషిస్తాడు. మామతో కలకత్తా చేరుకొంటాడు. జన్మభూమిని వదలి ఆ వాతావరణములో నివసించుట నరకమని తెలుసుకోలేక పోతాడు. మొదట్లో ఇంట్లో అత్తపెట్టే కష్టాలకు, పాఠశాలలో పంతుళ్ళిచ్చే శిక్షలను అనుభవిస్తూ ఉంటూ స్వగ్రామం, తన తల్లిని స్నేహితులను వదలి ఎందుకొచ్చామా అని దుఃఖిస్తాడు. పాపం పల్లెటూరిలో పుట్టి పెరిగిన అబ్బాయి ఆ పట్టణపు చదువులకు, ఆటలకు అలవాటు పడలేక అందరు పిల్లలచే నీచంగా చూడబడుతాడు. రాను రాను ఆ నగరజీవితమే నరకవాసమని తలస్తూ తనగ్రామానికెప్పుడు పోదామా అని రానున్న సెలవులకు నిరీక్షిస్తూ ఉంటాడు. రాను రాను వాని అత్త చాల నీచంగా చూస్తూ ఉంటే ఆ తపోరు పడలేక సంతోషమనే దాన్నే జీర్ణించుకొని, తన యిల్లు, తన తల్లి, తన గ్రామాన్ని తలచుకొంటూ కృంగి కృశించి ఆ జీవితానికేభయపడి బెంగపడి చనిపోతాడు. పాపము! తా నిన్నాళ్ళు ఏ సెలవులకై కాచుకొని ఎదురుచూశాడో ఆ శెలవుదినం ఆ నాటితో ప్రారంభమై పోతుంది. అప్పట్నుంచి అవే దీర్ఘ కాలపు తరుగని సెలవు లయిపోతాయి ఆ బాలునికి.

పాత్రలు :

పటీకుడు : కథానాయకుడు.
మాఘుడు : పటీకుని సోదరుడు.
కామేశ్వరమ్మ : పటీకుని తల్లి (వితంతువు)
రమేశులాలు : పటీకుని మేనమామ.
జానకి : రమేశులాల్ గారి భార్య.
అప్పన్న : నౌకరు.

పై వారేకాక ఇంకా కొంతమంది కూడ వస్తారు.

1 వ రంగము

(నదీప్రదేశంలో పడవలు, తెరచాప కొయ్యలు చిందర వందరగా పడివుంటాయి. కొందరు పిల్లలు ఆపడవల్లోను, పడవసందుల్లోను దాక్కొంటారు. మాఘుడు తెరచాప కొయ్యమీద కూర్చొని యోచిస్తూవుంటాడు. పటీకుడు పాటపాడుతూ ఉషారుగ ప్రవేశిస్తాడు)

పటీకుడు: అంతా మాయయేనా జగమంతా మాయయేనా. (ఆగి) ఒరేయి ఎక్కడున్నారా అందరూ. అరె నిజంగా మాయ లాగున్నదే. ఇంతసేపూ దూరనుంచి పిల్లల అరుపులు విన్నాను. తీరాదగ్గరకొస్తే ఒక్కరు కనబడరే. ఈ రోజు ఆదివారంకదా! ఆరుగంటలకే యిక్కడికొచ్చి చేరుకొంటామన్న వెధవ లింకారా రేదే! ఎండకూడ బాగా వచ్చేసింది. ఇంకా వచ్చినట్లు .లేదు వెధవలు.

మ్యావ్, మ్యావ్ మని పడవసందుల్లోంచి శబ్దం వినబడుతుంది.

పటీకుడు : (పడవలవైపు చూచి) అరిపిడుగుల్లారా యిక్కడ దాక్కొన్నారూ! నన్నే మోసం చేశారే!

పిల్లలందరూ బిలబిలమని బయటపడుతారు.

1. బాలుడు : ఒరేయి మేమంతా యిక్కడికొచ్చి అర్ధగంటసేపయి పోయిందిరా. నీ కోసమే ఎదురు చూస్తున్నాము.

2. వాడు : నీవొచ్చేది దూరనుంచి చూచి ఏమారుద్దాం అని అలా దాక్కున్నాం గమ్మత్తుకి.

పటీకుడు : సరేలేరా ఆ మాటలలాఉంచి మన ఆటలసంగతి ఆలోచించండ్రా ముందు.

3. వ బాలుడు : అవున్రా. అప్పుడే చాల పొద్దు పోయింది. అసలీవాళ ఆదివారంగా. అన్ని ఆటలు ఆడుకుందాం.

4. బాలుడు: మొదట్లో దాగుడు మూతలాడుకొందాం. తరువాత అన్నీ ఒకటైన తరువాతొకటి ఆడుకొందాం లేరా.

పటీకుడు : ఏడవలేకపోయారు. ఛా దాగుడుమూతలేమిట్రా గీగుడుమూతలు. అవన్నీ ఆడపిల్లలాడే ఆటలు ఛూ సిగ్గులేదు. ఆడముండల్లా ఆలా ఎగరటానికి.

మాఘుడు: (తెరచాప కొయ్యమీద కూర్చొని) సిగ్గట సిగ్గు. అబ్బ ఆలేంది మనకేనట. అసలు వాడికుందీ సిగ్గు.

పటీకుడు : అప్పుడే హాజరయ్యావు యింటినుండి. నాతో తెల్లార్లేచి దెబ్బలు తినాలుందని కదూ! ఒరేయి జాగ్రత్త. వీపు చీల్చి పేగులు బయటికి లాగుతా! వొళ్లు దగ్గరుంచుకొని మాట్లాడు. ఇష్టంవుంటే మాతో ఆడుకో. లేక పోతే నోరు మూసుకొని యింటికి ఫో. అంతే.

మాఘుడు : అది నీవేం చెప్పక్కర్లేదులే.

పటీకుడు : అయితే నాజోలి కెందుకు రావాలి. నోరు కుక్కుకొని ఊరికే ఎందుకు పండిండ్రాదూ!

మాఘుడు : నువ్వెందు కనాలీ సిగ్గు లేదనీ.

పటీకుడు : అది నా యిష్టం. నిన్నొక్కణ్ణి మాత్రం అన్లేదే. నీతోబాటు అందర్నీకూడా అన్నానూ. అంతే.

మాఘుడు : నేనుకూడా నిన్నేమీ అన్లే. అంతే.

పటీకుడు : ఆరి వెధవా. మాటకు మాట బాగా వాదించేందుకు నేర్చుకొన్నావే పెద్ద మొగోడికి మాదిరే.

మాఘుడు : అబ్బ పెద్ద మహా మగవాడ్రా వీడూ!

పటీకుడు : నోరుముయి వెధవా. పళ్లు రాలగొడ్తా. ఇక్కడికొచ్చిందిగాక నన్ను పైగ నానా మాటలంటావు. పెద్దవాణ్ణి అన్ననే అని కొంచమైన మర్యాదక్కర్లా (కొంతసేపాగి) అనవసరంగా వాగి చేతులు చేసికోనివ్వకు.

మాఘుడు : ఈ మొఖానికి పెద్దరికం ఒకటి తక్కువా? దీనికీ పెద్దమనిషిని గౌరవించాలట. ఇంట్లో హోంవర్కు చేసుకోవాలని చెప్పి తెల్లారిందో లేదో చక్కా బయల్దేరి వచ్చేశాడు ఆట్టానిక్కి. ఈ దొంగ పెద్దమనిషిని మర్యాదగ చూడటం పాపం.

పటీకుడు మాఘుని సమీపించి ఛళ్, ఛళ్ మని రెండు చెంపలు వాయిస్తాడు.

మాఘుడు : అమ్మ బాబోయి, చంపేశాడ్రా దేముడోయి.

పటీకుడు : ఇంకపో వెధవ! ఇక్కడ నిలబడ్డావంటే బ్రతకవు జాగ్రత్త.

మాఘుడు : ఊ ఊ (ఏడుస్తూ) నేనెందుకు పోతా. నే నిక్కడే కూచుంటా. నా యిష్టం. నే నిక్కడే ఉంటా. ఏం చేస్తావో చెయి చూస్తా. (కూర్చొంటాడు దూలం మీద నే)

పటీకుడు: ఒరేయి అందరూ చేరి వాడు కూచున్న దూలాన్ని దొర్లించండ్రా. వెధవదొర్లుతాడు దొంతర్లాగా.

పిల్లలందరూ దూలాన్ని దొర్లిస్తారు. మాఘుడు దూలం పై నుంచి క్రిందికి దొర్లి ఏడుస్తూ చొక్కాలాగు దులుపుకొంటాడు.

మాఘుడు : ఉండండి వెధవల్లారా రేపు బడికిరారూ? వీడితోచేరి వీడి మాట విని మీరుకూడా చెడిపోతున్నారు! రండి రండి. రేపుబడికి రండి. అయ్యవారిదగ్గర మీకుపండగవుతుంది లెండి (పటీకుని చూచి) తిండికి యింటికిరావూ అమ్మతో చెప్పి డొక్కలు రెండూ చీల్పిస్తాగా.

మాఘుడు నిష్క్రమించును.

పటీకుడు : చచ్చాడు. వెధవ ఫీడ వదలింది. రాండ్రా కొంతసేపు నదిలోబడి ఈతాడుదాం. తరువాతన్నీ ఆటలాడుకొందాం.

ఇంతలో ఒక పెద్దమనిషి నలభై ఏండ్లుంటుంది. నరిసినతల. సంచి నొకదాన్ని చేతబట్టుకొని ప్రవేశిస్తాడు.

పెద్దమనిషి: నాయనా! చక్రవర్తులవారిల్లెక్కడుందో కాస్త చూపించవూ బాబూ.

పటీకుడు : అక్కడుంది. పో

పెద్దమనిషి: ఎక్కడుంది నాయనా? అక్కడనిఅంటే.

పటీకుడు : ఎక్కడుందో నాకు తెలియదు. కావలిస్తే వెళ్లి వెతుక్కొని కనుక్కో ఫో.

పెద్దమనిషి : సరేలే నాయనా! ఎందుకు నీకింత శ్రమ? నేనే వెళ్లి వెతుక్కుంటాలే?

ఆ వచ్చిన మనిషి ఒకవైపుకు వెళ్లిపోవును.

ఇంతలో పటీకు బాబుగారూ! పటీకు బాబుగారూ! అని అప్పన్న పటీకుని నౌకరు ప్రవేశించును.

పటీకుడు : అమ్మ చచ్చాన్రా మా అప్పన్నే! వచ్చాడూ! ఇంటికి పిలుచుకోపో వచ్చాడు. పోతే నాకేమో జరుగుతుంది విందీవేళ అమ్మదగ్గర.

అప్పన్న : (పటీకుని సమీపించి) రండి బాబు, రండి, ఇంటికిరండి. అమ్మగారు పిలుస్తున్నారు. తొందరగా రావాలంట.

పటీకుడు : నే రాను పో

అప్పన్న : రారూ? ఎందుకు రారూ?

పటీకుడు : ఎందుకు రారూ! నీ వెవరు అడగటానికి ? నాయిష్టం నే రానుపో.

అప్పన్న: అయితే సరేలెండి. బాబుగారు రారట అనీ మీ అమ్మగారితో చెప్పుతాలెండి.

పటీకుడు: చెప్పుకోఫో. నాకేం భయం లేదు.

అప్పన్న: సరే మీ యిష్టం. పోతున్నాన్లే.

అని రెండడుగులు ముందుకేసి గబుక్కున వచ్చి పటీకుని రెట్టలు రెండూ పట్టుకుంటాడు.

పటీకుడు: విడు అప్పన్నా! నన్ను వదలు. నా చేతు లెందుకు పట్టుకొంటావు.

అందరు పిల్లలు ఆశ్చర్యంగా చూస్తారు.

అప్పన్న: అబ్బ చిక్కింది పులి. వదలిపెడ్తే దొరుకుతుందా! బాబుగారూ! ఎట్లఅయినా పట్టన్నా ఈడ్చుకో రమ్మన్నారు అమ్మగారు. పదండి పదండి.

అప్పన్న పటీకుని లాక్కొని వెళ్లిపోవును.

ఒక బాలుడు: అరేయి ఈవాళందరూ ఎవరి మొహం చూచి లేచామోరా. ఇంకా ఇక్కడేఉంటేమనక్కూడా ఏం జరుగుతుందో? పదండ్రా ఇళ్లకు.

అందరు: నిజమేరా.

పిల్లలందరు నిష్క్రమిస్తారు.

తెర

2 వ రంగము

(పటీకునిల్లు. మాఘు డొకప్రక్కన ఏడ్చి ఏడ్చి వెక్కిళ్లు విడుస్తూ నిలబడి ఉంటాడు. కామేశ్వరమ్మ మాఘుని ప్రక్కన నిలబడి ఉంటుంది)

కామేశ్వరమ్మ: పోనీలే నాయనా! వాడు కొంపకు రానీ. ఏడవకు వాడిపని పట్తాగా.

అని ముంగురులను పైకిదువ్వి బుజ్జగిస్తుంది. ఇంతలో అప్పన్న పటీకుని లాక్కొని వస్తాడు.

కామేశ్వ: వచ్చావు దరిద్రం పీనుగా! మళ్లీ తమ్ముణ్ణెందుకలాకొట్టావు. చూడు బుగ్గలేలా కందిపోయాయో. వీపు చూడు ఏలా గీక్కుపోయిందో? తెల్లారిందో లేదో అప్పుడే ప్రారంభించావూ నీ ఒడు దుడుకుతనాలు? ఎందుకు వాణ్ణాలా తన్నావు చెప్పు.

పటీకుడు: (మౌనంగా నిలబడుతాడు)

కామేశ్వ: ఏం ముద్దుస్వరూపమా! బెల్లంకొట్టినరాతిలా అలా నిలబడుతావేం.

పటీకుడు: లేదమ్మా.

కామేశ్వ: ఏంలేదు నీ బొంద.

పటీకుడు: అది కాదమ్మా, తెల్లారినప్పట్నుంచితమ్ముణ్ణి తాకనైనా లేదు. అసలు నేను వాణ్ణి చూడ్డంకూడ చూడలేదు. తెల్లార్తోనో నీతో చెప్పి హోంవర్కు వేసుకోవాలని చెప్పి నా స్నేహితునింటి కెళ్ళానా. ఇంతసేపూ అక్కడే ఉండి యిప్పుడింటి కొస్తుంటే ఊరకనే నాకెదురై నన్నిక్కడికి లాక్కొచ్చేడే! దేవునితోడు తమ్ముణ్ణి నేను కొట్టనేలేదే. వాడూరికే నామీద చాడీలు చెప్తున్నాడే!

మాఘుడు: ఇంతసేపు నదొడ్డునే ఆడుకుంటూఉన్నాడే. అన్ని అబద్ధాలే అమ్మా! అన్నమాటలు నమ్మకే. నన్నక్కడేనే వాడు కొట్టిందీ.

అప్పన్న: నిజంగానండి అమ్మగారూ, పటీకుబాబుగారొట్టి పచ్చి అబద్ధాలాడుతుండారండి. నేను కూడ నదికాడుంటే చూచి ఇక్కడికి లాక్కొచ్చా. మొదట్లో రమ్మంటే రాలేదండీ. అందుకనే రెట్టలుబట్టి లాక్కొచ్చేశా.

కామేశ్వ: ఆరిదున్నపోతా! ఇంతలోనే యిన్ని అబద్ధాలాడేందుకు నేర్చుకొన్నావు? ఇట్లా అయితే నేనెట్లారా నీతో చచ్చేది, వస్తూవస్తూ రాజుగారి గుఱ్ఱంగాడిదయినట్లు నీ చేష్టలు మితిమీరిపోయి హద్దూపద్దూ లేకపోతూందే! నీ పూరకే వాణ్ణి బ్రతుక నిచ్చేటట్లు లేదే? ఎప్పుడో ఒకప్పుడు వాణ్ణే చెట్టుమీద నుంచైనా పడేసి లేక ఏ గుంటలోనన్న త్రోసి వాడిప్రాణాలు కాస్తా తోసేలాగున్నావే, అబ్బ నీతోనే పడలేనురా తండ్రీ. నీ వే అండమాను దీవుల్లో ఉంటేనో బాగుండేది. ఇంట్లో పిల్లి బయట పులిలాగ తయారవుతున్నావు. నీవు నీ స్నేహితులూ, హనుమంతుని ఆటలోకోతుల్లాగా తయారై మొన్న రెడ్డోరితోటంతా నాశనంచేశారట. వాళ్లుమంచివాళ్లు గాబట్టి సరిపోయింది. నాలుగు మందలించైనా ఊరికే వదలారు. ఇంట్లోరంపే ఊళ్ళోరంపే. ఎప్పుడు బడికి రోకరానే! పొట్ట చీలిస్తే అక్షరం బయటపడదు. ఛా వెధవా! నీ నుంచి చూడు నాకెంత అప్రతిష్ఠ. థూ. ఈ బ్రతుకు బ్రతకటంకంటే ఎక్కడన్నపడి చావరాదూ. ఆ నువ్వెందుకు చావాలి మధ్య. నిన్ను చూడలేక నేనే ఎక్కడన్నాపోయి చావాలి. మీ నాయనతోపాటు నన్నూ ఆ భగవంతుడు తీసుకొని పోయుంటే బాగా ఉండేది.

'ఛా ఛ ఏంమాటలమ్మా అవీ' అని పటీకుడు నదీ ప్రాంతంలో చూసిన పెద్దమనిషి లోపలకొస్తాడు. పటీకుడు ఆశ్చర్యంగా చూస్తాడు. కామేశ్వరమ్మకూడా ఆయన్ను తెలియనట్లు చూసి ఎవరాఅని మరుక్కుపోతుంది.

పెద్దమనిషి: ఎందుకమ్మా అలాచూస్తావు. నేనే మీ అన్నను రమేశుని. నన్నప్పుడే మరచిపోయావా.

కామేశ్వ: (ఆశ్చర్యంగా) రమేశన్నయ్యవా! రా అన్నయ్యా. లోపలికి రా. ఎన్నాళ్ళయిందీ నిన్ను చూసి. (నమస్కారం చేస్తుంది) ఎన్నాళ్ళకొచ్చావ్.

కామే: ఓరేయి పటీకూ, మాఘూ మీ మామయ్యరా. చూడండీ నమస్కారం చెయ్యండి.

మాఘుడు పటీకుడు యిద్దరు నమస్కారంచేస్తారు.

రమేశు : ఆరివెధవా నీవేనట్రా అక్కడ కనబడింది. ఇల్లెక్కడంటే నాకు తెలియదన్నావే. పోనీలే తరువాత కష్టపడి వెతుక్కుంటు వచ్చా నేనే ఎట్లాగో.

కామేశ్వ : అమ్మ వెధవా నీకే యింటికిదారి చూపమంటే తెలియదన్నాడు. ఎంత పొగరు. ఎంత మదం ఎంత గర్వం. ఛీ నీచుడా! నీ వీరియింట్లో ఎట్లారా పుట్టావు, నా కడుపులో ఎందుకురా జన్మించావు. అమృతభాండంలో విషబిందువులా ?

రమేశు : ఛా అలా అనకూడదమ్మా ! నే ఎవరయింది వాడికి మొదట్లోనే తెలిసుంటే నన్ను లక్షణంగా సంతోషంతో ఇంట్లోకి తీసుకొచ్చి దిగబెట్టేవాడే! పాపం నేను వాడి మామని మొదట్లో ఎలా తెలుసు. నేను వాణ్ణి చూసి ఏడేండ్లయింది. పాపం నన్నువాడికి తెలియదు. నేను వాడికి తెలియదు. యిప్పు దేముందిలే. వచ్చానుగా యింటికి పోన్లే. సరే కాని రండి బాబురండి దగ్గరకురండీ ఏంచదువుతున్నారు నాయనా యిద్దరూ.

పటీకుడు మాఘుడు దగ్గరకొస్తారు.

ప : క్షమించు మామయ్యా.

రమేశు : ఛా క్షమార్పణెందుకూ ఆ మాత్రానికే. ఏమంత మహాతప్పు చేశావనీ. పోనీలే నాయనా ఏం చదువుతున్నావు నీవు ?

కామేశ్వరి : ఏం చదువులే అన్నయ్యా వాడిశ్రాద్ధం. వాడికొక చదువుకూడానా. గాడిదకొచ్చినట్లు పద్నాల్గేళ్లు. చిన్నవాడే వీడికంటె మేలు. ఘట్టుఘోరం ఏడుస్తున్నాడు వెధవ. రెండో ఏడు. వీణ్ణి తలిస్తేచాలు కడుపు మండిపోతుందన్నయ్యా.

రమేశు : ఛా అలా అనకుతల్లీ. ధరణిపండాలి దరిద్రం తీరాలి అంతేగా వీ డొక నాటికి మంచివాడుగాకపోడు.

కామేశ్వ : ఇంక వీడేమి వృద్ధికొస్తాడన్నయ్యా మీ బావ పోయిన తరువాత ఈ నాల్గు సంవత్సరాలనుండి వీడితో ఏగలేక అల్లాడిపోతున్నాను.

రమేశు : అవును, తల్లీ, అవును, యింట్లో ఒక మగదిక్కుంటే ఇన్ని యిబ్బందులుండవు. పాపం బావగారు పోయి నాల్గేళ్ళయింది. ా వువా ర్త వినికూడ అంతదూరాన్నుంచి రాలేకపోయాను. పాడు వ్యాపారాలు పదేళ్లనుంచీ రంగూన్‌లోనే. అంత దూరనుంచి అప్పుడిక్కడికి రాలేకపోయాను. ఇప్పుడంటే కలకత్తా వచ్చాను కాబట్టి యిప్పటికైన వచ్చా నిన్నూ బిడ్డల్ని చూచిపోదామని.

కామేశ్వ : అయితే అన్నయ్యా నువ్వు కలకత్తాలో ఉంటున్నావా.

రమేశు : అవును తల్లీ ! అవును దగ్గర్లో సంవత్సర్నుంచి ఉన్నా కాబట్టే ఇంతకాలానికన్నా వచ్చా.

కామేశ్వ : వదినా బిడ్డలు కులాసాయేనా ! ఇంతకు నీ కెంతమంది పిల్లలూ.

రమేశు: ఆ ఎంతమందమ్మా ! ఒక్కగా నొక్క నలుసు మగపిల్లాడులే. కృష్ణుడని పేరు. వాడితోపాటు మన పటీకూడ ఉండి చదువుకుంటే బాగుంటుంది. నాతో వీణ్ణి పంపుతల్లీ! నేను చదివించి వీణ్ణి సన్మార్గంలో సంచరింపచేస్తా, ఏమంటావు.

కామే : అంతకంటే నాకేం కావాలన్నయ్యా అదే పదివేలు, వీడితో రోజూ పడలేక అల్లాడిపోతున్నా అక్కడన్నా నాల్గుముక్కలు నేర్చుకొని బాగా వృద్ధికొస్తే నాకేం కావాలి. వాడికయ్యే ఖర్చులు కూడ పంపిస్తాలే.

రమేశు : సరేలే మహా ఖర్చులు. వాడికయే ఖర్చు నే చేయలేనా తల్లీ ఆ మాత్రానికి నీవు పంపించాలా అయితే ఓరేయ్ పటీకూ, నాతో కలకత్తావచ్చి చదువుకుంటావు గదా!

పటీకుడు : (సంతోషంతో ఎగిరి గంతేస్తాడు) తప్పకుండా మామయ్యా. నే కలకత్తా వచ్చి బాగా చదువుకొని మంచి పెద్ద గొప్ప ఉద్యోగం చేస్తా.

కామేశ్వ : అబ్బ! నాబాబు నా చిట్టితండ్రి. ఎంత మంచి మాటన్నావురా నాతండ్రీ. ఇంకనీవు పోతే నే నెలారా ఉండేది. ఎంతయినా! కొట్టినా తిట్టినా నీవు నాకు కొడుకువే గదూ మామయ్యతో కలకత్తా వెళ్లి చదువుకొంటావు గదూ.

పటీకుడు : అయితే మామయ్యా మన ప్రయాణం ఎప్పుడు మామయ్యా.

రమేశు : ఎల్లుండే.

కామే : ఏం అన్నయ్యా అంత తొందర. రాగా రాగా పదేళ్లకొచ్చావు. నాల్గురోజులన్నా లేక అప్పుడే పోతానంటావు. సరేలే వాడి మాటలకేం అప్పుడే తొందరచేస్తున్నాడు నిన్ను. సరే అన్నయ్యా భోజనానికి పొద్దుపోతుంది లే స్నానంచేద్దువుగాని. నీ గట్టిగా ఒరేయి అప్పిగా అప్పిగా నీళ్లర్లో నీళ్లుతోడి సిద్ధంచేయరా.

దూరంనుంచి సరే అమ్మగారు అనే గొంతు వినబడుతుంది.

కామే : లేయి అన్నయ్యా స్నానంచేసి వద్దువుగాని నే భోజనానికి సిద్ధపరుస్తా.

(కామేశ్వరమ్మ వంటింట్లోకి నిష్క్రమించును)

(రమేశులాలు, చొక్కావిప్పి టవలు భుజానికేసి ఇంకోవైపుకు పోతాడు)

పటీకుడు : ఒరేయి మాఘుడూ నామీద కోపమా తమ్ముడూ నే కొట్టిందానికి

మాఘుడు: నాకేం కోపంలేదన్నా

పటీకుడు : తమ్ముడూ యిలా చూడు నే కలకత్తా వెళ్తున్నాను. ఇంక అమ్మకు నీవేగా తోడు. అమ్మనేమి వేధించక బాగా చూస్తావుకదు. నే చదువుకొని ఇక్కడికి

సెలవుల్లో మళ్లీ వస్తానుగా. నే వచ్చేటప్పుడు నీకు రంగు రంగు బొమ్మలు, మంచిమంచి వింతైన వస్తువులు నీకు కావలసినవన్నీ తీసుకొస్తాలే. ఏం చూడు ఇక నా పెట్లో ఉండే గోలీలు, బొంగరాలు, దారపుండలు, రంగు కాయితాలు, గాలీపటాలు బొమ్మలు అన్నీ నీవే తీసుకొని ఆడుకో.

మాఘుడు : నిజంగా అన్నయ్యా.

పటీకుడు : ఊ నిజంగానే నే కలకత్తా వెళ్తున్నాగా నా కెందుకింక? అవి అన్నీ నీకేగా. నే పోయి మన స్నేహితులతో అంతా మామామయ్యతో చదువుకొందుకు కలకత్తా వెళ్తున్నా అని చెప్పొస్తా.

పటీకు పరుగెత్తుతాడు వీధిలోనికి.

తెర

3 వ రంగము

(కలకత్తానగరంలో రమేశులాలుగారిల్లు. పెద్దగది. ఒకవైపున ఒక పట్టెమంచం దానిమీద మెత్తపరచి ఉంటుంది. మంచంమీదమాత్రం రమేశులాలుగారి పుత్రుడు కృష్ణ కూచొని చదువుతుంటాడు. మంచానికి ప్రక్కగా మూలన పటీకుడు పుస్తకం చేతులో పట్టుకొని వుంటాడు. పటీకప్పుడే కలకత్తాచేరి కొన్ని నెలలు పైగ గడిచిపోయి యుంటుంది. మొట్టమొదటి రెండురంగాల్లో వలె కాక చాల మారిపోయి యుంటుంది. ఏదో బెంగగా ఆలోచిస్తున్నట్లు కనబడుతాడు. ముఖం విచారిస్తున్నట్లు కనబడుతుంది. చాల మనిషి తీసిపోయి చిక్కిపోయినట్లుంటాడు)

ఒరేయి పటీకా, కృష్ణా,ఎక్కడున్నార్రా అని జానకి, రమేశులాలుగారి భార్య ప్రవేశిస్తుంది.

జానకి : ఆరి మొద్దు వెధవా అంతసేపట్నుంచి గొంతు చించుకుంటున్నా వినటంలా! పాపం ఎందుకు వినబడుతుంది. ఎప్పుడూ వాడూరిమీద కలవరమే. వచ్చినప్పట్నుంచి ఊరేగాల, ఊరేగాలని ఊబ్బూతలూగుతున్నాడాయె. దరిద్రం పీడ అప్పుడే వాళ్ల ఊరికేగిపోయుంటే హాయిగా ఉండేది. ఇంతకు ఏం లాభం. వాడు పోవాలంటుంటే వాణ్ణి వదిల్తేగా, దేవుడు వరమిచ్చినా! పూజారి వరమివ్వద్దూ. అన్నట్లు ఈయనొకాయన ఉండే ఒక్క కొడుకూ చాల్లేదని చెల్లెలి కొడుకును కూడ ఒకణ్ణి యింట్లో చేర్చి ఆ వున్నవాని మతికాస్తా చెడగొట్టటానికి. అసలు నా సంసారమే నే ఈదలేక అల్లాడిపోతుంటే వీడొకడు దాపరించాడు కొంపమీదికి. ప్రతిరోజు నీతో ఏగలేక పల్లెటూరి వెధవా ఏం జేస్తున్నావక్కడ.

పటీకుడు : చదువుకొంటున్నానత్తయ్యా.

జానకి: ఏం చదువు నీ శ్రాద్ధం. ఎప్పుడూ ఆ మూల కూచోని చదవకపోతే వెలుగున్నచోట చావరాదూ, ఎక్కడున్నావే కంబళీ అంటే వేసినచోటే ఉన్నానే వెంగళీ అని ఎప్పుడూ ఆమూలే నీకు స్థానమైపోయిందే. ఏదైన దొంగిలించి,దొంగిలించి ఆమూలబెట్టి బాగా తినొచ్చుగా. అందుకని అట్టే అక్కడే అట్టిపెట్టుకుంటావు. ఇంతకూ అక్కడేం చేస్తున్నావు.

పటీకుడు : చదువుకుంటానని చెప్తినిగద త్తయ్యా.

జానకి: ఆరి వెధవముండా అప్పుడే వాదిస్తున్నావా. మరచిపోయి రెండోసారడిగితే ఇంతకూ నీకేం పెద్దతనం వచ్చింది అప్పుడే పదిహేనేళ్లొచ్చాయోతీరా పెద్దమనిషిమాదిరే వాగుతావే.

ఇంతకూ నేనేమని అడిగింది? ఏపని చేయక తెల్లార్లేచి ఆలా చదువుకూచొంటే నీ స్నానాలు గీనాలు చేయించటానికెవడు వచ్చిచేస్తాడు మీఅబ్బ. తెల్లార్లేవంగానే మహా చదివిపారేశేవాళ్ళాగా ఓపనీ చెప్పినప్పుడింకో పనిచేస్తా అసలు నిన్నెవడు చదవమనిచెప్పింది. వచ్చి లేచి స్నానకెళ్లి ఛావ్.

పటీకుడు : పరీక్షలు యింకానెలే ఉందత్తయ్యా బాగా చదువుకోవాలి.

జానకి : అబ్బ మహా చదివి వుద్ధరించావు. ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికెక్కుతుందా అన్నట్లు అసలే మొద్దువెధవవి పల్లెటూరివాడివి. ఏదో మీ మామయ్య యిక్కడికి లాక్కొస్తే వచ్చావు. మొక్కై వంగని దిమ్మానై మాత్రం వంగుతుందా అన్నట్లు చదువనేదేమిటో తెలియనివెధవవు నీకు పరీక్షలు కావలిసొచ్చింది. ఆ పరీక్షలో నెగ్గి ప్యాసవుతావు. లేయి లెయి మహా చదివి ఏడ్చావు కాని స్నానం చేసిరా.

జా : అప్పట్నుంచి కొట్టుకుంటున్నాను చెప్పావు కావుకదూ పసిపిల్లాడిలాగ ఏమి అర్థంకానట్టు రెండు మూడు సార్లడిగానే స్నానంచేశానని జవాబు చెప్పావు. గడ్డాలుమీసాలు వచ్చినా ఇంకా చిన్నిపాపవే మాట్లాడ్డానికి రాదుగా స్నానంచేశావా, స్నానంచేశావా అని రెండుసార్లడిగినా జవా బిప్పటివరకూ యిచ్చావుగావూ ప్రసంగాలువేరే ధోరణిలో మార్పించావు. స్నానంచేశానని చెప్తి వేనీళ్ళుచేశావ్, చన్నీళ్ళు చేశావ్ అని అడుగుతానుగదు అందుకు ఈవాళకూడ ఉండేవేణ్ణీళ్ళంతా చేశావా? ఉండే వేణ్ణీళ్ళంతా నాశనంచేస్తే మళ్ళీ కాచటానికి ఇంట్లో నౌకర్లెవరూ కుదర్చలామీవాళ్ళు. పెట్టుకునేందుకు డబ్బేమి మూటలు మూటలుగాకూడ పంపించలా!

పటీకుడు: చన్నీళ్ళే చేశానత్తయ్యా బావిదగ్గర తోడి పోసుకొన్నాను.

జానకి : ఇంట్లో చెట్టంతమనిషిని నేనున్నానే నన్ను మాత్రం అడిగిచేస్తే నీగంటరిగిపోతుందా. అందుకు నేనే మొత్తుకోవటం ఏపనీ నాతో చెప్పిచెయ్యమని బావి దగ్గరకెళ్ళి మునిగొచ్చావే అట్లే ఒకేసారి నీళ్ళుతోడి

గ్రమ్మలు రెండూ నింపి రావాలని నే వేరే ఒకసారి చెప్పి చేయిచ్చాలా.

పటీకుడు: మామయ్యా ఏంపని చేయొద్దనీ చాలాసార్లు చీవాట్లు పెట్టేడు. బాగా చదవాలన్నాడ త్తయ్యా. అసలు నాకివ్వాళ తలనొప్పి జ్వరంవచ్చేలాగుంది బాధగ ఉంద త్తయ్యా. ఏపని చెయ్యలేకపోతున్నా.

(రమేశువచ్చి చాటున నిలచి సంభాషణ మెల్లగా వింటూ ఉంటాడు).

జానకి: మీ మామయ్యకేం బాగా చెప్తాడు యుక్తులు. నీవు బాగానేర్చావు జిత్తులు. పాపం తలనొప్పి జ్వరంవచ్చేలాగున్న దన్నావుగా, ఆ నెపంబెట్టి బడెగరేద్దామా అని ప్లానేశావా! ఇంకేం కాళ్ళురెండు చాచుకొని ముక్కుమూసుకొని పడుకో! ఈ ఎత్తులకేం బాగానేర్చావు. నక్కలా జిత్తులువన్నటానికి బాగా నేర్చావు. ముప్పూటలు బాగ తినటం తెగతిరగటం, రాత్రి పక్షిలాగా కొంపచేరుకోవటం వొళ్ళుతెలయకుండా తెల్లారేవరకు వొకమొద్దు నిద్రలో మునగటం, ఇదేగా నీదినచర్య, చదువు గిదువూ ఏంలే పోతేగూడ ఇవన్నీ బాగా అలవాటుచేసుకున్నావులే తండ్రీ ఇంకేమీ మామయ్యస్తారు ఆయనగారితో చెప్పుకొని బడికిపోకుండా చేసుకో (మంచంపైనుండు కృష్ణుని దిగిచూచి) నీవు రారా నాయనా వాడితోకూడా చేరి చెడిపోకు. మేశే గాడిదతో కూసేగాడిదచేరి చెరిపినట్లు వాడితోకలని తిరిగి నీవొక వెఱ్ఱివెంగళప్పగా తయారవకు.

రమేశులాలు పళ్ళుకొఱుకుతూ ఆ ఏమిటే నీగోలా అని వాళ్ళెదురుపడుతాడు.

రమేశు:—అబ్బా నీపోరు వాడుపడలేడే ఎందుకే వాణ్ణలా సతాయిస్తావు పాపం. వాణ్ణూరికే ఉసురుపోసుకోకే. తండ్రిలేనిబిడ్డ. అసలే తల్లిదగ్గర్లోలేదు. వాళ్ళమ్మ దగ్గర్లో ఉంటే నీమాటలువిని సహించేదా. నాకళ్ళాంటి పెళ్ళానివి దాపరించావే! వాడేదో నాల్గుముక్కలు చదువుకొని యిక్కడికొచ్చాడు. అబ్బా వాణ్ణి బ్రతుకనియ్యలేడే. బాగా దాపరించావు వాడిపాలిటి. దయ్యం పెనుభూతంలాగా గయ్యాళిగంపవు.

జానకి: అబ్బ అవున్లెండి మీకళ్ళకు నేను, బ్రహ్మరాక్షసి, దయ్యం, పెనుభూతం, లంకిణి, శాకిని, ఢాకినీ, ఉ! అన్ని. చెప్పండి అన్నీ స్వరూపాల్లోను కనబడుతున్నానుగా పాపం (అని నిట్టూర్చును,)

రమేశు: చాలుచాలు వాణ్ణి తిట్టిపోసుకోక ఊరుకుంటే నిన్నెవరంటారు.

జానకి: అయ్యోరాతా నన్నన్యాయంగా అనటానికి, మీరూ యీ ఇంట్లోవాళ్ళు (పటీకునిచూచి) చాలదు. ఇంక పొరిగింటి యిరిగింటివాళ్ళుకూడా రావాలా ? ఊరకనే నేనేం వాణ్ణితిట్టిపోశాను చెప్పండి. అన్యాయంగా వాణ్ణితిట్టాలని నాకుమాత్రముంటుందా చెప్పండి. ఆ మాత్రం మీకుమల్లే వాడిమీద ప్రేమ నాకూ్కడాలేదా? వాడేం పరాయివాడా ?

రమేశు: అబ్బ ప్రేమట! ప్రేమ! అందులోను నీకు వాడిమీద భేష్ బాగుంది. కడుపులోలేంది కౌగలించుకుంటే మాత్రం వస్తుందా.

జానకి: అవున్లెండి మీకెప్పుడూ నేను వాణ్ణి ఆడిపోసుకునేదానిమాదిరేకనబడుతాను (పటీకునిచూచి)నీవైనచెప్పు బాబూ మీ మామయ్యకు నీమీద నాకు ప్రేముందోలేదో (ఒకసారి కఠినంగా, ఇంకోసారి వింతగా ముఖంపెటుతుంది)

రమేశు: ఆమాత్రం యిష్టముండేదానివైతే ఆపనీ, ఈ పనీ చేయమని బాధపెట్టి గొడ్డుచాకరీ చేయించకపోతే ఊరకుండలేవు. ఇక్కడ నీచాకిరీ, చేసిచేసి రోజు మనిషి చూడు ఎల్లా అయిపోయాడో? ఈవాళేదీ తలనొప్పి జ్వరం అన్నాడు. అప్పటికి వాణ్ణొదలక పీడిస్తున్నావు.

జానకి: అయ్యోరాతా నాకీమాత్రం అధికారంలేదా యీ ఇంట్లో అనడానికి. బావిదగ్గర చన్నీళ్ళెందుకు తోడిపోసుకున్నావురా ? రోజు చన్నీళ్ళే ఎందుకుచేస్తావురా ? అని అడగటానికూ్కడాలేదు. ఆమాత్రం మందలించటానికైనా నేనోచుకోలేదు. ఏమన్నా నోటి తిట్లక్రింద, మాటలక్రింద జమకట్టేస్తారు (పైకొంగు ముఖంపై కప్పుకొని ఏడుస్తుంది)

(గడియారం. ఠంగుమని అరగంట కొడుతుంది)

ర: చాల్లే మహాఏడ్చావుగాని గంట తొమ్మిదన్నర కావొస్తుంది. నీతోనే వాదించలేను (కృష్ణునిచూచి) ఒరే కృష్ణా నీవు లెయిరా అన్నంతిని బడికిపోదువుగాని, ఈవాళ పటీకురాడు బడికి. తలనొప్పి జ్వరం అన్నాడు పాపం. లీవులెటరు రాసిస్తా తీసుకోపోయియివ్వు. మీ మేష్టరుకు.

కృష్ణుడు: సరేనాన్నా రా అమ్మా అన్నంపెడుదువు రా నేపోవాలి.

పటీకుడు: లేదుమామయ్యా నేకూడ బడికివెడుతా. ఏమంతబాధగాలేదులే పరీక్షలు దగ్గరకొస్తున్నాయి. శ్రద్ధగా చదువుకోకపోతే ఎలా? చెప్పు మామయ్యా.

రమేశు: సరేనాయనా ! వెళ్ళు జాగ్రత్తగా వెళ్ళిరా ! తొందరగా యిల్లుచేరుకో (భార్యతో) వారికన్నాలు పెట్టి పంపు! నాకూ్కడ టైమయింది స్నానంచేసివస్తా. రమేశు ఒకవైపునుంచి వెళ్ళిపోతాడు.

జానకి: [illegible] తిండికి. ఏపాటుతప్పినా సాపాటు తప్పదుగా (అందరు నిష్క్రమిస్తారు) తెర.

98603

4 వ రంగము

(అదే ప్రదేశం. అదేగది. మొదటిరంగంవలే మంచం ఉంటుంది. ఈసారి మంచంపై కూర్చొని రమేశులాలుంటాడు. కృష్ణుడు క్రింద బండితో ఆడుకొంటూఉంటాడు)

జానకి: (ప్రవేశించి) ఏదో ఉత్తరంవచ్చినట్లున్నదే? ఎక్కణ్ణుంచివచ్చిందండీ? ఏ మా కవరు?

రమేశు: అవునే ఇప్పుడే నీతో చెబుదాం అనుకొన్నాను యింతలో నీవే అడిగావు. చూడు ఈవాళ మాచెల్లెలొస్తుందట. ఆమెనే ఈ ఉత్తరంరాసింది తాను రాత్రి ఎనిమిదిగంటల ప్యాసెంజరుకొస్తుందట. నేస్టేషను వెళ్ళి పిలుచుకోవస్తా. పాపం పుత్రవాత్సల్యం పటీకుని వదలిఎలా ఉండగలదు పాపం ఎన్నాళ్ళుండగలదు పరుగెత్తుకొనివస్తూవుంది. ఈసంతోషకరమైన వార్త పటీకుడు వింటే ఎంత ఆనందిస్తాడో పాపం. ఇంతకూ వాడెక్కడ ఒరేయిపటీకూ? పటీకు బాబూ (అని అరుస్తాడు)

జానకి: అసలు వాడింకా బడినుంచి రాలేదండీ వెధవ అక్కడా యిక్కడ తెగతిరిగి రాత్రి వస్తాడు తిండికి.

రమేశు: చాల్లే మరి మన కృష్ణుడొచ్చాడే! ఏరా కృష్ణా పటీకుడెక్కడ్రా నీతోబాటు యింటికి రాలా? ఎక్కడెళ్ళాడు చెప్పు.

కృష్ణు: నాకు తెలియదు నాన్నా.

రమేశు: బడినుంచి యిద్దరు కలసిరాలేదూ.

కృష్ణు: రోజు వాడునాతో కలసి రాడునాన్నా, ఈ వాళకూడ అదేమాదిరి. బహుశా వచ్చేవేళే అయింది నాన్నా వస్తాడు. అదీకాక, ఈరోజు పాపంమన పటీకుడు రోజూకన్న దెబ్బలెక్కువగా తిన్నాడు మా మేష్టరుచేత. ఎవడోపుస్తకంపోయిందని రిపోర్టిచ్చాడు. క్లాసంతా వెతికారు, కాని పుస్తకం దొరకలా. సరే అనుమానం ఎవరిమీద్రా అని వాణ్ణడిగితే మన పటీకుడే దొంగిలించాడని అనుమానం అన్నాడు. ఇంకేంఆ పాడు మేష్టరు నిజం తెలుసుకోకుండా మన పటీకుని వళ్ళు తెలియకుండా చితక తన్నాడు. తీరా కాసేపటికి మా స్కూలు ప్యూనొచ్చి వానిపుస్తకం ఆటస్థలంలో దొరికిందని తెచ్చి యిచ్చాడు. అన్యాయంగాదెబ్బలుతిన్నాడు పాపం పటీకుడు.

రమేశు: అయ్యో దేవుడా! నానెత్తిమీద బండ పడిందికదరా? ఇంటికొస్తే యింకా ఏం జరుగుతుందో అని వాడెక్కడికయినా పారిపోయియుంటాడు కొంప తీసి. పాడుముండా నేమొదట్నుంచి కొట్టుకుంటున్నా వాణ్ణి ఏమీ అనకు వాడిమనస్సు నొప్పింపకుఅని. నాకు బాగ తెలుసు నీక్రింద వాడు బ్రతుకలేడని ఎప్పుడో ఓసారి పారిపోతాడని. నానెత్తిన నిప్పులు చెరిగావు కదే. జ్వరంవేరే వచ్చింటుందే కదే ఎక్కడపోయుంటాడో కదా! రాత్రి వాడమ్మవస్తే నే ఏం చెప్పనే. పోయివెతుక్కొస్తా.

(రమేశు నిష్క్రమించబోవును. ఇంతలో పోలీసులు పటీకుని పట్టుకొని లోనికొస్తారు. పటీకుడు మైకంలో ఉంటాడు.)

పోలీసు: సార్ ఈ అబ్బాయి మీ అబ్బాయేనా?

రమేశు: అయ్యో మావాడేకదండీ ఏమయింది ఏమయింది పడకమీద పడుకోబెట్టండి (అని మంచం వద్దకు పోయి పటీకుని పడుకోబెడుతాడు) అయ్యో బాబూ మైకంకూడ తేరినట్లు లేదు. అబ్బ! శరీరం ఎంత వేడెక్కింది!

పటీకుడు చలికి వణుకుతూ ఉంటాడు.

జా: అరె కృష్ణా ఆరగ్గు నిలా తీసుకురారా కప్పుదాం కృష్ణుడు రగ్గు తేగా కప్పుతాడు రమేశులాలు.

రమేశు: బ్రతికించారుసార్, నే నిప్పుడేఈ అబ్బాయి కోసం వెతకను పోతూఉంటిని. దేవుడే మిమ్మల్ని పంపించి బ్రతికించాడునన్ను.

2-వ పోలీసు: పాపం ఈఅబ్బాయి ప్లాటుఫారం మీద మూల్గుతూ పడుకొన్నాడు. పుస్తాకలు అవీఉండేది చూచి ఎవరో స్కూలబ్బాయి అయిఉంటాడనుకొన్నాం. తీరా ఓపుస్తకంమీద మీ విలాసంచూచి మీఅబ్బాయి అయిఉంటాడని యిక్కడికి తీసుకొచ్చాం, ఇంక మేము వస్తాముసార్.

రమే: చాలథ్యాంక్సు.

పోలీసులు వెళ్లిపోతారు.

రమేశు: పటీకుబాబూ పటీకుబాబూ అని మంచం వద్దకువచ్చి తలమీద చెయివేస్తాడు) అబ్బ తల కాగిపోతున్నదే,

పటీకుడు: (కళ్లుతెరచి, మెల్లగా) మామా, శెలవులెప్పుడిస్తారుమామా నేఎప్పుడు మావూరువెళ్తానుమామా ఎప్పుడొస్తొంది మామా! ఆవైశాఖమాసం ఎప్పుడు? వేసవి శెలవులుమామా! అమ్మా; అమ్మా (అని మూలుగుతాడు)

రమేశు: జ్వరం తగ్గిపోనీ వెంటనే మీయింటికి పోదువు! నేపోయి మన పక్కింటిడాక్టరును పిలుచుకొస్తా యిప్పుడేవస్తా పడుకోనాన్నా (జానకినిచూచి) ఒసేయి బాబునుచూసుకోపక్కింటి కెళ్లి డాక్టరును పిలుచుకొస్తా. రమేశు తొందరగా బయటికి అడుగులువేస్తాడు. పటీకుడు కళ్లుమూసుకొంటాడు. కొంతసేపైనతరువాత.

పటీకుడు: అమ్మా! అమ్మా! అమ్మా (అని కలవరిస్తాడు) రమేశు వస్తున్నా నాన్నా వస్తున్నా యిదుగో డాక్టరుగారొచ్చారు చూడు.

జానకి: అప్పణ్ణుంచి నిద్రలో అమ్మా అమ్మా అని కలవరిస్తున్నాడండీ!

డాక్టరు దగ్గరకొచ్చి పరీక్షిస్తాడు.

పటీకుడు : (నిద్రలోనే) అమ్మా అమ్మా (అని కలవరిస్తాడు మళ్లి)

డాక్టరు : ఒంటిమీద తెలివే వచ్చినట్లులేదేపాపం.

పటీకుడు : (మళ్లీ కలవరిస్తూ) మామా సెలవులెప్పుడొదులుతారు మామా! నే ఎప్పుడుమామా మాఊరెళ్లేది. అమ్మా అమ్మా నేనెప్పుడు తమ్ముణ్ణికొట్టనే. బాగా చదువుకొంటానే. నన్నేమిచేయకే! సార్ సార్ నేను కాదుసార్ దొంగని, నేనా పుస్తకందొంగిలించలేదుసార్, అత్తయ్యా నన్నుకొట్టా. నీవుచెప్పినపనులన్నీ చేస్తా. అమ్మా అమ్మా అమ్మా మామయ్యా శెలవులెప్పుడొస్తుంది మామయ్యా మాఊరెళ్ళాలి మామయ్యా అమ్మనిచూడాలి, అమ్మనుచూడాలి, అమ్మనుచూడాలి అమ్మా అమ్మా అమ్మా (కలవరిస్తూనే ఉంటాడు)

డాక్టరు : ఎప్పుడూ యింటిమీదబెంగే ఉన్నట్లుందండీ. ఎప్పుడూ అట్లానే కలవరిస్తున్నాడు పాపం. ఈ జబ్బింక ఈ అబ్బాయి తలిదండ్రులను చూస్తేకాని వదిలేటట్లులేదు. మనసు చాలచెదిరి విరిగినట్లున్నది. టెలిగ్రామ్ కొట్టి ఈ అబ్బాయి తలిదండ్రులను పిలిపించండిసార్.

రమేశు : ఈ అబ్బాయికి తండ్రిలేదుసార్, దేవునిదయవల్ల ఈవాళరాత్రే వాళ్లమ్మ ప్యాసెంజరుకొస్తానని ఉత్తరంరాసింది.

డాక్టరు : అయితే యింకేమి భయంలేదులెండి. ఈ మందివ్వండి ఇంకోగంటతాళి. యిప్పుడొక యింజక్షనిస్తా. (ఇంజక్షనిచ్చును) బహుశా ఇంక వీళ్లమ్మవచ్చేటయిమయింది, దగ్గరదగ్గర గంట ఎనిమిదికావస్తూఉంది, ఇంకేం భయపడకండి. నేవొచ్చి ఉదయం మళ్ళాచూస్తాం ఏం ఇంక నే వస్తా.

మనుష్యమాత్రులం మనం

by

D. G. NARAYANASWAMY, IV CLASS, IV-B.

[గత సంవత్సరము కళాశాల లలిత కళాసమితి యాజమాన్యమున జరిగిన తెలుఁగు కథానికల పోటీలోఁ ప్రథమ బహుమతి నందిన కథానిక.]

మనుషుల్ని సయితం తన్నుకుపోయే పెనుగాలి. చుట్టు ప్రక్కలా పైర్లూ బీళ్ళూ తప్పితే మరేవీ లేవు. నలు దిశలా మబ్బులు దట్టంగా కమ్ముకొని వున్నయ్. తలెత్తి ఆకాశంవేపు చూట్టానికే ధైర్యంచాలకుండావుంది. ఉరుముల గర్జనలు వింటూంటే ఆకాశంలో అమెరికాకు రష్యాకు యుద్ధం జరిగేటట్టనిపించింది. ఇంతలోనే ఏనుగ తొండాల్లాంటి చినుకుల్తో కుంభవర్షం ప్రారంభించింది. నిలవడానికి మరుగులేదు. వెనక్కు మళ్ళీ ఓ ఫర్లాంగు పరుగెత్తానంటే ఇల్లుచేరుకోవచ్చు సుఖంగా.

కాని నాకాళ్లు ముందుకే తీసుకపోతోంది. ఆవానలో ఆసన్నటి గనిమెలమీద పడుతూ చెడుతూ చిన్నచిన్న పల్లాల్లో కాళ్లు పెడుతూ పరుగెత్తుతూనే వున్నాను. ఇలా ఒక మైలు సాగింతర్వాత దగ్గరగావున్న గడ్డివామిని చేరాను. పక్కంగటికెళ్లి ముక్కుపొడుం పట్టుకరమ్మని మానాన్నంటే ముక్కుతో ఏడ్చే నేను, ఈ ఝుడివానలో ఆడుగుపెడితే మోకాటిలోతుకు దిగబడే అడుసులోపడి పరుగేస్తున్నానంటే నాకే ఆశ్చర్యం వేసింది.

ఇంతకీ ఈ కష్టమెందుకు? ఒక అందమైన స్త్రీ తన్నొకచోటికి రమ్మని తెలియజేసినపుడు, అందులోని ఎంతకష్టాన్నైనా భరించడానికి సిద్ధంగా వుంటాడు పురుషుడు. నేనూ ఆజాతికి చెందిన జంతువేనని వేరుగా చెప్పనక్కర్లేదు. కాని నేను కలియబోయే స్త్రీ అందరిలాంటిది కాదు. ఎవరినైతే మనపూర్వీకులూ, పెద్దలూ తల్లిలా భావించమన్నారో, ఆమె - అంటే మాగురువుగారి ధర్మపత్ని!!

నేను కనీ, వినీ, ఎఱుగని కలలెన్నో కన్నాను. ఎయ్‌సనోవర్, బుల్గానిన్లు భార్యల్ని మార్చుకున్నట్టు కూడా కలగన్నాను. కాని లక్ష్మమ్మ - గురువుగారి ధర్మపత్ని, కాకవేటికే ధర్మదేవత - నాకిలాంటి ఉత్తరం రాస్తుందని కలలోని కల్లోగూడా అనుకోడానికి వీల్లేదు.

లక్ష్మమ్మ పేరు చెవితే కాకవేటి గ్రామసులంతా చేతులెత్తి దణ్ణం పెడతారు. లక్ష్మమ్మ నిజంగా లక్ష్మీదేవే అంటారు. పర్వదినాల్లో సయితం గుళ్లోకి పోడానికూడా ఇల్లు వదిలేది కాదు. భర్త అగ్నిలో దూకమన్నా దూకుతుందంటారు అందరూ.

ఇంతా నేను వాళ్లింటకి ఏ రెండుమూడుసార్లో వెళ్ళాను, అదీ గురువుగారేదో పేపర్లు దిద్దమంటే. నేనూ స్కూల్ ఫైనల్ చదివేరోజుల్లో నాకు ట్యూషన్ చెబుతూండేవారు. పెద్ద చదువుల్లో చేరింతర్వాత ఆయనింటికి తఱచూ వెళ్లడం మానేశాను. అప్పుడు శలవులుగావుంటం మూలాన్ని వాళ్లింటికి పోవడం తటస్థించింది.

ఇన్నిరోజులుగా కనబడని శిష్యుడు కన్పడ్డపుడు నామీద అభిమానంకొద్దీ ఓకట్టపేపర్లిచ్చి దిద్దమన్నారు నన్ను! గురువుగారు, మొదటిభార్య గౌరమ్మ గతించింతర్వాత, ఆమెచెల్లెలు లక్ష్మమ్మని పెళ్ళాడాడు. గౌరమ్మ ఇరవైయేళ్లుగా ఎంతమంచిపేరు సంపాయించిందో; లక్ష్మమ్మ కాపురానికొచ్చిన ఇరవైమాసాల్లోనే అంత పేరూ సంపాయించింది. అలాంటి లక్ష్మమ్మ నాకీవుత్తరం రాసింది నిజమేనని నిరారణ చేసుకునేందుకు ఏ వందసార్లో చదివుంటాను వుత్తరాన్ని.

ఎందుకో ఆ కాకవేటి గ్రామస్థులమీద ఒక్కసారి అసహ్యభావం కలిగింది.

ఇంతలో ఎవరో ఒక స్త్రీ నేనున్న వామిదగ్గరకు రావటం గమనించాను.

'ఎవరది?' అని, కొంచెం దగ్గరికెళ్లి చూచాను.

'ఎవరూ - చినబాబా! ఈడికెందుకొచ్చా సామీ?' అంది ఆస్త్రీ గొంతునుబట్టి అది మా మావిడితోటకాపరి చెంచడి భార్య దేశి అని తెలిసికోగలిగాను.

'ఏమి దేశీ...యాడికి?'

'తోటకాడికయ్యోరా. వాన ఏం తట్టుకోగుల్లేదు సామీ'

మాట్లాడుతున్నాను. వర్షం మరీ ఎక్కువైంది. నేను దేశికి చాలా దగ్గరగా రావలసొచ్చింది. మళ్ళీ మనుషుల్ని తన్నుకుపోయేగాలి. దేశిని నేనెపుడు చేర్చిపట్టుకున్నానో

నాకే తెలీదు. నేను మళ్ళీ ఈ ప్రపంచంలో పడేటప్పటికి వాన పూర్తిగా తగ్గింది. పెద్దపెద్ద అంగలేసుకొంటూ వెనుదిరిగి మా ఇల్లుచేరాను. అన్నంకూడా ముట్టకుండా పక్కమీదపడ్డాను. కాని రెప్పలు వాలవు. నేనెందుకని ఇల్లు వదిలి బయలుదేరాను? నే చేసిందేమిటి? నామీద నాకే అసహ్యం పుట్టింది. చంపుకుందామనిపించింది. ఇంతలో...

దేశి తన ఐదుగురు పిల్లల్తోసహా నా కళ్ళముందు కన్పడ్డది. పొట్టిగా, నల్లగావుంది. ముప్పైమూడేళ్ళకు పైబడ్డ మనిషి. ఒక్కంట్లో నల్లగుడ్డులేదు. తఱచూ పొగాకు వాడ్డం మూలాన్ని ఆ గొగ్గిరిపళ్ళంతా ఎఱ్ఱగావుంది. జన్మలో తలస్నానం అన్నదెరుగని వెంట్రుకల గరుకుదనం కంటికి స్పష్టమౌతోంది. భరించలేక ఒక్కసారి పక్కమీద నుంచి త్రుళ్లిపడిలేచి ఇంత వక్కపొడి నోట్లోవేసుకొని శ్వేతకాష్ఠ మొకటి వెలిగించి, కుర్చీలో కూలబడ్డాను.

లక్ష్మమ్మ ఒక్కసారి నాబుఱ్ఱలో మెదిలింది. ఆ అందమైన స్వరూపాన్ని చూచి ఆనందించేలోగా, ఆమె స్థానాన్నాక్రమించింది దేశి ప్రతిమ—మళ్ళీ. ఇలా ఏవేవో ఆలోచిస్తూండగానే అమ్మలక్కలు కళ్ళాపుచల్లే శబ్దాలు వినబడ్డవి. ప్రక్కకు ఒరిగి పూర్తిగా కప్పుకొన్నాను. తిరిగి కళ్లుతెరిచేసరికి గంట తొమ్మిది.

పళ్లు తోముకుంటున్నాను. మా అమ్మ చెంచడి చేతిలో ఏదో డబ్బు పెడుతూండడం చూచాను.

‘ఏరా తెల్లవారిందట్రా’ అంది అమ్మ

‘సరే కాని, చెంచడి కెందుకు డబ్బులిస్తున్నావమ్మా’—అన్నా

‘ఒరే! ఆ దేశిముండ బావిలో పడిందట్రా !!’

‘ఎవరూ? ఏదేశి?’

‘అదేరా చెంచడిభార్య’

ఆమాటల్తో నాగుండె కుత్తుకలో కొచ్చింది.

‘ఏరా అలా నిట్రాయిలా నిలబడ్డావ్’

‘ఆ...ఏంలేదు కాని, ఎందుకు చచ్చినట్టా అనమ్మా’ అన్నాను తడుముకోకుండా.

‘ఏమోరా-నల్లపూసలూ, బొట్టూ గట్టుమీద వుందట. అదిమాత్రం బావిలో తేల్తోందట.’

నాకు మతిపోయినట్టయింది. వెంటనే చెంచడి దగ్గరికెళ్ళి దేశెందుకు చచ్చిందో అడుగుదామనుకొన్నాను. కాని, దేశి శవాన్ని చూడాల్సొస్తుందనే భయంచేత మానుకొన్నాను. ఆరోజంతా మతి చెడ్డట్లే వుంది.

పక్కరోజు సుమారు ఆరుగంటలంటుంది. ఏం తోచడం లేదు. చెంచడితో మాట్లాడదామని తోట కెళ్లాను. వాడు మామూలుగా వుండేస్థలంలో లేడు. చెంచడి కూతురు గంగి సంకటి కెలుకుతోంది, టెంకాయాకులతో పేర్చిన చిన్న గుడిసెలో - అదే వాళ్లిల్లు.

‘ఏమే గంగీ, మీ అయ్యెక్కడ?’

‘లచ్చమ్మగారింటి కెళ్లాడు సామీ, మావిడాకులు తీస్కొని’

లచ్చమ్మ అనడంతోనే లక్ష్మమ్మసంగతి జ్ఞాపకానికొచ్చింది. అప్పుడే ఆచీకట్లోనే వెళ్లాను, లక్ష్మమ్మ కోసం వాళ్ళింటికి. పెరటిదారిని పట్టాను. ఆమె ఇంట్లో అడుగు పెట్టాను. కాసేపు రక్తప్రసరణ నిల్చినట్టయింది. అక్కడి దృశ్యాన్ని చూసేసరికి నాకళ్ళను నమ్మలేకపోయాను, ఒక్కనిముషంవరకూ.

లక్ష్మమ్మ చెంచడితో......

శబ్దం చెయ్యకుండా చప్పున వెనక్కు మళ్లాను. మళ్ళీ మాయింటివేపు నడుస్తున్నాను.

లక్ష్మమ్మెక్కడ......చెంచడెక్కడ, ఆవిడ కులమెక్కడ...వీడి కుల మెక్కడ, ఆమె వయసెక్కడ...ఈమెవయ సెక్కడ...ఆమె అంద మెక్కడ...వీడంద మెక్కడ. అలాంటి లక్ష్మమ్మనా చెంచడితో...అనుకూంటూనే వున్నాను. ఇంతలోనే గడ్డివామిలోంచి దేశెక్కడ...నువ్వెక్కడ, దేశికులమెక్కడ ... నీకులమెక్కడ, ఆమె వయసెక్కడ...నీవయసెక్కడ, దేశి స్వరూపమెక్కడ...నీ రూపమెక్కడ - అని ఒక శబ్దం నాచెవుల్లోంచి దూసుకపోయింది.

అప్పుడే మనుష్యులు దేవుళ్లుకారని అర్థం చేసుకొన్నాను.

చిలిపి తెరలు

by

C. MOHANA REDDY, II CLASS.

[గత సంవత్సరము కళాశాల లలితకళాసమితి యాజమాన్యమున జరగిన ఏకాంకనాటికలపోటీలో ద్వితీయబహుమతి పొందిననాటిక]

భూమికలు

ప్రసాద్ : ఆఫీసరోద్యోగి. వయస్సు పాతికేళ్లు.

శాంత : అతని అర్ధాంగి. భర్తకంటే అయిదారేళ్లు వయస్సు చిన్న.

శోభ : ప్రసాద్ మురిపెంపు కుమార్తె. అయిదారేళ్లుంటాయ్.

అలివేణి : శాంత సహాధ్యాయి. సరిగ్గా ఆమెది శాంత వయస్సే.

మేష్టారు : ప్రసాద్ చిన్ననాటి మేష్టారు. వయస్సు 50॥ ఏళ్లుంటుంది.

(ప్రసాదరావుగారిల్లు. ముందు చావడి. చావిట్లో రెండు మూడు కుర్చీలు, టేబిలూ యిత్యాదులు అందంగా అమర్చబడి యుంటాయి ఎడమవైపుగా ఉన్న వంటింటి వాకిలీ, మేడమీదికి దారి చూపే మెట్లూ చావిట్లోలోనే కలుస్తుంటాయి. బయటనుండి వచ్చేవారికి కుడివైపునున్న ద్వారం స్వాగతం చెబుతూవుంటుంది. తెరలేచేసరికి గోడ గడియారం సరిగ్గా 8 గంటలు కొట్టింది... ప్రసాద్ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూ అటు యిటు తిరుగుతూ వుంటాడు. చప్పున ఏదో జ్ఞాపకంవచ్చి తిరిగి చూస్తాడు.)

ప్రసాద్ : అమ్మాయ్!

(జబాబు లేదు)

ప్రసాద్ : (కొంచెం పెద్దగా) శోభా!

'ఒస్తున్నా బాబాయ్' (అని లోపల కేక. రెండు నిముషాలకు శోభ ప్రవేశిస్తుంది. అందమైన పిల్ల. అయిదారేళ్లుంటాయి. ముద్దుముద్దుగా మాట్లాడుతుంది. నాన్నను 'బాబాయ్' అని పిలవటం అలవాటు.)

శోభ : ఏం బాబాయ్!

ప్రసాద్ : ఏం చేస్తున్నావమ్మా.

శోభ : లెక్కలేసుకుంటున్నా బాబాయ్.

ప్రసాద్ : నిన్నటి పాఠం వచ్చిందా?

శోభ : ఓ! ఎప్పుడో వచ్చింది.

ప్రసాద్ : ఇంగ్లీషు బాగా నేర్చుకొన్నావా?

శోభ : కష్టంగావుంది బాబాయి. అక్కడక్కడా తెలియటంలేదు.

ప్రసాద్ : అమ్మ నడక్కూడదూ?

శోభ : అమ్మనడిగితే 'వెళ్లవే, యిప్పుడు నాకు తీరికేదీ! మీ బాబోయ్ నడుగు'—అంటుంది. బాబాయ్ - మరేం - అమ్మకు ఇంగ్లీషు వచ్చా?

ప్రసా : రాకేమమ్మా? మీ అమ్మ S. S. L. C. పాసయింది.

శోభ : అమ్మ బాబోయ్! అంతపెద్ద చదువే? మరి నువ్వు అమ్మకంటె తక్కువన్నమాట.

ప్రసా : అదేమిటమ్మా - నేను B. A. పాసైతే.

శోభ : అది రెండక్షరాలేగా. అమ్మచూడు. S. S. L. C. నాలుగు అక్షరాల చదువు.

ప్రసా : అబ్బే! అది కాదమ్మా దానికంటె B. A. ఎక్కువ.

శోభ : అబద్ధం ఆడుతున్నావు. నాకు తెలీదూ?

ప్రసా : ఉస్. కాదమ్మా కాదు.

శోభ : అబ్బ. అవునంటే అవును.

ప్రసా : అబ్బో—నువ్వప్పుడే ఆడదానివై పొయ్యావ్—సరేగాని శోభా! మీ అమ్మేదీ?

శోభ : వంటింట్లో వుంది.

ప్రసా : ఏం చేస్తూంది?

శోభ : ఏం చేస్తూందా (అమాయకంగా నవ్వి) పిచ్చి బాబాయ్ - వంట చేస్తూంది.

ప్రసా : కాఫీ కాస్తూందా?

శోభ : కావచ్చు బాబాయ్.

ప్రసా : అబ్బ అంతా నీకు అమ్మ గుణాలే పట్టుబడ్డాయ్. మాటకు మాట నూటిగా చెప్పడం ఎక్కడ నేర్చుకున్నావమ్మా.

శోభ : అమ్మ చాలా మంచిది బాబాయ్.

ప్రసాద్ : అవున్నే. అలా అంటేనేగా మరో అరకప్పు కాఫీ దొరికేది. సరిగాని శోభా - అమ్మను ఒకసారి యిలా రమ్మను......త్వరగా.

(శోభ వెళుతుంది. ప్రసాద్ టేబిల్ మీది న్యూస్ పేపర్ అందుకొని పుటలు తిరగేస్తుంటాడు. ఇంతలో శాంత ప్రవేశిస్తూంది. పద్దెనిమిదేండ్లుంటాయ్. చామన చాయ. లోపల్నుంచి మెల్ల మెల్లగావచ్చి చప్పుడు చెయ్యకుండా యిటు ప్రక్కగా నిలబడి పోతుంది. ప్రసాద్ తలెత్తి చూస్తాడు. శాంత మొహంలో కోపచిహ్నాలు కన్పిస్తాయ్.

ప్రసా : (చిఱునవ్వు నవ్వుతూ) కోపం తగ్గిందా?

శాంత : (మొహం అటువేపుకు తిప్పుకొంటుంది)

ప్రసా : ఓ! యింకా ఉందన్నమాట - శేషం. ఎందుకీ కోపతాపాలు...ఏదో పెద్ద గొడవ జరిగినట్టు ఎందుకా మూతి బిగింపులు... నే నేమన్నానని?

శాంత : (తలెత్తిచూచి మళ్లీ తిప్పుకొంటుంది)

ప్రసా : of course! ఏదో అన్నాననుకో...అంత మాత్రానికే ఇలా అగ్గిలో బుగ్గి అయిపోవాలా... మాట్లాడవేం?

శాం : (విసురుగా) ఏం మాట్లాడాలీ.

ప్రసా : అదే - నేననేదీ...మాట్లాడదలచుకుంటే ఎన్ని లేవు; for example నా చేతిలో యీ పేపరు వుందనుకో— నువ్వు నా దగ్గరగా వచ్చి—'ఏమిటి పేపరు విషయాలు' అంటూ మొదలెట్టు - అప్పుడు నే నేమంటానంటే - 'అ ఏము న్నా య్. అంతా మామూలే. అమెరికావాళ్లు చెప్పేది యిదీ - దానికి ఇండియా ఏమంటుందంటే' - అంటూ నేను మొదలెడతాను. - That's all అంతటితో అదే మొదలు బాతాఖానీ.

శాంత : నాకు తీరిక లేదండీ.

ప్రసా : అంత తీరిక లేకుండా చేస్తున్నావన్నమాట; అందుకేనా యింతవరకు నా మొహానికి కాఫీ ఐనా పుట్టంది?

శాంత : ఇక్కడ కాఫీ చేసేది మనిషిగాని యంత్రంకాదు.

ప్రసా : యంత్రమైతే నాకింత బాధెందుకు. పొద్దున్నే తాగక పొయ్యానా? పోనీ చిట్టిదానికైనా కాసిన్ని పెట్టిస్తేచాలు. నాకయితే - ఏదో ఆ కాఫీ హోటలుంటుంది - ఆ వైపున దేవుడున్నాడు.

శాం : చేసుకోండి. మీ యిష్టంవచ్చినట్లు చెయ్యండి. నా కఖ్ఖర్లేదు.

ప్ర : అబ్బ - నువ్వెప్పుడూ యింతేగా- నేనేదో మహాగా దుబారాచేస్తున్నట్లు నీ భావన!

శాం : అప్పటికి తమరేమీ చెయ్యనట్టు—

ప్ర : of course! కాదన్నానా. ఏదో అప్పుడప్పుడు చేస్తాననుకో. ఎప్పుడూనా? అసలు నీచేతి కాఫీ త్రాగందే నాకేదీ జీర్ణం కాదనుకో.

శాం : అవన్నీ పోనీండి — కల్లబొల్లి కబుర్లకేమిలే! ఎందుకో పిలిచారట—ఏమిటో త్వరగా చెప్పండి. యింట్లో బోలెడు పనులున్నాయి.

ప్ర : మరేం లేదనుకో—అట్టే పెద్దవిశేషం ఏమీకాదు.

శా : అయితే వెళ్లొస్తా,

ప్ర : ఆఁ ఆఁ శాంతా!

శాం : (చుర చుర చూస్తూ) ఏమిటండీ!

ప్ర : నామాట పూర్తిగా వినవూ?

శాం : నా కవతల బోలెడుపనివుంది.

ప్ర : నాకు నీతో పనివచ్చేగా-యింతగా బ్రతిమాలడం.

శాం : (మండిపడుతూ) ఉహుఁ—యివేం నవ్వులాటలు కాదు త్వరగా చెప్పండి.

ప్ర : ముందు నువ్వలా కూర్చోవాలి.

శాం : అక్కర్లేదు.

ప్ర : My God. అదీ తప్పేనా—సరే. నువ్వుపట్టిన కుందేటికి మూడుకాళ్లేగా—హుఁ (దగ్గరికొస్తూ అనునయంగా) చూడు—అసలు నామీద నీకు కోపం ఎందుకొచ్చినట్టు?

శాం : (చిరచిరలాడుతూ ఆవైపుకు వెళ్తుంది)

ప్ర : నేను సిగరెట్సు కాల్చాననా? నీకోసం అవీ మానుకొన్నాగా...

శాం : (ఆదాట్న అందుకొని) నిజంగా మానుకున్నారా. యీ అబద్ధాలెందుకండీ?

ప్ర : There you are. అలా మాట్లాడవేం? That is what I want! అన్నట్టు శాంతాదేవిగారూ!

శాం : మాకేం 'దేవిగారు' అక్కర్లేదు.

ప్ర : Oh—తమకిష్టం లేదన్నమాట — అలాగేచూడు! నువ్వు యిప్పుడు నిల్చున్నపోజు—నీమాటల వైఖరి చూస్తుంటే నాకేం జ్ఞాపకంవస్తుంది తెలుసా?... నేనురాస్తున్న నాటకంలో అందమైన ఆ అప్సరాంగన నువ్వేనేమో అనిపిస్తూంది.

శాం : ఓహోహో-మాటల్లో మరిపించాలనుకున్నారేం?

ప్ర : శాంతాదేవిగారూ!

శాం : అదిగో మళ్లీ?

ప్ర : Sorry-Dear శాంతా! నామాట నువ్వుపూర్తిగా నమ్మవేమోగాని—సిగరెట్లు విషయంలో నే నెంత జాగ్రత్త వహిస్తున్నానో నీకేంతెలుసు—ఆ అంగడివాడికి తెలుసు.

శాం : అవునవును — పద్దురాసేది వాడేగా — వాడికే బాగా తెలుసు.

ప్ర : నన్ను పార్థం చేసుకుంటున్నావ్. ఈమధ్య ఎప్పుడైనా Berkley సిగిరెట్ నా జేబిలో వుండగా చూచావా? పోనీ అంగడివాణ్ణి అడగరాదూ.

శాం : పిల్లికి ఎలుక సాక్ష్యమట.

ప్ర : పోనీ నాకు నేను సాక్ష్యం అంటే నువ్వు నమ్మతావా?

శాం : అంతపిచ్చిదాన్ని కాదుగా.

ప్ర : సరేసరి—దానికి నేనేం చెయ్యను. ఇంటిఖర్చుల కోసం నెలకెంత ఖర్చయ్యేది ముందుగా బడ్జట్ వ్రాశాంకదా...బడ్జట్టులో నాఖర్చుకోసం - అంటే సిగిరెట్లకే అనుకో of course మనం ఎంత కేటాయించాము? 5 రూ. లు జ్ఞాపకం ఉందా?

శాం : నా మొహంలా ఉంది మీ బడ్జట్టు. నెలకంతా కానీ డబ్బులు చేతిలో వుండవ్ గానీ...

ప్ర : ఎందుకుంటాయ్. నెలకు పదిమార్లు చుట్టాలొస్తుంటే...

శాం : వాళ్లెవరు—మీవారేగా అందరు. బావగారంటే బావగారనీ...బొజ్జలెగరేసుకుంటూ వచ్చిపడతారు.

ప్ర : మీవాళ్లుమాత్రం తక్కువ తిన్నారేం. ఇటువేపు నుంచి వొకరు అటువేపునుంచి ఒకరు వొట్టిచేతుల్తో వచ్చి వాల్తారు. వరసలుపెట్టి పిలుస్తే వారం పది రోజులు యిక్కడే తిష్ఠవేస్తారు...వాళ్ళకంటేనా?

శాం : మీరు పెట్టే భిక్షంకోసం మావాళ్లేం రావటం లేదు. ఏదో నామీద ప్రేమకొద్దీ చూసి పోదాం అని వస్తారు.

ప్ర : మావాళ్లు కాల్చిపోదాం అని వస్తారా—మన అబ్బాయి—మనవాడే అనే మమకారంతో వస్తారు.

శాం : (వ్యంగ్యంతో) అయ్యో! మీరంటే ఎంత అభిమానమండీ వాళ్ళకు?

ప్ర : ఏం?

శాం : మెక్కిపొయ్యేందుక్కాదు వాళ్లొచ్చేది?

ప్ర : మావాళ్లయితే మెక్కిపోతారు. మరి మీవాళ్లో... శ్రీహరీ! కాపురాన్నే కొల్లగొట్టుకుపోతారు.

శాం : చాల్లెండి. మీమాటలు! నన్నంటే అనండి. పడతాను. మావాళ్లనంటే వూరుకోను. నాకీ అవమానం ఎందుకు. ముక్కానీపెట్టి ఒక్కజాబు రాసి పడేస్తాను.

ప్ర : పడెయ్యకు—పోస్టులో నేవెయ్—ఏంరాస్తావేం?

శాం : ఇంకా ఏముందీ. ఈ పాడుకొంపకు వొక్కళ్లూ రావద్దనీ.

ప్ర : బ్రతికించావ్. సగం ఖర్చులు మిగిల్చినట్లే.

శాం : మీవాళ్లొస్తే ఖచ్చితంగా చెప్పేస్తాను.

ప్ర : ఏమనీ?

శాం : వచ్చినదారినే వెళ్లమని...మర్యాదగా జాబు రాసేయ్యండి. అక్కడే పరువుగా ఉండిపోతారు. పాపం!

ప్ర : అంతేనా.

శాం : అంతే.

ప్ర : ఈవూర్లో నీస్నేహితులొస్తే.

శాం : మాట్లాడి పంపించేస్తా. సరేనా కాఫీ అయినా పెట్టివ్వను—మీ క్లాస్ మేట్సూ మీ ఆఫీస్ స్టాఫ్ వచ్చినా అంతే. చస్తే కాఫీ యివ్వటం ఉండదు.

ప్ర : అసలు చచ్చినా వారు కాఫీ ఏం తాగుతార్లే.

శాం : తమాషా లాడుతున్నారా?

ప్ర : కాదు. సీరియస్‌గానే తీసుకొంటున్నా. మరి నువ్వో, నియమము తప్పవుకదూ?

శాం : మీరు మాత్రం?

ప్ర : ఇద్దరమునూ. All Right.

(ప్రసాద్ గబగబా బయటికి వెళ్లిపోతాడు. శాంత టేబిల్ పైనున్న పుస్తకాలు అవీ సర్ది పెడుతూవుంటుంది. ఇంతలో బయట కేక వినిపిస్తుంది.) శాంతా! శాంతా!

శాం : ఎవరూ? (ద్వారందగ్గరకువెళ్లి) ఓఁ అలివేణీ. నువ్వా—లోపలికిరా.

(అలివేణి లోపలికొస్తుంది. శాంతకన్నా కాస్త టిప్ టాప్‌గా వుంటుంది. చేతిలో లెదర్ బేగ్ ఒకటిఉంది. రెండోచేతిలో ట్రంకు మోసుకొచ్చి ప్రక్కగా పెడుతుంది. మాట్లాడేటపుడు లెదర్ బాగ్‌ను అటుయిటూ వయ్యారంగా తిప్పుతూ మాట్లాడుతుంది.)

అలి : అబ్బ—మీయింటి కొచ్చేసరికి మా తాతలు దిగొచ్చారు.

శాం : ఊర్నుంచి యిప్పుడేనా రావటం?

అలి : నేరుగా మీయింటికే వస్తున్నా. అదేమిటి. అడ్రెస్ అలా యిచ్చావు— 31, పరంధామన్ స్ట్రీట్ అనేసరికి—అదేననుకొని నేరుగా ఆయింట్లోకెళ్ళా... లోపల ఎవరో ముసలవ్వ రాట్నంవడుకుతూంది. మీ Mother-in-law ఏమో అనుకున్నా...

శాం : బాగానే వుంది. తర్వాత?

అలి : అంతా చెప్పేసరికి యీ యిల్లుకాదమ్మాయ్. అటువేపుగా వెళ్ళమని సలహాచెప్పింది.

శాం : అంతవరకూ మంచిది. హటాత్తుగా యింట్లో కొచ్చినందుకు చీవాట్లు పెట్టలేదు.

అలి : అడ్రసు మారిందని వొక్క జాబుముక్క వ్రాయకూడదూ!

శాం : యివ్వాళో రేపో వ్రాద్దామనుకున్నా. ఇంతలో వస్తావని నాకేం తెలుసు.

అలి : అదేమిటే. B. A. పరీక్షకోసంతప్పకుండా వస్తానని Last month లో వుత్తరం వ్రాయలేదూ?

శాం : మరిచాను. వేణీ! ఏమిటో నాకీమధ్య మతిమరుపు జాస్తి అవుతూవుంది. పరీక్షలెప్పుడు?

అలి : గురువారంనుంచి పరీక్షలే—ఎటొచ్చీ వారంరోజులు వుంటాలే.

శాం : అహాఁ—తప్పకుండా! (అటుయిటూచూసి గుటకలు మింగింది)

అలి : ప్రసాద్ ఏడీ?

శాం : ఇప్పుడే అలావెళ్ళారు. రీడింగ్ రూముకేమో— వేణీ! పేపరుచూస్తూండూ. నేనిప్పుడేవస్తా.

(అలివేణి పేపరు చూస్తుంటుంది. కొంత సేపటికి కాఫీ కప్పుల్తో శాంత ప్రవేశిస్తుంది.)

శాం : వేణీ! ముందివి తాగు.

అలి : (అందుకొని త్రాగుతుంది) ప్రసాద్ అప్పట్లాగా నాటకాలవీ వేస్తున్నాడా?

శాం : అలాంటివేవీ వెయ్యటంలేదు.

అలి : అయాంసారీ! పెద్ద ఆఫీసర్ ఐపొయ్యారుగా. అసలు నాటకాలు వ్రాయటంకూడ మానుకున్నాడా?

శాం : అవిమాత్రం మానుకోరు. రాత్రిపూట ఏదో వ్రాస్తూనే వుంటారు. నాటకాలనీ - నవల్లనీ.

అలి : అవివ్రాయటం నీకిష్టం లేదా?

శాం : ఇష్టం లేకేం!

అలి : మరి అంతకష్టంగా మాట్లాడుతున్నావ్.

శాం : వ్రాస్తూ కూర్చుంటే యిక తిండితిప్పలే జ్ఞాపకానికి రావు.

(రెండుక్షణాలు నిశ్శబ్దం)

శాం : అలివేణీ! నీపాటలువిని ఎన్నాళ్ళయింది? ఎప్పుడో చదువుకొనేటప్పుడు విన్నాను అంతే...

అలి : పోనిద్దూ! నేనూ—నా సంగీతమూ...

శాం : ఏం అలా అంటావు. నీపాటకేం—తియ్యగా వుంటుంది. ఏదీ ఒక్కపాట...

అలి : శాంతగారడగటం, నేను కాదనటమూనా?

(గొంతు సరిజేసుకొని పాటపాడుతుంది)

(శోభ ప్రవేశిస్తుంది.)

అలి : Oh! My little daughter, come on come on! శాంతా! అమ్మాయి పేరేమిటి?

శాం : శోభ.

అలి : శోభ! అబ్బో, అప్పుడే ఎంతగా మారిపొయ్యావ్? నేను నీకు జ్ఞాపకం వున్నానా?

శో : ఓ! బాగా జ్ఞాపకముంది...మీ పేరుకూడా తెలుసు'

అలి : అహాఁ? అది జ్ఞాపకముందన్నమాట—శాంతా! చురుకైనపిల్లే. (శోభతో) ఏం చదువుతున్నావ్.

శోభ : — 2nd F. A. S. L. B.

అలి : (విస్తుపోయి) ఏమిటీ?

శాం : ఛీ! అలా చెప్పకూడదు. పెద్దవాళ్ళముందు చిలిపితనం పనికిరాదమ్మా.

అలి : శాంతా! ఏమిటే అమ్మాయి చెప్పేది. ఇదేదో కొత్త డిగ్రీగావుందే?

శాం : కనుక్కో చూద్దాం. నీ B. A. బైటపడుతుంది.

అలి : నాకామాత్రం జ్ఞానం ఏడ్చిందీ? నన్ను చంపక చెబుతూ. పోనీ శోభా! నువ్వే చెప్పమ్మా?

శోభ : ఓస్! ఇంతేనా. II ఫారం. A. సెక్షన్— లాస్ట్ బెంచ్.

అలి : ఆసీ! నీయిల్లు బంగారంగాను. కొంటెపిల్ల వేనే. (అందరూ నవ్వుతారు)

శాం : వేణీ! అమ్మాయి యీమధ్య డ్యాన్సుకూడా నేర్చుకొంటుంది. తెలుసా?

అలి : అదెప్పట్నుంచీ?

శాం : ఈ మధ్యనే మొదలుపెట్టాం.

అలి : Very good. వాళ్ళనాన్న కళాకారుడు కాబట్టే కూతురుకూడ చవిచూపిస్తున్నాడన్నమాట.

శోభా!......ఏదమ్మా ఒక్క నాట్యంచేసిచూపు. సిగ్గుపడుతున్నావా? అబ్బే అదేమిటమ్మా......

శాం : శోభా! కొత్తవాళ్ళెవరులేరమ్మా. ఇక్కడ అందరు మనవాళ్ళే. (శోభ నాట్యంచేస్తుంది)

అలి : (పొంగిపోయి చప్పట్లుకొడుతూ) Beautiful! Beautiful!! అద్భుతముగావుంది శోభా! నీనాట్యం (శోభను వొళ్లోకి తీసుకొంటుంది.)

శాం : మేడమీది కెళదామా వేణీ!

(ముగ్గురూ లోపల వెళ్తారు. యిటువేపునుంచి ప్రసాద్ ప్రవేశిస్తాడు. చేతిలో సంచీ; చిన్న ట్రంకూ వుంటాయి. సామాను టేబిలు ప్రక్కగావుంచి మళ్లీ ద్వారందగ్గర వెళ్తాడు.)

ప్ర : రండి మేష్టారు. లోపలికి రండి.

(50 ఏళ్ళ ముసలాయన లోపలికొస్తాడు. నలుపు తెలుపూ కలిసిన వెంట్రుకలు, గుంటలుపడ్డ కళ్లూ, ముడతలుపడ్డ మొహాము—ఆయన వృద్ధాప్యాన్ని చెప్పకనే చెబుతుంటాయి. కళ్ళజోడు తలపాగా, చేతికర్ర-ఆయన ఆత్మ బంధువులు)

మేష్టారు : (ఇల్లంతా కలయజూస్తూ) ఇల్లుమాత్రం విశాలంగానే వుంది. Town లో యీమాత్రం యిల్లు దొరకడం మాటలా?

ప్ర : నిజం మేష్టారుగారూ! చాలా యిబ్బందిపడ్డాను. అద్దె కొంచెం జాస్తి అయినా అన్నీ అనుకూలమైన యిల్లే దొరికింది.

మే : కాదటోయ్! తిండితిప్పా లేకున్నా మానె, గాలీ వెలుతురూ దివ్యంగా వుండొద్దూ?

ప్ర : (నవ్వి) అంతే మేష్టారూ. నిల్చున్నారేం. కూర్చోండీ.
(మేష్టరు కుర్చీలో కూర్చొంటాడు.)

మే : ఎన్నాళ్ళకు చూచాన్రా నిన్ను...అప్పుడే ఎంతగా మారిపొయ్యావ్.

ప్ర : అయిదేళ్లు కావొస్తుంది మీరు అగుపించి. మొదట్లో మిమ్మల్ని గుర్తుపట్టలేక పొయ్యానండీ.

మే : ముసలివాణ్ణయ్యానా...ఏమిటో—యిక చచ్చేదాకా మార్పులే. ఒకదాని వెంబడి మరొకటి...వుండేవి చాలక గుండెజబ్బు ఒకటివచ్చిపడింది పైగా. దాంతో మరి ప్రాణం విసిగిపోతోంది—అయితే అబ్బాయ్ ఎన్నాళ్ళునుంచి నీకీవూళ్లో ఉద్యోగం?

ప్ర : ఈ ఊరొచ్చి రెండేళ్లయిందండీ.

మే : మరి యిన్నాళ్లనుంచి నాకు తెలియదే! (ఆశ్చర్యంతో) నిజమే! ఎలా తెలుస్తుంది. ఈనెల యీ స్కూల్లోఉద్యోగం చేస్తే వచ్చేనెల వేరొక స్కూలుకు ట్రాన్స్ఫర్ అవుతాను. ఎక్కడున్నానని వ్రాస్తావు?

ప్ర : ముసలిప్రాయంలో కూడ బదిలీ ఏమిటండీ?

మే : అది మనయిష్టం కాదబ్బాయ్. ప్రభుత్వం చేతుల్లో వుంది. మనకుండే సాధక బాధకాలు కించిత్తయినా వాళ్లు గమనిస్తే నాలాంటివాడికీ బాధే వుండదు... అసలు యిదంతా ఎందుకు. మేష్టారు జీవితమే కష్టభూయిష్టమైంది.

ప్ర : మేష్టారూ! అమ్మాయికి పెళ్ళయిందాండీ?

మే : (నిస్పృహతో) ఆఁ ఏదో—అయిందనిపించాలే అష్టకష్టాలుపడి. అయినా ఈ రోజుల్లో ఆడపిల్లల తండ్రులఅగచాట్లు అంతా యింతా కాదు. బాబూ!- నోరు మెదిపితే వందలూ, వేలూ...చచ్చిపోతున్నాం యీ కట్నాలతో.

ప్ర : నిజమేనండీ.

మే : అ ఆలురాని వెధవకూడా ఆరువేలు కట్నం కావాలంటాడు యీ రోజుల్లో. చదువుకున్నవాడైతే మరీ ని...

ప్ర : నిజం సుమండీ...అయితే మాష్టారుగారూ! మందు పుచ్చుకోవటానికి యీ వూరొచ్చారన్నమాట.

మే : అంతే నబ్బాయ్. యేదో యీ వారంరోజులు యిక్కడే కళ్ళుమూసుకుపడుంటే వొళ్ళు నిమ్మళించకపోతుందా? అని.

ప్ర : దానికేం మేష్టారుగారూ! వారంరోజులు కాకపోతే మాసంరోజులు మాయింట్లోనే వుండండి. జబ్బు నయమయ్యేక వెళుదురుగాని...

మే : నువ్వా మాటంటావని తెలుసునోయ్. గురువనే మమకారం కొద్దీ నువ్విలా అనవచ్చు. అంతమాత్రం చేత...

ప్ర : అదేమిటి మేష్టారు. అనుమానిస్తారేం? నేను మీ శిష్యుడ్నే కాని—పరాయివాడినా?—
ఆమాటకొస్తే మీరు మాయింట్లో Command చేసి మరి తినవలసినవాళ్లు.

మే : (తృప్తిగా నవ్వి) ఆదినుంచి నీగుణంయింతేనోయ్. పరాయివాడ్ని అయినా పొమ్మనలేవోయ్.

(కాసేపు నిశ్శబ్దం)

మే : అన్నట్టు ప్రసాద్! అబ్బాయేదీ. కనిపించదే?

ప్ర : లోపలుండేమో నండి.

మే : ఎప్పుడో నీ పెళ్ళి మొదట్లో చూశా. నన్నిపాటికి మరిచిపోయే ఉంటుంది.

ప్ర : అబ్బే! మరిచిపొయ్యేదికాదండి. ఒకవేళ నేనైతే.

మే : ఆఁ నీసంగతి నాకు తెలియదూ. వక్కలకోసం బజారుకంపితే వంకాయలు పట్టుకొచ్చేవాడివి!

ప్ర : మాష్టరుగారూ! మీ ముందు నేనింకా చిన్నవాడ్నేనా?

మే : కాదటోయ్? ఇప్పుడైతే పెద్ద ఆఫీసరైపోయావనుకో.

ప్ర : (బిడియంగా) అలా అనకండి మేష్టారు. నేనేదో వినోదంగా అంటే...

మే : (నవ్వి) నేనూ అంతేలేనోయ్.

(కాసేపు నిశ్శబ్దం)

(మేష్టారు ఏదో జ్ఞాపకం చేసుకొని పైకిలేస్తాడు)
ప్రసాద్! ఇప్పుడే వస్తానాయనా! నాకోసం ఆ వీధిలో ఓ ఫ్రెండు ఎదురుచూస్తూ ఉంటాడు. అతనితో ఒక్కమాట చెప్పి మరీవస్తా.

ప్ర : అలాగేనండి. (మేష్టారు వెడతాడు)
(ప్రసాద్ కుర్చీలో కూలబడి శూన్యంలోకి చూస్తూ ఆలోచిస్తూ ఉంటాడు. ఇంతలో శోభ అక్కడికివస్తుంది)

శోభ : 'బాబాయ్'

ప్ర : ఆఁ శోభా!

శోభ : ఇవ్వాళేం. మన యింటికి...

ప్ర : సరేగాని శోభా! నేనొచ్చానని అమ్మతో చెప్పు.

శోభ : కాఫీ యింట్లొ లేవట.

ప్ర : ఒద్దులేమ్మా! కాఫీహోటల్లో తాగొచ్చాలే. పోయి అమ్మను పిలూ. (శోభ వెళుతుంది. కొంతసేపటికి కాఫీ కప్పుతో శాంత ప్రవేశిస్తుంది)

శాం : (ముసిముసి నవ్వుల్తో) వచ్చారా?

ప్ర : చిత్తం.

శాం : ఇదిగో—కాఫీ తీసికోండి.

ప్ర : ఎందుకూ?

శాం : త్రాగటానికండీ.

ప్ర : ఆమాత్రం నాకు తెలుసు...యిందాక లేనివి యిప్పుడెలావచ్చాయ్. ఇందులో ఏదో కుంభకోణ ముంది. అవునా ?

శాం : అన్నీ అనుమానాలేనా ?

ప్ర ; ఒక్కసారిగా యింత మమకారం ఎలావచ్చినట్టు ?

శాం : ఇదీ తప్పేనా. ఇందాకనే పెద్దవాళ్ళన్నారు. అంత్యనిష్ఠూరంకన్న ఆదినిష్ఠూరం మంచిదని. అసలే యివ్వకుంటే పొయ్యేది.

(ప్రసాద్ కాఫీత్రాగి టేబిల్ మీదుంచుతాడు. శాంత యేదో చెప్పాలని పెదవి కదిలిస్తూ మళ్ళీ బిడియపడుతుంది. ప్రసాద్ పరిస్థితికూడా అలాగే వుంది)

ప్ర : (అనునయంగా) శాంతా !

శాం : (మెల్లగా యేమండీ ?

ప్ర : నీతో ఒక్కమాట చెబుతామనుకొన్నాను.

శాం : చెప్పండి. దానికేం.

ప్ర : మరేంలేదు. అట్టే పెద్ద విశేషం కాదనుకో... యిందాక మనం అనుకున్నాం చూడూ.

శాం : యేవిటీ ?

ప్ర : అదే...మనం చేసుకొన్న చట్టం...బంధువర్గానికి స్నేహితబృందానికి స్వస్తి చెప్పాలనుకున్నాంగా ... ప్రస్తుతానికి ఆచట్టం రద్దుచేస్తేనే బాగుంటుందేమో !

శాం : ఎందుకూ ? ఇప్పుడేమొచ్చింది.

ప్ర : వచ్చిందిలే. గట్టి చిక్కే వచ్చిపడింది — నిజంచెప్తే నే... నే... నేనె మానుకోవాల్సి వస్తుంది—.శాంతా! నువ్వు వొప్పుకోకపోతే నా ప్రాణాలుపోతాయ్. ఉన్న పరువు కాస్తా ఉడిగిపోతుంది.

శాం : అసలు విషయం చెప్పందే...యేమిటా కంగారు. ఎవరైనా మీ తరఫువాళ్ళొస్తారా యీపూట ?

ప్ర : ఇంకా రావటమేమిటి. రావటం ఎప్పుడో జరిగిపోతే.

శాం : ఓం అలా చెప్పండి. నేననుకొంటూనే వున్నా ఎవర్నో దిగబెడతారని... నేను చెప్పాగా మీవాళ్లున్నారే ఒక్రి...

ప్ర : వాళ్లు మావాళ్లుకాదులే. మా మేష్టారొచ్చాడు.

శాం : వచ్చాడంటే వూర్కొంటానా. ఇందాక యేమనుకున్నాం...ఉహుం నే నొప్పుకోను—నాదగ్గర చట్టమంటే చట్టం—అంతే—ఆదార్నే దయచేయమని చెప్పేస్తా.

ప్ర : అమ్మమ్మ—ఆపనిచేశేవ్ — పుణ్యం ఉంటుంది. నీచేతుల్లో వున్నాయ్ నాప్రాణాలు.

శాం : మరి మన చట్టం మాటేమంటారు ?

ప్ర : అసలు మనకీ చట్టాలెందుకూ. చట్టుబండలెందుకూ? అవన్నీ చేతగాని వాళ్ళ...వున్నమాటంటే అదీ చాలా ప్రమాదమే.

శాం : ఓడిపొయ్యానని ఒప్పుకొంటారా ?

ప్ర : Of course. అక్షరాలా—

శాం : మీ కోర్స్లగీర్స్లు నాకు పనికిరావు. ఖచ్చితంగా చెప్పండీ ఓడిపొయ్యారా ?

ప్ర : అంతేగా.

శాం : అలాకాదు. నోటితో చెప్పాలి.

ప్ర : అబ్బ! చంపేస్తున్నావు మరీ నువ్వు. చెబుతూనే వున్నాగా.

శాం : ఉహుం. అలా వీల్లేదు.

ప్ర : నేను ఓడిపొయ్యాను ?

శాం : అదేమిటీ. మీరు ఓడిపోలేదూ ?

ప్ర : అదేగా అంటున్నాను.

శాం : సరే మీ యిష్టం. మీ మేష్టారే కష్టపడతారు.

ప్ర : ఆఁ ఆఁ—వొద్దులే. ఆపని చెయ్యొద్దు. ఇదిగో చెప్తున్నా. నేనే వోడిపొయ్యాను. Defenite గా ఓడిపోయాను.

(సరిగా అదే సమయానికి అలివేణి అక్కడికొస్తుంది. ఆమెను చూచి నివ్వెరపోతాడు ప్రసాద్)

అలి : గుడ్ మార్నింగ్.

ప్ర : (తడబడుతూ.) గుడ్ ...గుడ్ మార్నింగ్. ఎప్పుడొచ్చావు అలివేణీ...—

అలి : ఇంతకుముందే వచ్చా. మీ రలా వెళ్ళారట, నేనప్పుడే వచ్చా.

ప్ర : అలాగా—అన్నట్టు నీ B. A. పూర్తయిందా ?

అలి : పరీక్షకేగా యిప్పుడు రావటం—

ప్ర : ఓం. wish you good success. (శాంతవేపు చురచుర చూసి) శాంతా ! నన్ను మోసంచేస్తావా ?

శాం : నేనేం మిమ్మల్ని మోసం చెయ్యలేదు. మీకు మీరే మోసపొయ్యారు.

ప్ర : ముందు నువ్వే ఓడిపోయి పైగా నన్ను దోషిని చేసి నాచేత అభయవాక్యం పలికించావ్ !

శాం : అవును. ఓడింది మీరేగా.

ప్ర : నేనా ?

శాం : ముమ్మాటికి మీరే.

ప్ర : శాంతా ! నాకు ఒళ్లు మండుతుంది.

శాం : మరేం ఫర్వాలేదు. నీళ్లున్నాయిగా బొక్కెన్లో.

ప్ర : వేళాకోళమా ? మర్యాదగా ఒప్పుకో. నువ్వు ఓడిపొయ్యావా ?

అలి : మిష్టర్ ప్రసాద్. ఏమిటిదంతా. ఓడిపోవడమేమిటీ? ఓడించట మేమిటయ్యా.

ప్ర : అడుగు. మీ క్లాస్ మేట్ చెబుతుంది.

అలి : ఏమిటే శాంతా యిదంతా ? అయోమయంగా వుందే ! అసలెందుకొచ్చింది కీచులాట.

(మేష్టారు ప్రవేశిస్తాడు)

శాం : నమస్కారం. మేష్టారుగారూ!

మే : (అందుకుంటూ) హాహా హా. జ్ఞాపకం ఉన్నానా?

శాం: మరచిపోతానండీ.

మే : అందరూ నిలబడిపోయ్యారేం.

అలి : ఇక్కడో కీచులాట వచ్చి పడిందిలెండి.

మే : ఎవరికీ ?

అలి : ఇంకెవరికీ—భార్యా భర్తలకే.

మే : (నవ్వి) అదా. కీచులాటకాదమ్మాయ్. అదెప్పుడూ వాళ్లాడుకొనే దోబూచులాట. వాళ్ళప్పుడప్పుడూ కాలక్షేపంకోసం కీచులాడుకొంటూ వుంటారు.

అలి : అంతే నంటారా ?

మే : కాకపోతే...వాళ్ల జగడాలేమిటి - అద్దంమీద ఆవగింజంత...అదిగో చూడు శాంతమ్మ ఎలా జారుకొంటుందో.

(శాంతమ్మ నవ్వుతూ వెళ్తుంది)

అలి : అవునండోయ్ మీరన్నట్టు యిద్దరీ మధ్య ఏదో కిటుకున్నట్టే.

మే : అసలే మావాడు చిన్నప్పట్నుంచీ చిలిపి ఘటం - యిక శాంతమ్మవిషయం చెప్పక్కర్లేదు— అంతా కాకపోయినా కొంతైనా చిలిపిదే.—

ప్ర : ఊర్కొండీ మేష్టారుగారూ. మీరు మరీను...

మే : అదేమిటోయ్ మగవాడివి సిగ్గుపడతావ్ ?

ప్రసాద్ : —శాంతా!

('ఓయ్' అని లోపలకేక.)

ఇదిగో మా మేష్టారుగారికి వేడిగా ఒకటి తీసుకు రావాలి—త్వరగా సుమా.

మే : (బిత్తరపోతూ) ఆఁ ఆఁ అదేమిటోయ్.

అలి : మరేం లేదండి. వేడిగా కాఫీ తీసుకు రమ్మంటున్నాడు.

మే : అంతేకదా—యింకేమో అనుకున్నా ... చూశావటమ్మా ? మావాడి చిలిపితనం!

అందరూ నవ్వుతుండగా శాంత కాఫీ తీసుకొస్తుంది. ఆమెకూడా వాళ్ళనవ్వులో శృతి కలుపుతుంది—యింతలో చిలిపితెర చటుక్కున జారిపోతుంది. అంతే!—

మానవపశువులు !

by

MUDDA CHITTIBABU, P.U.C—D.

అవిగో— కిక్కిరిసిన వీధులు. మోటార్ కారుల హారన్ మోతలు. ట్రాంబళ్ళ టంగ్ టంగ్ ధ్వనులు. జన సమూహాలను లెక్కచేయక నెట్టుకుపోయే బస్సులు, లారీలు. మధ్యమధ్య కొండలంతేసి బరువులను మోసుకపోయే కైబళ్ళు! ఈ బళ్ళను లాగేది చతుష్పాత్తులు కాదు, ద్విపాదపశువులు !!

ఏనుగులు మోసే ఒక పర్వతమంత బరువుగల బండిని, రెండు మానవపశువులు ముందు లాగుతై. వెనకపక్కనించి మరొక పశువు తలతో తోస్తుంది—ఇలాగా బరువులు లాగే ఈ మానవపశువులను చూస్తే ఎంతటి కఠినుడికైనా కడుపు కరిగిపోతుంది. హుస్సురుమని ఒగుర్చుకుంటూ జనసమూహాన్ని పక్కకి తప్పుకోమని ఎలుగెత్తి కేకలువేస్తూ, అసలే స్నానంచేసినవాళ్ళలా తడిసివున్న, వాళ్లు—చింకిగుడ్డతో చెమటకాలువలు తుడుచుకుంటూ ఏ ప్రమాదమూ లేకుండా చేరవలసిన జాగాకు ఆ బండిని చేర్చగలిగితే, 'బతుకు జీవుడా!' అని ఆనాటికి ఆ పశువులు ఊరట చెందుతై.

పోతే—రోడ్డుకి అటునించీ ఇటునించీ వచ్చిపోయే రిక్షాలు తరచు తలనూపుతూవుంటై. నిజానికి బరువుబళ్లు లాగటం ఒక యెత్తు, బతికివున్న మానవులను ఈడవటం ఒక యెత్తు. సాధారణంగా రిక్షాలాగే మానవపశువును గీసిగీసి బేరమాడి, ఇద్దరూ-ముగ్గురూ-నలుగురూ కూడా లేదులేదంటూనే బండీలో ఇరుకుతారు. అందులోనూ ఒక్కొక్క మహానుభావుడు లంబోదరుణ్ని వెక్కిరిస్తూ, పిప్పళ్ళబస్తాలాగా సుమారు రెండువందల పౌన్లకుమించి తూగుతాడు. దొరక్క దొరక్క అటువంటి బేరం దొరికిందిరా అంటే రిక్షావాడికి దుంపతెగిందన్న మాటే!

బస్తీలలో ఎక్కడచూచినా ఈ దృశ్యాలే కొల్లలుగా కంటబడుతై. మరి, వీళ్లు ఎందుకిలాగ్గా కాయకష్టం పడటం అని అడుగుతారేమో! లేకుంటే, అటమటించిపోయే ఆకలి పొట్టకు జవాబు చెప్పటమెలా ?-

మానవరూపంలో కనబడే ఈ పశువులు నిజంగా చతుష్పాత్తులుగానే జన్మించివుంటే, ఇంతకంటె కాస్తంతైనా సుఖమనేది అనుభవించివుండును. ఏ జీవకారుణ్యసంఘాలైనా (Society for the Prevention of Cruelty to Animals) ఈ పశువులమీద దయదలిచి, కారుణ్యం చూపటానికి అవకాశంవుండేది. కాని, తోకలులేని ఈ వింతపశువులు మానవులలాగే నవ్వుతై, ఏడుస్తయి, మాటాడుతై! పైగా, మానవులమనిపించికొంటున్న వాయె! మానవులకు స్వతంత్రం వుంటుంది. వీళ్ళకూ స్వతంత్రమున్నది—ఎందుకు?—ఈ బరువుల మోతతో ఒళ్లు హూనం చేసుకొని, హతమారిపోయి, చివరకు బరువులకిందనే అణగారి అసువులు బాయటానికి!!

ఒకింత కన్ను విప్పిచూస్తే, నాగరక మానవసంఘంలోని ఈ మానవపశువులు-పురుషులు, స్త్రీలు, బొడ్డూడని పసిబిడ్డలు—చెమటోడ్పులతో, వేడినిట్టూర్పులతో, కాయకష్టంచేసినా కడుపునిండక చచ్చే ఈ జీవులు మన చుట్టూ కనబడుతూనే వుంటారు.

అదుగో-తొంభైయేళ్లు నిండిన ఆ ముసిలిదాన్ని చూస్తే ఎవరికి కన్నీళ్లు రాలవు? ఎప్పుడులేచిందో, ఎప్పుడు గంజినీళ్లు కాచుకున్నదో, అవి కట్టితెచ్చుకుని, తెల్లవారేసరికి రోడ్డుపక్కన కంకరగుట్టలు చేరుకున్నది. పైగా తల్లిలేని ఒడిబిడ్డడు ఒకడు! ఆ నిసుగును వీపుకి కట్టుకవచ్చి, రోడ్డుపక్కని చెట్టుకివేసిన గుడ్డఉయ్యాలలో పండుకోబెట్టింది. ఆ వయస్సులో దిక్కులేని ఆ వృద్ధురాలు మటమటలాడే ఎండలో మధ్యాహ్నం రెండు జాములవరకూ కంకరరాళ్లు బద్దలకొడితేగాని, గంజినీళ్లు వచ్చే ఆస్కారం లేదు. ఈవిధంగా రెక్కలకష్టం చేస్తేకాని గడవని ఈ జీవులకు అకాలముదిమి ప్రాప్తించిందంటే ఆశ్చర్యం దేనికి?

—మన పుణ్య భరతఖండంలో రకరకాల పాట్లుపడే కష్టజీవుల నమూనాలలో ఇవి కొన్ని మాత్రమే. బానిస చాకిరీ చేసే ఈ వింత పశువులలో 'మనం మానవ మాత్రులం' అనే భావమే కలగదు. 'దేముడు మనల్ని ఇలానే పుట్టించాడు. మనం కష్టించవలసిందే, చావవలసిందే—అంతే' అని అనుకుని వాళ్లు సంతృప్తిపడతారు. ఇంకా వీళ్ల సంగతి నయం. గనులలో పనిచేసే కూలీజనానికి అనుక్షణమూ గండాలే! పారలు, పలుగులు, సుత్తులు, కర్రలు—ఇవే వారి జీవితాలను సార్థకపరిచే చిహ్నాలు! ఇంతా శ్రమపడి వాళ్లు ఆర్జించే సంపాదన, వాళ్లను చావకుండా బతక్కుండా నిలబెట్టుతుంది. అంతమాత్రమే.

ఇక, ఈ రకం జనానికి తలదాచుకునేందుకు ఇల్లూ వాకిలీ వుంటయ్యానా? రామరామా!— అటువంటిమాట కలనైనా తలవటానికేలేదు. ఆనాటికి సంపాదించుకున్న నూకలను, ఏచెట్టుకిందనో కాచుకోవటం, దగ్గరవుండే చపటాలమీద నడుం వాల్చటం. ఇలా చపటాలపైన రక్షణపొంది కాలక్షేపంచేసేవాళ్లు ప్రతి బస్తీలోనూ లక్షలకు మించివుంటున్నారు! ఒకవేళ ఏ అదృష్టవంతుడికైనా మూడుమూళ్ల జాగా దొరికి, వాడు సంపాదించుకోగలిగాడే అనుకుందాం. అక్కడ ఒక చిన్న చుట్టుపాక వెలుస్తుంది. అందులో పది - ఇరవై - ముప్పై మందికూడా, చిన్నా పెద్దా కలిసి పురుగులలాగా పాకులాడుతూవుంటారు. వీళ్లకుతోడు కుక్క ఒకటి! ఎండాకాలం ఫరవాలేదు, ఎలాఐనా గడిచిపోతుంది. కాని, చినుకులు ప్రారంభమైనాయంటే, వాళ్ల అవస్థ చూడాలి!

నిజానికి, ఈ వింత మానవులకు విచారమనేదే లేదని చెప్పవచ్చు! విచారించటానికి వాళ్ళకు తీరిక ఏదీ? అందుకనే వాళ్ళు నిత్యసంతోషులుగాను, నిర్విచారులుగాను ఉంటారు. శ్రీమంతులు ఎంతోమంది తమ కార్లలో షికారువెళుతూ, చిద్విలాసులైన ఈ కూలీజనాన్ని చూచి, 'మనకంటే వీళ్లేనయం. హాయిగావున్నారు. ఏ విచారములేక...' అంటూ అసూయపడటం మనం తరుచు చూస్తూనేవుంటాం. మానవరూపంలో కనబడే ఈ పశువులు ఆ శ్రీమంతుల వేపు తిరిగి, బదులుగా చూచేచూపులలో—'మేం మనుషులమైతేగా, మీరు మమ్మల్ని చూచి అసూయపడటానికి!' అనే మాటలు ప్రతిధ్వనిస్తూవుంటై!!

॥ कर्तव्य का पुजारी ॥

by

SURENDRANATH, PUC C GROUP.

'लेकिन मुझसे यह सहा नहीं जायगा।' एक दुर्बल कंठ से निकली हुई हाँफती वाणी नीरवता में गूँज उठी।

'दादा! मैं तो ऐसे आदमी का जिन्दा रहना पसंद नहीं करता जो कि बीस निरपराध व्यक्तियों की जान का ग्राहक बना हो।'

'शम्भू;' फिर उस हाँफती हुई वाणी का चीत्कार हुआ 'जानते हो उस वायसराय की जान के साथ चार पाँच सौ निरपराध आदमियों की जान का सवाल भी है। कितने ही मासुम बच्चे अपनी माताओं की गोद सुनी कर जावेंगे, कितने ही चिर - मिलन के प्रेमी मिलन से वंचित हो जावेंगे और कितनों की लालसा अतृप्त रह जावेगी। शम्भू, जरा सोचो तो इन बातों को, उन बेचारों को इस दानवीय दुर्घटना का स्वप्न में भी ख्याल न आया होगा।' फिर खाँसने का हल्का स्वर सुनाई दिया।

'दादा! मुझे यह भार सौंपा गया है और मेरा यह कर्तव्य है कि मैं इस कार्य को पूरा करूँ। मैं वचन दे चुका हूँ, मुझे आप ममता - माया दिखाकर कर्त्तव्य विमुख न कीजिए। कल गाडी अवश्य गिरेगी और उस नर - पिशाच का अंत अवश्य होगा। अच्छा दादा, अब मैं जा रहा हूँ।'

'शम्भू, शम्भू' जरा मेरी एक बात सुनते जाओ, अगर तुम्हें अपना कर्तव्य पूरा करना हो तो यह भी याद रखो मेरा भी कोई कर्तव्य है जिसका मैं पालन करने का भरसक प्रयत्न करूँगा।' फिर खाँसने का स्वर सुन पड़ा और फिर सर्वत्र निश्शब्दता का साम्राज्य हो गया।

डाक गाड़ी तीव्र गति से दौड रही थी मानों उसने आज पवन - देव से बाजी ली हो। गाड़ी में लगे वायसराय के सेलून में बीर, विस्की के दौर चल रहे थे। ताश का खेल खूब जोश के साथ चीख चिल्लाहट के बीच खेला जा रहा था।

'अगर आप चाहें तो उन बीस व्यक्तियों की जान बच सकती है। क्योंकि वे बेचारे निर्दोष हैं, उन्हें तो सरकार के झूठे मुखबिरों ने ही दोषी बनाया है। असली अपराधी तो पकड़ में नहीं आये हैं।' वायसराय की पत्नी ने वायसराय से आग्रहपूर्ण स्वर में कहा।

'डार्लिंग, तुम नहीं जानती ये मुट्ठी भर हिन्दुस्थान के लीडर जो आन्दोलन चलाकर स्वतंत्रता पाने का स्वप्न देख रहे हैं अगर इन्हें पनपने दिया जाय तो ये किसी दिन बड भारी विस्फोटक सिद्ध हो सकते हैं। ये बीस अपराधी भी उन्हीं लोगों में से हैं। इन सबका सक ही गुट्ट है। पुलीस के हेडक्वार्टर्स में बम फेंक कर उस दिन उन्होंने जो भयंकर दृश्य उपस्थित किया था, उसका ख्याल आते ही रूह काँप उत्ती है। ओ, माई गॉड, उस पुलीस कमिश्नर की मृत्यु पर बीस अपराधियों में से एकने, जो संपादक है, अपने पत्र में हार्दिक खुशी व्यक्त की थी।'

'लेकिन इस पुलीस कमीश्नर ने भी तो उस दिन उन निहत्ये सत्याग्रहियों पर बड़ी ही क्रूरता से गोलियाँ चलायी थीं। कसूर तो पहले पुलीस कमिश्नर का था और ये अपराधी निर्दोष हैं। किसी भी तरह इन निर्दोषों को बचाने की कोशीश कीजिए।' वायसराय की पत्नी ने ज़ोर देकर कहा।

'खैर, जब तुम इतना कहती हो तो मैं कोशिश करूँगा, ताकि ये बीस अपराधी फाँसी से बच जायँ।' अंत में वायसराय ने हार कर कहा।

बाहर दूसरे केबिन में किसी के ताश के खेल में जीत जाने के उपलक्ष्य में एक हँसी का फव्वारा छूट

पड़ा माना ऐसा प्रतीत हुआ कि वायसराय की पत्नी की जीत पर बधाई हो।

*   *   *

चारों ओर अंधकार और निशिराज का साम्राज्य छाया था। गगन में तारे टिमटिमा रहे थे। एक काली छाया रेल लाइन पर बैठकर रेल के फिश-प्लेट निकाल रही थी, थोड़ी देर में छाया उठी और अंधकार में विलुप्त हो गई।

कुछ क्षणों पश्चात् दूसरी छाया सर्द से काँपती, खाँसती हुई उस स्थल पर आयी जहाँ फिश प्लेट निकले पडे थे और उन्हें लाइन में जुटाने लग गई। दूर दिशा में डाक-गाड़ी की इंजन की रोशनी दिखाई दी। छाया ने बड़ी कोशीश कर किसी तरह एक लाइन को ठीक बिठाकर उसमें फिश प्लेट लगा चुकी और उसने उठकर दूसरी लाइन को ठीक किया। गाड़ी का फासला क्षण प्रतिक्षण कम होता जा रहाथा, किसी तरह उसने फिश प्लेट में दो बोल्ट लगा दिये। रेल की रोशनी स्पष्ट दिखाई देने लगी, फासला और भी कम हो गया। किसी तरह एक तरफ का फिश प्लेट लाइन में फिट हो ए गया लेकिन दूसरी तरफ का बाकी था। रेल की रोशनी में छाया का चेहरा स्पष्ट हो रहा था। वह एक दुर्बल दुबला पतला वृद्ध पुरुष था। चेहरे और सारे शरीर में झुर्रियाँ पड़ी हुई थीं। शरीर केवल हड्डियों का ढाँचा मात्र ही था। वह थक कर हाँफ रहा था। गाडी का फासला कम हो गया, इंजन ने सीटी दी। बूढ़े ने लाइन में फिश प्लेट बिठाना चाहा। लेकिन वह ठीक बैठ न सकी। इंजन ने फिर सीटी दी। एक बार बूढ़े का हृदय वहाँ से हट जाने के लिए विचलित हो उठा। लेकिन फिर उसके कर्तव्य ने उसे धिक्कारा। क्या वह जिसका नमक खाया है उसी के साथ नमक-हरामी करेगा! हीं, कदापि नहीं, बूढा बिजली की सी फुर्ती के साथ उछला और लाइन में सारी ताकत लगा कर फिश प्लेट बिठा दिया और उसमें बोल्ट लगा दिये। इंजन ने फिर एक सीटी दी। सहसा एक हृदय-विदारक चित्कार गाड़ी की गड़गड़ाहट के बीच गूँज उठी और गाड़ी क्रीच क्रीच की आवाज करती हुई रुक गई। यह सब एक क्षण में हो गया और कर्तव्य का पुजारी कर्तव्य की वेदि पर बलि हो गया।

दूसरे दिन समाचार पत्रों में छपा था:—

'किशनपुर के समीप घुमटी नं १६ का चौकीदार वायसराय की गाड़ी उलटने के फेर में गाडी से कट मरा'

सत्य क्या था, वह केवल क्रान्तिकारी शम्भू ही जान सका, औरों के लिए यह एक मामूली घटना थी।

"प्रेम का मूल्य"

by

S. GANESHAN, II U. C. I GROUP.

98603
T45,L,21m,N51
N56.6-32 Q33

इक बार उधर देखकर किया बंद इक आंख को,
तुरंत समझा इस गरीब शेर ने उस भाव को।
  प्यार हुआ मुहब्बत हुयी
  दिल फँसा औ बढी चली।
बागों में मुलाकात हुआ करती दोनों की
और नदी किनारे इनकी जोडी थो जाती।
  अलग न दीख पडते थे वे कभी
  जाते कहीं भी वे एक साथ ही।
अंत में इक दिन पूछा माशुका ने प्रेमी से
'क्या कदर है आपकी जान सकूँ क्या प्रेम से?'
  तुरंत जवाब आया इक-
  फरमाने वाले की ओर से
  'हूँ तो गरीब धन का पर
  गरीब नहीं हूँ दिल की ओर'।
  'माँफ कीजिये गलती की मैंने
  इश्क फरमा के आपसे—।'
बोली कटु वचन वह लता क्रोध प्रेमी पर करके
क्योंकि उसने बताया सचमुच वह गरीब धन से।

*   *   *

क्या गरीबों के दिल में अरमान नहीं हुआ करते?
क्या धनी ही पैदा हुये हैं अरमान को भोगने?
क्या अनुपमता हटती है धनियों में गरीबों से?
तो है किस कदर गरीब अपाहिज धनियों से?
  पैसा है जुटाया जा सकता
  पर टूटा दिल नहीं जुड सकता।
  इस भेद को जानने वाले ही कर
  सकते हैं दिल से पूर्ति अरमान की।

Edited and Published by M. K. Shanmugam, M. A., L. T., Sir Theagaraya College, Madras-21
and Printed by G. Bhavanarayana at the Weldun Press, 146, T. H. Road, Madras-21.

S'A
105

தமிழ்நாடு ஆவணக்காப்பக நூலகம்,
எழும்பூர், சென்னை-600 008.

தவணைத்தாள்.

சே எண் : ப. எண் :

வழங்கிய நாள். (1)	திரும்பிய நாள். (2)	வழங்கிய நாள். (1)	திரும்பிய நாள். (2)

S.F. 259A-6—1,00,000—30-1-84.